సంపుటి 40 సంచిక 119 జూలై 2019

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



# విషయ సూచిక

సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి........ 2

సెక్రెటరీ రిపోర్ట్ – రమేష్ మన్నె........ 3

సిడ్నీ వాహిని తొలి తెలుగు సాహితీ సదస్సు - ........ 5

## శీర్షికలు

నిర్వాణషట్కమ్ - సేకరణ: పెయ్యేటి రంగారావు ........ 15

కాలంతో కదలాలి - డి. కామేశ్వరి........ 17

నిత్య జీవితంలో విజయానికి భగవద్గీత సోపానం - విశ్వంభర గోపాలదాస్ ........ 21

తెలుగు సాహితీ వృక్ష మూలాలు మన అక్షరాలు - ఉమామహేశ్ శనగవరపు ........ 26

పాట నేర్చుకుందామా/పాడుకుందామా........ 34

తెలుగు కవిత్వం, అలంకారాలు - రాచకొండ మల్లికార్జున రావు........ 36

సంగీత నాదామృతం - డా. పద్మ మల్లెల........ 42

సినారె గుర్తుకొస్తున్నారు-వంశీ రామరాజు........ 45

ఫాస్ట్ ఫుడ్ దండకం - విజయ చావలి........ 54

నాకు నచ్చిన కథలు - విజయ చావలి........ 57

హార్ట్ టచింగ్.....పంచ్ ఏది?– శ్రీదేవి పెయ్యేటి........ 58

గుండె గోస - మల్లికేశ్వర రావు కొంచాడ........ 59

అమెరికా వాహనయోగం కథ - చిట్టెన్ రాజు వంగూరి........ 68

An article on 2019 Vanitha Mandali Event ........ 71

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |

# సంపాదకీయం

పాఠకులందరికీ సవినయ నమస్సులతో జులై మాసం వాహిని మీకు అందిస్తున్నాము. సిడ్నీ తెలుగు అసోసియేషన్ ద్వారా అచ్చ తెలుగులో వెలవడుతున్న వాహిని మాసపత్రిక ప్రారంభించి ఈ ఏడాది తో ఇరవైఐదు సంవత్సరాలు. గత నెల వాహిని తొలి తెలుగు సాహితీ సదస్సు శుభప్రదంగా మొదలైనది. మున్ముందు ఈ సాహితీ సదస్సు కై తెలుగు వారంతా ఎక్కువ సంఖ్యలో హాజరై తెలుగుభాష పరిమళాలను ఆస్వాదించగలరని భావిస్తున్నాము. వక్తలు ఇచ్చిన ప్రసంగాలు వాహిని మాసపత్రికలో ప్రచురిస్తున్నాము. ఖండఖండాతరాలలో మన తెలుగుభాషా వైభవం చాటుకోవాలి. తెలుగు సాహిత్యంలో అపారమైన సంపద దాగిఉంది. అది ఒక అమృతభాండాగారం. భాషతో అనుబంధం ప్రతి ఒక్కరు పెంచుకోవాలి. ఆ విజ్ఞానాన్ని వాహిని మాధ్యమం ద్వారా పంచుకోండి.ఈ శీతాకాలంలో మీరంతా ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటూ జాగ్రత్తగా ఉంటున్నారని భావిస్తాము. ఒకరోజు చలిగాలులతో విపరీతమైన చల్లదనం, ఇంకోరోజు వర్షం, చేతిలో గొడుగు, ఊలు కవచాలు తప్పనిసరిగా మీరు బయటకు వెడుతున్నపుడు మీతోకూడా తీసుకువెడుతున్నారు కదా! కాలానికి, వాతావరణానికి అనుగుణంగా జీవన విధానం, దుస్తుల ధారణ ఆధారపడి ఉంటుంది కదా! జులై మాసం క్రొత్త ఆర్థిక సంవత్సరం 2020 లోకి అడుగిడినాము. గడచిన ఆర్థిక సంవత్సరానికి Tax Return lodge చేయటానికి మీరంతా సిద్ధం అవుతున్నారనుకుంటున్నాము. ఆషాఢమాసంలో తెలుగునాట మహంకాళిజాతర, బోనాల పండుగ తో హడావిడిగా ఉంటుంది. ఇట మన ఆస్ట్రేలియాలో చిన్నారులకు స్కూల్ సెలవులు. పెద్దవారికి కూడా కాస్త విరామం దొరుకుతుంది. ఈనెల వాహిని మాసపత్రిక ముందుకన్నా ఎక్కువ పేజీలతో విలువైన విషయాలు, విశేషాలు పొందుపరచి మీకు అందిస్తున్నాము. కాకపోతే వెబ్ ద్వారా కాబట్టి, పేజీలెన్నైనా బరువు లేకుండా కేవలం అంతర్నేత్రంతో వాహిని పత్రిక సులువుగా వీక్షించవచ్చు. మనం ప్రత్యక్షంగా హాజరుకాని సమావేశాల ప్రసంగ విశేషాలు ఈ ఆధునిక యుగంలో Podcasts ద్వారా లభ్యమవుతున్నాయి. మరి గడచిన రోజులలో మన తెలుగు కవి శ్రీ సి. నారాయణరెడ్డి గారి జ్ఞాపకాలు, విశేషాలను వారితో ప్రత్యక్షంగా అనుబంధం ఉన్న శ్రీ వంశీ రామరాజుగారు తన వ్యాసంలో మనకు అందిస్తున్నారు. ఇంకా శ్రీకాకుళం యాసలో ఒక కథ శ్రీ కొంచాడ మల్లికేశ్వరరావుగారి కలం నుంచి వెలువడింది. వాహిని మాసపత్రిక పూర్తిగా చదవండి. మీ అభిప్రాయాలు తెలియచేయండి. వాహిని పత్రిక ముందుకు సాగడానికి ప్రోత్సాహాన్ని అందిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. అలాగే మా ప్రకటనదారులకు కృతజ్ఞతలు. వాహిని సాహితీ సదస్సు కై ముందుకు వచ్చి Sponsor చేసిన Just Cakes, Parramatta మరియు Bojanam Catering, Quakershills వీరికి వాహిని బృందం కృతజ్ఞతలు తెలుపుతోంది.ప్రస్తుతానికి ఇక వాహిని పేజీలు తిరగవేయటానికి మీకు ఆస్కారమిస్తూ, మీరంతా మంచి ఆలోచనలతో, ఆరోగ్యకరంగా, ఆనందకరంగా ఉండాలని కోరుకుంటూ.....

మీ శ్రేయోభిలాషి

విజయ గొల్లపూడి 0438293687 vahini@sydneytelugu.org

## ఎక్జిక్యూటివ్ కమిటీ


ప్రెసిడెంట్: సతీష్ వరదరాజు
0408 469 758


వైస్ ప్రెసిడెంట్: శ్రీ మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: రమేష్ మన్నె
0401 507 409


ట్రెసరర్:మూర్తి ఓలేటి
0402 137 475


కమిటీ మెంబర్: నరసింహరావు పెద్దాడ
0456 226 000


కమిటీ మెంబర్: మోహన్ కుమార్ పరస్సు 0419 219 526


కమిటీ మెంబర్: హరిబాబు కొల్లూరి
0425 291 032

## సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నెలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్


శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear respected STA members,

Welcome to the June edition of the Secretary's Report.

The month of June is start of winter and the end of the financial year. Winter also brings flu-season so stay warm and consult your GP for vaccinations as required. I am very happy to share with you that all our current STA sub-committees are progressing their activities.

EC is continuously working to finalise the 2018 -19 financials. All our current sponsors have kindly agreed to continue to support us. On behalf of EC and all life members I would like to thank all our kind sponsors for their continued support year after year.

**Vanitha Mandali – NSW Cancer Council Fund Raising Event**

A successful event with a contribution of $7655 to the NSW Cancer Council

**Vahini Sahitee Sadassu**

Our Sydney's Telugu Monthly Magazine's first Telugu literary conference / workshop was held on June 16th. Our Telugu Vahini editor Vijaya Gollapudi and associate editor Sai Gollapudi garlu successfully coordinated this event. This first STA supported event of Vahini sadassu started with closed group of Vahini regular readers and contributors. Many participants delivered high quality literary speeches on variety of Telugu Language topics. Every one's speeches were very professional, and everyone enjoyed each one of them. Many participants requested to have this event every year with wider audience of our STA life members and other talented Telugu Scholars in our community. **STA Executive Committee has kindly agreed to take this request further and take necessary actions to make it happen every year.**

Many thanks to all participants.

Delicious food sponsors for this event were **Just Cakes** and **Bojanam Cateres**.

Telugu Vani Broadcasters Picnic.

Telugu Vani Convenor Saradhi Motamarri garu and Telugu Vani sub-committee members have organised a picnic for 30th June at West Epping community Centre. More details about this picnic in the next edition

Welcome to New Life Members June2019

| TITLE FIRST_NAME | LAST_NAME |
|---|---|
| Mr Narendra | Rao |
| Mr Venkata Ramana | Karanam |
| Mrs Satish Kumar | Dannala |

Best Regards,

Ramesh Manne

Secretary, Sydney Telugu Association Inc.

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

❖❖❖❖❖

## విజ్ఞప్తి

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

# సిడ్నీ వాహిని తొలి తెలుగు సాహితీ సదస్సు






సిడ్నీ తెలుగు అస్సోసియేషన్ ద్వారా వాహిని మాసపత్రిక తొలిసారిగా నిర్వహించిన సాహితీ సదస్సు దిగ్విజయంగా జరిగింది.



తెలుగుభాషకు పట్టం కడుతూ, సాహిత్యంలో వివిధ అంశాలపై వక్తలు అద్భుత ప్రసంగాలను అందించారు. వాహిని మొట్టమొదటి సాహితీ సదస్సు యొక్క ఎజెండాలో చోటుచేసుకున్న అంశాలు:

తెలుగు వాహిని

## సిడ్నీ తెలుగు వాహిని తొలి సాహితీ సదస్సు కార్యక్రమ వివరాలు

**Sunday, 16th June 2019**

1. దీప ప్రజ్వలన – 11am--11.05am
2. ప్రార్ధనా గీతం – స్వాగతం - శ్రీమతి విజయ గొల్లపూడి 11.05am -11.10am
3. వాహిని సాహితీ సదస్సు వ్యాఖ్యాత – శ్రీమతి బిందు ఆరాధ్యుల - 11.10am-11.15am
4. వాహిని మాసపత్రిక సమీక్ష- 11.15am-11.30

a.తెలుగు అక్షరాలు టైప్ చేయడానికి అందుబాటులో నున్న సాధనాలు వాటి వివరాలు

b.వాహిని బృందం మరియు రచయితలు, పాఠకుల పరిచయం శ్రీమతి విజయ గొల్లపూడి

**వక్తల ప్రసంగం**

1. శ్రీ త్యాగరాజస్వామి నాదయోగ వైభవం - శ్రీమతి పద్మ మల్లెల - 11.30am-11.42am
2. పరభాషా వాగ్గేయకారులపై తెలుగు భాష ప్రభావం శ్రీ గిరిధర్ తిరుమల - 11.42am-11.54am
3. తెలుగు సాహిత్యంలో శ్రీ భద్రిరాజు కృష్ణమూర్తి రచనలు - శ్రీ రాజగోపాల్ మద్దాళి - 11.55am-12:05pm
4. తెలుగుభాషలో అలంకారాలు - శ్రీ మల్లిక్ రాచకొండ - 12.05pm-12.17pm
5. తెలుగుభాషలో సామెతలు - శ్రీ సాయి కిరణ్ లక్కరాజు - 12.17pm-12.23pm
6. వాహిని మాసపత్రిక సందేశాలు - 12.23pm -12.30pm

**భోజన విరామం** - 12.30pm-1.00pm

7. తెలుగు సాహిత్యంలో శ్రీనాథ కవి సార్వభౌమ - శ్రీ రమేష్ మన్నె - 1pm-1.10pm
8. తెలుగు సాహిత్యంలో సహజ కవి బమ్మెర పోతనామాత్యుడు - శ్రీ మధు మద్దాళి - 1.12pm-1.17pm
9. తెలుగు సాహిత్యంలో నాకు నచ్చిన పుస్తకం - స్వీయ కవిత - శ్రీమతి చావలి విజయ - 1.18pm-1.25pm
10. తెలుగు సాహిత్యంలో నాకు నచ్చిన వ్యక్తి - శ్రీ మధు బైరెడ్డి - 1.25pm-1.32pm
11. బాపూరమణీయం- శ్రీమతి శ్రీదేవి సోమంచి - 1.33pm-1.45pm
12. తెలుగుభాషలో మాండలీకాలు - శ్రీ సతీష్ బాబు వరదరాజు - 1.45pm-1.52pm
13. తెలుగు భాషలో బీనాదేవి రచనలు వర్ణనలు - శ్రీమతి విజయ గొల్లపూడి - 1.55pm-2.10pm
14. తెలుగు సాహిత్యం - పదాల సందడి - సరదా పోటీ - నిర్వహణ - శ్రీమతి శోభ వెన్నెలకంటి
15. అభినందనలు - శ్రీ సతీష్ బాబు వరదరాజు
16. వందన సమర్పణ - శ్రీ సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి

*********

సిడ్నీ వారి వాహిని మాసపత్రిక తెలుగులో ప్రచురణ మొదలై సరిగ్గా ఈ ఏడాదితో ఇరవై ఐదు సంవత్సరాలు పూర్తిచేసుకున్న శుభతరుణంలో మొదటి సాహితీ సదస్సు జరుపుకోవటం ముదావహం.

- 1993: First Issue of Vahini in English (Jan)
- 1994: Launch of Telugu Edition of Vahini (01-Jan)
- 2003: Vahini 10th Anniversary Souvenir Edition
- 1993-2012 : Vahini Quarterly edition – Printed version Released
- 2013 onwards Digital version Monthly Edition Started

**Vahini Previous Editors**

Smt. Priya Juluru

Smt. Sridevi Somanchi

Smt. Vijaya Chavali

Smt. Swarnalatha Sitamraju

Sri Saradhi Motamarri

Sri Durvasula Murthy – First Editor, 1993

Telugu Typing Tools: వాహిని మాసపత్రికకు రచనలు పంపాలనుకునే ఔత్సాహిక రచయితలకు కావలసిన సాధనాలు అందించటం జరిగింది.

- lekhini.com
- easynepalityping.com
- Azhagi+
- Pramukh IME
- Google voice typing
- Hey you – google app store

**In our Telugu Community Parents, adults and youth who are interested to learn reading, writing, talking Telugu language can contact Vahini Editor Smt. Vijaya Gollapudi on 0438293687.**

వాహిని సాహితీ సదస్సులో సాహితీ సౌరభాలను వెదజల్లిన సరస్వతీమాత ముద్దుబిడ్డలు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. వారు సాహిత్యంలో సేవలందించినవారి విశేషాలు, భాష,భావ సంపదను పంచుకుని హాజరైనవారినందరినీ సుసంపన్నులను చేసారు.


తెలుగు అసోసియేషన్
సిడ్నీ ఆస్ట్రేలియా


సిడ్నీ ఆస్ట్రేలియా


తెలుగు అసోసియేషన్
సిడ్నీ ఆస్ట్రేలియా






తెలుగు అసోసియేషన్
సిడ్నీ ఆస్ట్రేలియా


తెలుగు అసోసియేషన్
సిడ్నీ ఆస్ట్రేలియా


తెలుగు అసోసియేషన్
సిడ్నీ ఆస్ట్రేలియా




తెలుగు అసోసియేషన్
సిడ్నీ ఆస్ట్రేలియా




తెలుగు అసోసియేషన్
సిడ్నీ ఆస్ట్రేలియా




తెలుగు అసోసియేషన్
సిడ్నీ ఆస్ట్రేలియా


తెలుగు అసోసియేషన్
సిడ్నీ ఆస్ట్రేలియా


తెలుగు అసోసియేషన్
సిడ్నీ ఆస్ట్రేలియా






తెలుగుభాషా ప్రవాహంలో ఉబ్బి తబ్బిబై, ఒక రోజు వాహిని సాహితీ సదస్సు ద్వారా ఆనందంగా మాతృభాషతో అనుబంధం పెంచుకున్న ఒక చక్కని అనుభూతి.

తెలుగు సాహిత్యం గురించి క్షుణ్ణంగా పరిశోధన గావించి, భాషా సంపత్తిని పంచిన సరస్వతీ మాత ముద్దుబిడ్డాలు వీరే అని ఎంతో గర్వంగా చెప్పవచ్చు. త్వరలోనే తెలుగు సాహితీ సదస్సు ప్రసంగాలు వీడియో లింకులు పాఠకులకు అందచేయగలము. ఐతే **వాహినీ సాహితీ సదస్సులో ఉపన్యసించిన వారికి ఎలక్ట్రానిక్ పుస్తకం చిరుకానుకగా అందచేయబడుతుంది**.

జూన్ 16వ తేదీన చిరు చిరు తుంపరలతో వర్షం వస్తున్నా మన సాహితీ ప్రియులు సదస్సుకు భాషపై వారికున్న ప్రేమను చాటుకున్నారు అని చెప్పవచ్చు.

విజయ గొల్లపూడి వాహినీ సంపాదకురాలిగా అందరికీ ఆహ్వానం పలుకుతూ, సరస్వతీ ప్రార్థనా గీతంతో సదస్సు ప్రారంభమైనది. ఆ తరువాత బిందు మాధవి తన సుతిమెత్తని కంఠంతో మైకులో తన వ్యాఖ్యానాలు ఆద్యతం అందించారు. వాహిని మాసపత్రిక గురించి సమీక్ష,తెలుగు టైపింగు కి కావలసిన సాధనాలు, వాహినీ పాఠకులు, రచయితల చిరు పరిచయాలు జరిగాయి. ఆ తరువాత డా. పద్మ మల్లెల గారు అందించిన శ్రీ త్యాగరాజ స్వామి నాదోపాసన గురించి వివరిస్తూ

సాహితీ సదస్సు శుభారంభం పలికి ప్రేక్షకులను పూర్తిగా ఆకట్టుకున్నారు. శ్రీ గిరిధర్ తిరుమల గారు పరభాషా గాయకులను తీయని తెలుగుభాషా ఏ విధంగా సమ్మోహనపరచిన విధానం,తీరు వివరణతో తెలుగుభాషపై అందరికీ ప్రేమ ఉప్పొంగింది.

మధ్యాహ్న భోజన విరామంలో మిత్రులు కనీసం వందమందైనా హాజరు కావాలసిన చక్కని సాహితీ సదస్సు కదా అని వారి అభిప్రాయాన్ని తెలియచేసారు. రుచికరంగా విందును Sponsor చేసినవారు Bojanam Catering at Quakershill మరియు Just Cakes at Parramatta. వాహిని బృందం మరియు తెలుగు అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలియచేసారు. ఇంకా ఆహారం పసందుగా తయారుచేసిన మహిళలు శోభ పెన్నెలకంటి, సుశీల అయ్యలసోమయాజుల, విజయ చావలి గార్లు.

భోజన విరామానంతరం మరింత వినోదభరితంగా ఛలోక్తులతో ప్రతి ఒక్కరి ప్రసంగాలు అలరించాయి.

మన తెలుగు సాహిత్యంలో భద్రిరాజు కృష్ణమూర్తి గారి రచనల గురించి చక్కని విశ్లేషణ శ్రీ రాజగోపాల్ మద్దాళి గారు తెలియచేసారు.

చిన్నప్పుడు నేర్చుకున్న అలంకారాలను గురించి శ్రీ మల్లిక్ రాచకొండ గారు సులభరీతిలో చెప్పారు. ఒకరకంగా వింటున్న ప్రతి ఒక్కరు ఆ సమయంలో విద్యార్థులుగా మారిపోయారని చెప్పవచ్చు!

తెలుగుభాషలో సామెతలు వినోదభరితంగా మలిచి సహజమైన సంభాషణా చాతుర్యంతో పొట్ట చెక్కలయ్యేలా అందర్నీ నవ్వించారు శ్రీ సాయికిరణ్ లక్కరాజు గారు.

తెలుగుసాహిత్యంలో సహజకవి బమ్మెర పోతన గారి భాగవత పద్యాలు

అత్యంత రాగబద్ధంగా తన గళ మాధుర్యంతో శ్రీ మధు మద్దాలి గారు అందర్నీ రసడోలికలలో ముంచినతీరు మరువలేము.

మన తెలుగు సాహిత్యంలో అపురూపమైన అమరావతి కథల గురించి, ఇంకా స్వీయ దండకం పఠించిన శ్రీమతి విజయ చావలిగారు అందరి మన్ననలు అందుకున్నారు.

తెలుగువారంతా గర్వించతగ్గ వ్యక్తి మన మాజీ ప్రధాని పాములపర్తి వెంకట నరసింహారావు గారి రచనల గురించి శ్రీ బైరెడ్డి మధుసూధన్ గారు అనర్గళంగా ప్రసంగించిన తీరు అద్వితీయం.

తెలుగుతనం గురించి తెలియాలంటే వీరి గురించి తప్పనిసరిగా తెలుచుకోవటం మన విధి. అదే బాపురమణీయం తెలుగింటి బుడుగు జీవితంలో పాత్రలను గుర్తుకు తీసుకువచ్చి తనదైన శైలిలో అందర్నీ

కట్టి పడేసారు శ్రీమతి శ్రీదేవి సోమంచి గారు.

తెలుగు భాషలో వైవిధ్యాలు, యాసలు, జిల్లాలు, ప్రాంతాలలో మాటలతీరు గురించి మాండలీకాలు అనే అంశం ద్వారా ప్రతి ఒక్కరిని తన అనర్గళ ఉపన్యాసంతో ప్రభావితం చేసారు శ్రీ సతీష్ వరదరాజు గారు.

తెలుగు భాషలో బీనాదేవి రచనలు, వర్ణనలు అంశం ద్వారా భాషలోని సొగసును, రచయిత కథల ద్వారా పాఠకుల మనసుపై భావనలు ఏ విధంగా ప్రభావితం చేస్తాయి అన్న విషయాలు కొన్ని కథల ద్వారా

ఉదహరిస్తూ శ్రీమతి విజయ గొల్లపూడి విశ్లేషించారు.

ఇంకా ఉపన్యాసాలతో పాటు వాహిని తొలి సాహితీ సదస్సుకు అభినందనలు, శుభాకాంక్షలు అందచేసినవారు

శ్రీ వంగూరి చిట్టెన్ రాజు గారు

శ్రీమతి డి. కామేశ్వరి

శ్రీ పెయ్యేటి రంగారావు గారు

శ్రీ కొంచాడ మల్లికేశ్వరరావు గారు

శ్రీ దూర్వాసుల మూర్తి గారు

శ్రీ వంశీ రామరాజు గారు

తెలుగు పదాల పదనిసలు, సాహిత్యంలో క్విజ్ ప్రశ్నలు, ఆంగ్ల పదాలు లేకుండా ఆశువుగా తెలుగులో మాట్లాడే అంశాలను ఇచ్చి శ్రీమతి శోభ పెన్నెలకంటి గారు నిర్వహించిన సరదా పోటీ అందరినీ ఆకట్టుకుంది

పదునైన కలం చేతపట్టి, కాగితానికి, కలానికి మధ్య దూరం తగ్గించి రచనలు చేయమని వాహిని మాసపత్రికకు రచనలు చేయమని పిలుపునిస్తూ వక్తలకు, పోటీలో పాల్గొన్న వారికి, వాహిని బృందంమరియు తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు పుస్తకం, కలం జ్ఞాపికగా అందచేసారు.

వక్తలను ఆహ్వానిస్తూ, సమయపాలన పాటిస్తూ చక్కని ప్రశంసలు అందచేస్తూ శ్రీమతి బిందు ఆరాధ్యుల వ్యాఖ్యాతగా శభాష్ అనిపించుకున్నారు.

వాహిని వెబ్ ఎడిటర్ శ్రీమతి అపర్ణ సుసర్ల గారు హాజరై చక్కని సహకారాన్ని అందచేసారు.

వాహిని సాహితీ సదస్సు లో వందన సమర్పణ శ్రీ సాయి గొల్లపూడి గారు అందించారు.

వీడియో సహకారం శ్రీ మధు మద్దాలి గారు, శ్రీ సాయి కిరణ్ లక్కరాజు గారు,

ఇంకా ఈ సదస్సు జయప్రదంగా సాగటానికి వారి వంతు సహకారం అందించిన తెలుగు అసోసియేషన్ కార్యనిర్వాహక వర్గం, అధ్యక్షులు శ్రీ సతీష్ వరదరాజు గారు, శ్రీ బైరెడ్డి మధుసూధన్ గారు,

శ్రీ హరి కొల్లూరి గారు, శ్రీ మోహన్ పరశు గారు, శ్రీ మూర్తి ఓలేటి గారు. వీరందరికీ తెలుగు తల్లి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలి.

మరి వచ్చే ఏడాది సాహితీ సదస్సు కోసం ఎదురు చూద్దామా....

జై తెలుగు తల్లీ!!!!!!



❖❖❖❖❖

# నిర్వాణషట్కమ్

**సేకరణ: శ్రీ పెయ్యేటి రంగారావు హైద్రాబాద్**



ఆదిశంకరాచార్యులవారు తన ఎనిమిదవ యేట హిమాలయాల్లో పర్యటిస్తుండగా ఒక ఋషి ఎదురై 'నీవెవరవు నాయనా?' అని అడిగారు.  దానికి సమాధానంగా వారు ఈ నిర్వాణషట్కాన్ని ప్రవచించారు.

మనోబుధ్యహంకార చిత్తాని నాహం
న కర్ణం, న జిహ్వా, న చ ఘ్రాణ నేత్రే
న చ వ్యోమ భూమిర్న తేజో న వాయుః
చిదానంద రూపః శివోహమ్, శివోహమ్ ||

న చ ప్రాణ సంజ్ఞో న వై ప్రాణ వాయుః
న వా సప్త ధాతుర్న వా పంచకోశః
న వాక్పాణి పాదౌ న చోపస్థ పాయూ
చిదానంద రూపః శివోహమ్, శివోహమ్ ||

న మే ద్వేష రాగౌ న మే లోభ మోహౌ
మదో నైవ మే నైవ మాత్సర్య భావః
న ధర్మో న చార్థో న కామో న మోక్షః
చిదానంద రూపః శివోహమ్, శివోహమ్ ||

న పుణ్యం న పాపం న సౌఖ్యం న దుఃఖం
న మంత్రో న తీర్థం న వేదా న యజ్ఞాః
అహం భోజనం నైవ భోజ్యం న భోక్తా
చిదానంద రూపః శివోహమ్, శివోహమ్ ||

న మృత్యుర్న శంకా న మే జాతిభేదః
పితా నైవ మే నైవ మాతా న జన్మ
న బంధుర్న మిత్రం గురుర్నైవ శిష్యః
చిదానంద రూపః శివోహమ్, శివోహమ్ ||

అహం నిర్వికల్పో నిరాకార రూపో
విభుత్వాచ్చ సర్వత్ర సర్వేంద్రియాణామ్
న చా సంగతం నైవ ముక్తిర్న బంధః
చిదానంద రూపః శివోహమ్, శివోహమ్ ||

https://www.youtube.com/watch?v=8c5WEH-5rjU

**భావము:**

మనస్సు, బుద్ధి, అహంకారము, చిత్తము నేను కాను. చెవి, నాలుక, ముక్కు, కన్ను నేను కాను. నిప్పు, భూమి, ఆకాశము, గాలి, నీరు నేను కాను. నేను చిదానందరూపుడైన శివుడను. నేను శివుడను. ప్రాణమనుబడునది నేను కాను. పంచప్రాణములు (ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమానములు) నేను కాను. ఏడు ధాతువులు (రక్త, మాంస, మేదో, అస్థి, మజ్జా, రస, శుక్రములు) నేను కాను. ఐదు కోశములు (అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయములు) నేను కాను. వాక్కు, పాణి, పాద, పాయు, ఉపస్థలు నేను కాను. నేను చిదానందరూపుడైన శివుడను. నేను శివుడను. నాకు ద్వేషము, అనురాగము లేవు. నాకు లోభము, మోహము లేవు. నాకు మదము, మాత్సర్యము లేవు. నాకు ధర్మార్థ కామ మోక్షములను పురుషార్థములు లేవు. నేను చిదానందరూపుడగు శివుడను. నేను శివుడను. నాకు పుణ్యము లేదు. నాకు పాపము లేదు. నాకు సుఖ దుఃఖములు లేవు. నాకు మంత్రము లేదు. నాకు తీర్థము లేదు. నాకు వేదములు లేవు. నాకు యజ్ఞములు లేవు. నేను భోజనమును కాను. నేను భోజ్యమును (తినెడి పదార్థమును) కాను. నేను భోక్తను (తినువాడను) కాను. నేను చిదానందరూపుడగు శివుడను. నేను శివుడను. నేను మృత్యువును కాను. నేను సందేహమును కాను. నాకు జాతి భేదము లేదు. నాకు తండ్రి లేడు. నాకు తల్లి లేదు. నాకు జన్మ లేదు. నాకు బంధువు లేడు. నాకు మిత్రుడు లేడు. నాకు గురువు లేడు. నాకు శిష్యుడు లేడు. నేను చిదానందస్వరూపుడగు శివుడను. నేను శివుడను. నేను నిర్వికల్పుడను. నేను నిరాకారుడను. నేను సర్వవ్యాపిని. నాకు ఇంద్రియములతో సంబంధము లేదు. నాకు మోక్షము లేదు. నాకు బంధము లేదు. చిదానందరూపుడగు శివుడను నేను. నేను శివుడను.

❖❖❖❖❖



హరేకృష్ణ

# నిత్యజీవితంలో విజయానికి భగవద్గీతా సోపానం

(పూజ్యశ్రీ విశ్వంభర గోపాలదాస్, ఇస్కాన్-తిరుపతి, సెల్: **9182724640**)

భగవద్గీత భగవంతుని ముఖ పద్మము నుంచి వెలువడింది. అందువల్ల దీనిలో సామాన్య సాహిత్యంలో కనిపించే నాలుగు దోషాలు లేవు. (1. తప్పులు చేయడం 2. మోసం చేయడం 3. అపరిపూర్ణమైన ఇంద్రియాలు 4. భ్రమ) ఇటువంటి దోషాలు భగవంతునిలో లేకపోవడం వల్ల వాని నుంచి వచ్చిన సాహిత్యం కూడా లోపరహితంగా ఉంటుంది. మహాభారతం అంతర్గతమైంది భగవద్గీత. కురుక్షేత్రంలో అర్జునుడికి కలిగిన విషాదమును, సంశయమును అజ్ఞానమును నివారించి భక్తియుక్త సేవా ప్రాముఖ్యతను శ్రీకృష్ణుడు వివరించాడు. సర్వమానవాళికి ప్రేమ, సుఖశాంతులు ఎలా పొందాలి అనే మార్గనిర్దేకత్వం చేశారు. భగవద్గీత నందు 18 అధ్యాయాలు కలవు. వీటిలో 1నుండి6 వరకు కర్మయోగాన్ని, 6నుండి12వరకు భక్తిప్రాముఖ్యతను, 12నుండి18 అధ్యాములు వరకు జ్ఞానప్రాముఖ్యతను వివరించెను.

శ్లో॥ ధృతరాష్ట్ర ఉవాచ

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవ:।

మామకా: పాండవాశ్చైవ కిమకుర్వత సంజయ॥ (భ.గీ.1.1)

ధృతరాష్ట్రుడు ఇట్లు పలికెను: ఓ సంజయా! ధర్మక్షేత్రమైన కురుక్షేత్రము నందు నా తనయులు మరియు పాండురాజు తనయులు యుద్ధము చేయగోరువారై సమకూడిన పిమ్మట ఏమి చేసిరి?

ధృతరాష్ట్రుడు భౌతికముగా గ్రుడ్డివాడేకాకుండా ఆధ్యాత్మికంగా కూడా గ్రుడ్డివాడు తనదికానిదానిని పట్టుకొని కూర్చున్నాడు. ప్రస్తుత ప్రపంచంలో మనుషులు కూడా వారివి కాని వస్తువులను అనవసరమైన వస్తువులను పెట్టుకుని దు:ఖాలను అనుభవిస్తున్నారు. శాశ్వతమైనటువంటి భగవద్భక్తి లేక బాధలకు దు:ఖాలకు గురిఅవుతున్నారు. ధృతరాష్ట్రుడు భేద భావాన్ని చూపించాడు. నావారు, ఎదుటివారు అనే భేదభావము ఆధ్యాత్మిక దృష్టి కొరవడడం వల్ల కలిగింది. ప్రస్తుత సమాజంలో కూడా ఆధ్యాత్మిక మార్గనిర్దేశకత్వం లేకపోవడం వల్ల, భగవంతునితో సంబంధం లేకపోవడం వల్ల భేద భావాలు ఎక్కువైపోతున్నాయి. స్వార్థ చింతన, మనస్పర్ధలు, యుద్ధాలు సంభవిస్తున్నాయి.

పాండవుల విజయానికి చిహ్నములు:

1. భీష్ముడు తన శంఖమును బిగ్గరగా పూరించెను. ఈ నాదము దుర్యోదనునకు ప్రీతికలిగించుటకు చేసెను. కాని ఆయన పక్షములో ఉన్నవారి హృదయములు బద్ధలైపోయినాయి. పాండవుల పక్షమువారి హృదయములు అనందముతో నిండినాయి. ఎందువలనంటే వారి పక్షమున కృష్ణుడున్నందువలన.



ప్రస్తుతము మనము ఎంతో సాంకేతిక భౌతికాభివృద్ధి చెందినప్పటికీ జీవితంలో ఆధ్యాత్మికత, కృష్ణచైతన్యంలేకపోవడం వలన విజయం సాధించలేము.

2. హృషీకేషుడు అనగా ఇంద్రియాధిపతి మన శరణాగతిని అనుసరించి కృష్ణుడు మనం ఎంత శరణాగతి పొందామో అంత రక్షణ మనకు కల్పిస్తాడు.

3. కృష్ణుడు ఎక్కడైతే ఉంటాడో లక్ష్మీదేవి అక్కడ ఉంటుంది. కృష్ణుని నామం చేస్తే అనంతముగా సుఖ శాంతులు వస్తాయి.

4. కృష్ణుడు అచ్యుతుడు అనగా నాశనం లేనివాడు. కృష్ణుడు తన భక్తులను కాపాడుటలో ఎప్పుడూ విఫలము కాదు నమ్మిన వారికి కొంగు బంగారము.

5. గుడాకేషుడు నిద్రను జయించినవాడు (అర్జునుడు) : మనము కూడా కృష్ణుని సాంగత్యము ఉంటే గుడాకేషులము కాగలము. కృష్ణుని సాంగత్యము వలన అర్జునుడు నిద్రను, అజ్ఞానమును జయించి గుడాకేషుడైనాడు. మనము కూడా కృష్ణుని సౌందర్యమును లీలలను జన్మను దివ్యమైనదిగా తెలుసుకొని అజ్ఞానము నుండి బయటపడవచ్చును.

6. హనుమంతుని సహాయము భక్తులకు తప్పక ఉంటుంది. అర్జునుని రథంపై హనుమంతుడు జండాపై ఉన్నాడు. ఉండి ఆ కౌరవులందరినీ ఆయన హూంకారంతో సంహారం చేశాడు. ఈ విధముగా భక్తులకు దేవతలు సర్వజీవులు కూడా సహకరిస్తాయి.

బంధువులు, మిత్రులు దుర్మార్గులైనపుడు వారిని తప్పక వదిలిపెట్టాలని భగవద్గీత తెలుపుతున్నది. మానవుడు పాపకార్యముల పట్ల భయమును కలిగి యుండుట ద్వారా నిత్యజీవితంలో పాపములను చేయలేడు. వంశాచారములు, సాంప్రదాయాలు, నైతిక విలువలు మనకు పెద్దల నుంచి తెలుస్తాయి అందువలన వారిని మనము సగౌరవముగా చూసుకొనవలెను. పెద్దల రక్షణ లేకపోయినా స్త్రీలు, పిల్లలు వక్రమార్గము పట్టెదరు. సమాజంలో అశాంతి చెలరేగును. గోవిందుడు ఇంద్రియాలకు, గోవులకు, భూమికి ఆనందాన్నిస్తాడు. అందువల్ల గోవిందనామమును చేయడం వల్ల అక్షయమైన ఆనందము వస్తుంది.

శ్లో॥: సంజయ ఉవాచ

ఏవముక్త్వార్జున: సంఖ్యే రథోపస్థ ఉపావిశత్।

విసృజ్య సశరం చాపం శోకసంవిగ్నమానస:॥

సంజయుడు పలికెను: రణరంగమునందు అర్జునుడు ఆ విధముగా పలికి ధనుర్బాణములను పడవేసి దు:ఖముచే కల్లోలితమైన మనస్సు కలవాడై రథము నందు కూర్చుండిపోయెను.

ప్రస్తుత సమాజంలో మానవులు నైతిక విలువలను పాటింపక, స్వార్థబుద్ధితో సమాజంలో వారి బాధ్యతలను చక్కగా నిర్వర్తించక కలతకు గురిఅవుతున్నారు. దు:ఖాలను అనుభవిస్తున్నారు. ఇటువంటి వారికి భగవద్గీత మార్గనిర్దేశనం ఎంతో అవసరం.






## వాహిని పాఠకుల స్పందన

సంపాదకులకు,

శుభాకాంక్షలు. జూన్ నెల వాహిని సంచిక సంపాదకీయం చదవడానికి మొదలు పెట్టాను. అక్కడి నుంచి చివరి పేజి చదివే దాకా కదలకుండా, మొత్తం సంచిక ఏకబిగిన చదివేసాను. గొప్పతనం ఎందులో వుంది? సంపాదకీయం లోనా? ఆకట్టుకున్న డి.కామేశ్వరి గారు, తెన్నేటి సుధ గారు, మొదలగువారి కథల లోనా? మన వర్ణమాల గురించి చక్కగా వివరించిన ఉమామహేశ్ గారి వ్యాసం లోనా? తెనుగు పాట గురించిన వివరణ లోనా? వంశీరామరాజు గారి సినిమా కబుర్లలోనా? నాదామృతం గురించి డా. మల్లెల పద్మ గారు వ్రాసిన వ్యాసం లోనా? పండిన అరటికాయ పచ్చడి రుచి చూపించిన శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి గారి లోనా? తరచి చూస్తే అన్నింటిలోను ఆసక్తిగా చదివించే ఆ గొప్పతనం కనిపించింది. ఐతే వీటినన్నింటినీ ఏర్చి కూర్చి వాహిని మాసపత్రికలో ప్రచురించిన సంపాదకుల వారికి ప్రథమ తాంబూలం ఇచ్చి పెద్ద పీట వెయ్యడం సముచితంగా వుంటుందని నేను భావిస్తున్నాను. వారికి, రచయితలందరికీ నా అభినందనలు.

భవదీయుడు,

పెయ్యేటి రంగారావు.

హైదరాబాద్, భారత్.



దర్శకరత్నతో నా అనుబంధం సేవా పరమాత్మ డా. వంశీ రామరాజు, హైదరాబాద్ గారి అనుభవాలు చదువుతుంటే దాసరిగారిపై ఆయనకున్న అభిమానం, అనుబంధం తెలియజేస్తుంది. డా. వంశీ రామరాజు గారు ఎంతోమందికి సన్మానాలు చేసారు. ఇంకా చేస్తున్నారు. కానీ దాసరిగారి దాతృత్వాన్ని గుర్తు పెట్టుకొని, ఆయన పేరు మీద అవార్డులు ఇవ్వటం రామరాజు గారి కృతజ్ఞతాభావానికి నిదర్శనం. దాసరిగారు ఒక సినిమా దర్శకుడు మాత్రమే అనుకునే మాలాంటి వారికి ఆయన గురించి ఎన్నో విషయాలు తెలియజేసారు. వంశీ వేగేశ్న ఆశ్రమాన్ని తన ఆశయాలకు అనుగుణంగా తీర్చిదిద్దుకుంటున్న వంశీ రామరాజు గారికి దాసరి గారు లాంటి వారు ఎంతో స్ఫూర్తిని ఇచ్చారు.

డా. తెన్నేటి సుధగారి "ప్రేమలెన్నో" కథ చాలా బాగుంది. ప్రేమ పేరుతో జీవితాన్ని అంతం చేసుకొనే నేటి యువతకు ఈ కథ కనువిప్పుగా ఉంది. తల్లిదండ్రుల ప్రేమ కూడా ప్రేమే అని రచయిత్రి సునిశితంగా హెచ్చరించారు. చిట్టెం రాజు గారి "జులపాల" కథ చదివి చక్కగా నవ్వుకున్నాము. పెయ్యేటి రంగారావు గారి "ఇల్లే" కథ చాల బాగుంది. జీవితాన్ని ఎలా స్వర్గం చేసుకోవాలో, ఎందుకు నరకం అవుతుందో బాగా వివరించారు.

**శ్రీమతి శామీర్ జానకి దేవి, హైదరాబాద్**

❖❖❖❖❖

www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003

❖❖❖❖❖



# తెలుగు సాహితీ వృక్ష మూలాలు మన అక్షరాలు

శ్రీశనగవరపు ఉమామహేశ్, మెల్ బోర్న్

## తెలుగు వృక్షం:




అక్షరము పదంగా మారి, పదాల కలబోతతో వాక్యమేర్పడితే, అది అందముగా చెప్పబడినపుడు హృదయరంజకముగా ఉంటుంది. అదే సాహిత్యం. తెలుగు సాహితీ వృక్షము ఫల పుష్పభరితమైన అందమైన చెట్టు. ఈ చెట్టు వ్రేళ్ళు అక్షరాలు. పై కుదురు నిరుక్తము అనబడే పదకోశము, చెట్టు మ్రాను వ్యాకరణము మరియు కొమ్మలు వివిధరకాల ఛందో విధానాలు మరియు సాహితీ ప్రక్రియలు.

<u>సాహితీ వృక్షపు వ్రేళ్ళు అక్షరాలు:</u>
వేరెంత బలమో అంత బలంగా ఏపుగా చెట్టు వృద్ధి చెందుతుంది. వివిధ ప్రయోగాలకు అనుకూలంగా ఆ భాషా అక్షరములు ఉండాలి. అపుడే అర్ధవంతముగా లయబద్ధముగా అందముగా పదసమూహాలతో అలంకరించాడానికి వీలవుతుంది. మాత్రా ఛందస్సు సంగీతాత్మకంగా వినసొంపుగా ఉండటానికి కారణం అక్షరాలే. ఇదే ఆంగ్లములో లేదా లేటిన్ ఆల్ఫబేట్ ఉపయోగించి ఇన్ని ప్రయోగాలు వీలుకాదు. మన అక్షరములలో వ్రాసినట్లైతే ఆంగ్ల ఫార్సీ పదాలతో కూడా కమనీయ కవిత్వం అల్లవచ్చు. ఇదే మన అక్షరాల శక్తి.

<u>సాహితీ వృక్షపు కుదురు నిరుక్తము :</u>
అక్షరములను చక్కగా అల్లుకుంటూ పదములు పొదుపరచే పద్ధతి భారతీయులకు చిర పరిచితము. 2500 సంవత్సరములకు పూర్వముగా చెప్పబడే యాస్క నిరుక్తము, ప్రపంచపు మొదటి డిక్షనరీ మరియు ఏటిమోలజీ అనే శాస్త్రానికి మూలము. ఇదే స్ఫూర్తి తో "కాత్యాయన వరరుచి" 2100 సంవత్సరముల పూర్వము ప్రాకృత పదాలను వైదిక పదాలను, విదేశీ పదాలను చక్కగా విభజించి, భాషా వైవిధ్య రక్షణలో కృషిచేసారు. అదే ప్రేరణతో తెలుగు వారు గర్వించే విధంగా శివ కవులు, నన్నయ ఆదిగా అనేకులు చక్కగా - తత్సమ, తద్భవ, అచ్చ తెనుగు, ప్రాకృత, విదేశ్య పదములను చక్కగా వాడి కాపాడారు. ఏకాక్షర నిఘంటువులు అనేకములున్నవి.

<u>చెట్టు మ్రాను వ్యాకరణము:</u>
పదకోశాన్ని ధాతువులుగా చేసుకొని క్రియా, విశేషణ, నామ వాచకముల మధ్య సంబంధాన్ని సమాస, విభక్తి తదితరములతో "వ్యాకరణ" ప్రక్రియకు ఆద్యులు, భారతీయులే. అన్ని సొబగులతో పాణిని వ్యాకరణపు ఆసరాతో తమిళ ఐంద్రము, కన్నడ కాతంత్రములను మించిన పద బంధాలకు, వాక్యాలకు ఆలవాలంగా మన సొంత వ్యాకరణాన్ని, తయారు చేసారు , తెలుగు భాషా వేత్తలు.

<u>కొమ్మలు వివిధరకాల ఛందో విధానాలు మరియు సాహితీ ప్రక్రియలు:</u>
ఛద్ అంటే అందమని అర్థం. చెప్పే విషయం అందంగా చెప్పమనడమే "ఛాందసం" అనే పదానికి సాహితీపరమైన అసలు అర్థం. గద్య పద్య వాక్య నిర్మాణాల్లో అందమే దీని ఉద్దేశ్యము. పింగళుడు, హలాయుధుడు ఛందస్సు ను సిద్ధాంతీకరించిన గొప్ప గణిత మరియు భాషా వేత్తలు. గురు లఘువుల రూపంలో అల్లిన అనేక సూత్రాల్లో పాస్కల్ త్రిభుజము అని నేడు చెప్పబడుతున్న ఆధునిక గణిత సిద్ధాంతాలు చర్చించబడ్డాయి. సంస్కృత మాత్రా, వార్ణిక ఛందస్సు ప్రయోగాలతో ఆగక తెలుగు కవులు వృత్తాలు, ద్విపద, రగడ లాంటి అనేక ప్రయోగాల్లో సిద్ధహస్తులు. మణిప్రవాళము అని ఎన్నో విదేశీ భాషలను చక్కగా తెలుగు పద్యాల్లో కలుపగలిగిన మేధావులు. పెద్దన చెప్పిన సంస్కృత తెలుగు పదముల "పూఁత మెఱుంగులుం బసరుపూఁప" పద్యము అందరికీ సుపరిచితమే.

సృజనాత్మకతకు మరో ఉదాహరణ చిత్ర కవిత్వపు హొయలు - చల జిహ్వ, అచల జిహ్వ అంటూ అక్షరముల ఉత్పత్తి స్థానముల బట్టి పద్యములల్లెడి వారు. సాహిత్య ప్రక్రియలలో ధాటి తగ్గిన కాలంలో శ్రీ ఆదిభట్ల వారు అచ్చ తెనుగు ప్రయోగాలకు మరల ఆజ్యం పోసారు.

ఆంగ్ల భాష అధికారికముగా ఉన్న కొన్ని సంవత్సరాల్లోనే భాషా రక్షణ అనే శ్రమ వృధా అవడం జరుగుతోంది. పద కోశాన్ని ఆంగ్ల స్పెల్లింగ్ వ్యవస్థననుసరించి నిర్మించిన కారణంగా కొన్ని తరాల తర్వాత ఇతరులు ఉపయోగించడానికే కష్టమయి, అసలైన శబ్దాన్ని మరచి వేరొక ఉచ్చారణను ఆశ్రయించడం జరుగుతోంది, తద్వారా పద కోశాలు ప్రమాదంలో పడుతున్నాయి. మనకు తెలిసిన ఉదాహరణ "కడప" ను ఆంగ్ల స్పెల్లింగ్ వ్యవస్థననుసరించి "Cuddapah" గా నిర్మించగా "kadapa" గా ఈ మధ్య మనము మార్చుకున్న విషయము అందరికీ విదితమే. కానీ ఇంకా "kadapa" అంటే క'ద'ప అనాలో క'డ'ప అనాలో కన్ఫ్యూషనే ! ద, డ లకు - D ; శ, ష, స లకు -S ; త, ట లకు -T ; న , ణ లకు -N; ర, ఱ ల కు- R; ల, ళ లకు - L, చ, ఛ లకు -ch వాడటము మినహా ఆంగ్లములో ఇక వేరే మార్గం లేదు.

తెలుగును ఆంగ్ల లిపిలో వ్రాయడము ఎక్కువవౌతున్న కారణముగా తెలుగు వారు త్వరలో వారి పద కోశం కోల్పోయే ప్రమాదం పొంచి ఉన్నది. ఎత్తుగా ఉన్నాను పట్టను బాబోయ్ అంటే తల తెగనరుక్కో అనే సలహా వలె, ఆంగ్లము కోసం తెలుగు అక్షరాలు తగ్గించుకోమనే సంస్కర్తలూ సందర్భాలూ ఎదురవుతున్నవి. భిన్నంగా, ఆంగ్లభాషలో లాటిన్ నుంచి చొరబడ్డ 'C' ను ఫ్రెంచి నుండి తీసుకున్న 'K' ను ఇప్పటికీ ఆలోచనా రహితంగా 26 ఆల్ఫాబెట్స్ లో పదిలపరుచుకొనటము, ఒకదానికి బదులు మరొకటి మార్చి వాడడము నేటికీ జరుగుతున్నది. అలా ఆంగ్లములో 'C-K' ; C-S; 'Z-G-J' వంటి రిడన్డెన్ట్ లెటర్స్ ఉన్నవి. ఆంగ్లములో మాట్లాడేదొకటయితే వ్రాసే తీరు మరొకటి, మచ్చుకు BUT - PUT, DO-GO, Psudeo . ఈ ఫొనెటిక్ ఉపద్రవాలను, గొప్ప ఆంగ్ల భాషావేత్తలు హెచ్చరించినా, సంస్కరణలకు ప్రయత్నించినప్పటికీ, ఏదో గుడ్డి గుర్తులతో జరిగే వ్యవహారము వలన ఫొనెటిక్ సూత్రాల విజ్ఞానాన్ని ఆహ్వానించలేని అశాస్త్రీయమైన పద్ధతి గా విస్తరించి, ప్రింటింగ్ ప్రెస్సు వాడకం తర్వాత ఈ లోపాలు నిగ్రహించలేని విధముగా విస్తరించి, ప్రింటింగ్ కొరకు లెటర్స్ ను లెక్కించి దాచే ప్రక్రియ పెరిగింది. ఈ దృక్కోణము వలన ఫొనెటిక్ భాషలకు కూడా ఇన్ని మూల శబ్దాలుంటాయనేందుకు (phonemes) బదులుగా ఇన్ని లిపి గుర్తులు/లెటర్సు (graphemes) ఉంటాయనే అశాస్త్రీయత పెరిగింది. కానీ ఈ వ్యవస్థకు భిన్నంగా ఉన్నవి మన తెలుగు భాష అక్షరములు. అనేక సూత్రాల ఆధారముగా అక్షర సమామ్నాయమును ప్రాచీన తెలుగు మేధావులు సిద్ధాంతీకరించారు. సూత్రాలు ఒక రకంగా గణితపు లేదా సైన్సు ఫార్ములే లాంటివి. అంతే కాక, అక్షర మాల పట్టిక, కెమిస్ట్రీ ఎలెమెన్ట్స్ టెబిల్ లాగా ఆలోచనావంతంగా ఏర్పర్చబడినది. ఎలిమెంట్స్ కలిస్తే కాంపౌన్డ్స్ వచ్చినట్లు క్రమ క్రమముగా విజ్ఞానాత్మకముగా మూల అక్షరములను దీర్ఘాలు, గుణింతాలు, సంధులు మొదలైన ప్రక్రియలతో విస్తరించుకొనవచ్చును. సులభంగా తార్కికంగా పిల్లలకు నేర్పించవచ్చు. ఫొనెటిక్ సూత్రాల విజ్ఞానమునకు ప్రతిరూపమైన తెలుగు లిపిలో అన్ని భాషా పదాలను మాండలిక శబ్దాలను ఎలా పలుకుతామో అలానే రక్షించుకోవచ్చును.

ప్రాచీన ఛందో ప్రక్రియలను నేర్వడం సృజనాత్మకతకు , మేధస్సుకు మంచిది. నేటి కాలంలో మన భుక్తి కోసం నేర్చుకొనే అశాస్త్రీయమైన ఆంగ్ల స్పెల్లింగ్స్ కన్నా మన ఛందస్సులో పద్యమల్లడము కష్టమేమీ కాదు. కానీ ఈ ప్రక్రియలను సులభముగా నేర్పే ఉపకరణాలు, విధానాలు నేటి వేగవంతమైన జీవనములో కొరవడ్డాయనడము నిర్వివాదాంశము.

ఆధునిక సాహిత్యము , వ్యాసము మొదలైన ఇతర ప్రక్రియలు సులభముగా ప్రారంభించడానికి అనువైనవి. అయినప్పటికీ ఆధునిక సాహిత్యాన్ని మాత్రమే ఆదరించి, ప్రాచీన ప్రక్రియలను దూరంచేస్తే అది భాషా హత్య (లింగ్విసైడ్) యే అవుతుంది. అక్షరముల్లో ఉన్న రహస్యాలు , అక్షరములను సులభంగా శాస్త్రీయంగా నేర్పించడము తెలియనపుడు అవి గుదిబండలుగా కనపడుతాయి. ఆడలేక మద్దెల ఓడన్నట్టు, వెంటనే అక్షరములను అవసరములేనివని మనమే ఊహించుకొని తొలగించడము జరుగుతుంది.

అనాలోచనావంతంగా  తెలుగు అక్షరాలు తగ్గించుకోమనే సంస్కర్తల దృక్కోణము వలన ఋ,ౠ ఌ, ౘ, ౙ లను కనీసము విద్యాలయాల్లో నేర్పించడానికి అనుమతి ఇవ్వక పోవడము వలన, 2000 సంవత్సరముల తెలుగు సాహిత్యం తరువాత తరం వారికి అవసరంలేదు అనే నిర్ణయాన్ని రుద్దినట్ల్లవుతుంది. క్రమముగా నేర్వడము కష్టమైనపుడు లేదా సమాచారము లుప్తమైనపుడు భాషా హాని జరుగుతుంది. ఆపైన తరువాతి తరం వారు 2000 సంవత్సరముల భాషా చరిత్ర వారికి చెందినది కాదని అభిప్రాయపడి ఆత్మన్యూనత  పొందే అవకాశమెక్కువ. అంతే కాక అనేక అక్షరములున్నపుడే భాషా వైవిధ్యత సాధ్యము.  మొదటి నుండీ తెలుగు కవులు తమ భాష కాపాడ్కుంటూ,  భాష వైవిధ్యతను పెంచి పోషించిన వారు. అందుకే తెలుగు, సంస్కృత, ఫ్హార్సీ ఆంగ్ల,  కన్నడ తమిళ, ప్రాంతీయ మాండలిక, ఆదివాసీ  పదాలు, కొత్త సాహితీ  ప్రక్రియలు కలగలిసిన  అందమైన వృక్షమే మన తెలుగు సాహితీ వృక్షము. ఈ వృక్షపు వ్రేళ్ళు 58 పై చిలుకు అక్షరములు. మూలానికి తెగులు వృక్షానికి మంచిది కాదు కనుక అందరమూ కలిసి మన తెలుగు అక్షర విశ్వరూపాన్ని పదిలంగా కాపాడుకుందాము రండి.

❖❖❖❖❖





08:00 - 10:00 AM Sydney Time on Sat
02:30 - 04:30 AM India time
16:00 - 18:00 Hrs New York Time (Day -1 or Fri)
[ For India/US +1 Hour during Australia Winter Time]

Listen to Radio on 2TripleO FM 98.5 or DAB 985 or

You can also listen on PC/ internet, the URL is:
https://2tripleo.com.au/en-au/
http://s7.viastreaming.net/8500/m/

The program can also be listened over phone-audio by dialling: **+61 2 8080 5650**

via **TuneIn** App on **Android | iPhone**

**తెలుగువాణి – ఆస్ట్రేలియా స్వరవాహిని**
**2TripleO FM98.5 MHz**
**DAB 985**
**Saturdays 08:00 – 10:00AM Sydney Time**

27 సంవత్సరాలుగా సిడ్నీ తెలుగువారిని ప్రతి శనివారం ఉదయం 08:00 – 10:00 గంటల వరకు, మంచి మంచి అంశాలతో అలరిస్తూ, 25 ప్రసారకుల స్వచ్ఛంధ సేవలతో  రేడియో కార్యక్రమాలను అందిస్తున్న తెలుగువాణి కార్యక్రమాలను
2TripleO FM 98.5 అలవరసాలపై
**వినండి. వినిపించండి. వింటూ ఉండండి.**
ప్రసారకులుగా కార్యక్రమాలు అందించాలనే ఆసక్తి ఉన్నవారు;
కారక్రమాలకు ఆర్ధికంగా ప్రోత్సాహం అందించ తలచుకున్నవారు;
వ్యాపార ప్రకటనలను ఇవ్వదలచుకొన్నవారు;
మా కార్యక్రమాలపై అభిప్రాయాలను తెలియచేయాలనుకొనేవారు – సంప్రదించండి:

శ్రీ సారధి మోటమర్రి, 0430 022 130 or vani@sydneytelugu.org

**https://www.facebook.com/TeluguVaniSydney**


❖❖❖❖❖



Swagath
Biryani House
(02) 8810 6690
http://www.swagath.com.au
46 Station Street
Wentworthville
NSW 2145


❖❖❖❖❖

| | |
|---|---|
|  |  |


SREENIVAS KUCHI
Registered Tax Agent & Accountant
VINS
Taxation Services
Level 1, Suite 37
48-50 George Street
Parramatta NSW 2150
O: (02) 9893 7877
M: 0413 362 797
F: (02) 9893 9566
Email: kuchi@vinstax.com
www.vinstaxation.com.au



TaxNET
AUSTRALIA
Suit 7 Level 7,Strathfield Plz.
11 Boulevarde Pde
Strathfield, NSW 2135
Gopal K Gatiganti
Regd. Tax Agent
Ph: 9746 5858 Fax: 9746 5865
Mob: 0433 333 585
gopal@taxnetaustralia.com.au
www.taxnetaustralia.com.au


❖❖❖❖❖

# కాలంతో కదలాలి

"ఎనీ ప్లాన్స్ ఫర్ హనీమూన్ హనీ!" గోముగా భుజంమీద తల ఆన్చి అడిగింది. మరో నాలుగు రోజుల్లో మూడుముళ్లు వేసి మొగుడు కాబోయే రామ్‌చరణ్ ఉరఫ్ చరణ్‌ని అడిగింది చరిత్ర, చరిత్ర సృష్టిస్తూ.

'వామ్మో! ఏం ప్రోగ్రెస్‌రా నాయనా? ఆడవాళ్ల ప్రోగ్రెస్ ఇంత ముందుకు వెళ్లిపోయిందా? తమని దాటుకుని ముందుకెళ్లి గోల్ కొట్టేశారా? నాయనో, రేపు శోభనం గదిలోకి పాలగ్లాసుతో తను వెళ్లాలి కాబోలు! ఆవిడగారు తలుపు గడియ వేసే డ్యూటీ పుచ్చేసుకుని తిన్నగా మంచం దగ్గరకి వచ్చేసి తన చేతిలో పాలగ్లాసు తీసుకుని తాగేస్తుందేమో!' కళ్లముందు అరక్షణంలో అర రీలు తిరిగిన దృశ్యాలకి తబ్బిబ్బు అయి తడబడి "నువ్వే చెప్పు" అన్నాడు బెరుకు కనబడకుండా ఓ వెర్రినవ్వు నవ్వి.

చుబుకం పట్టుకుని ఆమెను తనవైపు తిప్పుకున్నాడు. కాబోయే భర్తగారు తనకంత ప్రాముఖ్యం ఇస్తున్నందుకు "థాంక్స్ డియర్" అని చెప్పింది. మొహం నిండా సంతోషం నింపుకుని "గోవా" అంది.

'పోవే తింగరబుచ్చి! విశాఖలో సముద్రం ఒడ్డున కూర్చుని మళ్లీ అక్కడికెళ్లేదేమిటే? అక్కడ కూడా ఇదే సముద్రమేడుస్తుంది, అంతేగా!' ఈ మాటలన్నీ లోపలే అనేసుకుని, అక్కడ సముద్రం వేరు, ఇక్కడ సముద్రం వేరు అని చరిత్ర అనకముందే "అబ్బ! వద్దు. ఇంకెక్కడికన్నా వెడదాం. పుట్టిన దగ్గరనుంచి సముద్రం చూస్తూనే వున్నా" ప్రయత్నం మీద మొహంమీదనుంచి విసుగు వెనక్కి తోసి గొంతులోకి మార్దవం చొప్పించి అన్నాడు.

"ఓకే ఓకే, దెన్ స్విట్జర్లాండ్" అంది మరింత మొహంలో మొహం పెట్టేసి.

'స్విట్జర్లాండ్... అయ్యబాబోయ్! టిక్కెట్లు, బోర్డింగు, లాడ్జింగు...' కంప్యూటర్ కంటే వేగంగా లెక్కలు కట్టేసి రిజల్ట్ చూపెట్టేసింది అతని ఇంజనీరింగ్ బుర్ర. మూడేళ్లనుండీ దాచుకున్న డాలర్లన్నీ హాంఫట్. ఫెడేలున మొహంమీద కొట్టినట్టు తెలివి తెచ్చుకుని, భుజం మీద తల గట్టిగా అదుముకుని చాలా ప్రేమగా "యుఎస్‌లో ఉంటాం! స్విట్జర్లాండ్‌కేం భాగ్యం? ఎప్పుడన్నా వెళ్లొచ్చు. ఇండియాలో ఎన్ని మంచి ప్లేసులున్నాయో తెలుసా?" ఊరిస్తున్నట్టన్నాడు.

"ఓకే. దెన్ యూ ఛూజ్" అంది కాబోయే మొగుడిమీద నమ్మకంతో. ఆ క్షణంలో ఆ మొగుడిగారి మనసులో 'హాయిగా, వెన్నెల్లో డాబామీద తెల్లటి మెత్తటి పరుపేసుకుని, చక్కగా ఓ పక్కనుంచి బీచ్‌గాలి తగులుతుంటే, మరో పక్కన ట్రాన్సిస్టర్‌లో పాత తెలుగు, హిందీ పాటలు వింటూ ఆకాశంలో చంద్రుణ్ణి చూస్తూ ఎంజాయ్ చేయకుండా పడుతూ లేస్తూ ఎక్కడికో వేరే ఊరెళ్లి, హోటల్ రూమ్‌లో ఫస్ట్‌నైట్ చేసుకోవడం ఎందుకు? దానికంటే ఈ మూన్ నైట్ బాగుంటుంది కదా!' అనే ఆలోచనలు మెదిలాయి. ఇలా ఆలోచిస్తున్నట్టు చరిత్రకి తెలిసిందంటే 'పెళ్లికి మూడు రోజుల ముందు పారిపోయిన పెళ్లికూతురు' అన్న వార్తతో చరిత్ర సృష్టించేదేమో చరిత్ర!' అనుకున్నాడు మళ్లీ.

"సరే, ఊటీ, కొడైకెనాల్ వెడదాంలే" సూక్ష్మంలో మోక్షం ఆలోచిస్తూ చెప్పాడు చరణ్. మధ్యతరగతి కుటుంబంలో పుట్టి, తెలివిగా చదువుకుని అమెరికా వెళ్లి 'డాలర్లు సంపాదించుకుందాం' అనుకుని ఎమ్మెస్ చేశాడు. 'క్వాల్‌కం'లో ఉద్యోగం సంపాదించుకున్నాడు. మూడేళ్లుగా డాలర్లు జమ చేసుకుంటూ ఆనందంగా డబ్బులు లెక్కపెట్టుకునే మానవుడు మన హీరోగారు.

అమెరికాలో సెటిలైన తెలుగింట పుట్టిన అమ్మాయి మన హీరోయిన్. అవసరాన్ని మించిన డబ్బు, అమెరికా స్వేచ్ఛ మధ్య పెరిగిన అమ్మాయి. ఇద్దరికి ఆఫీసులో పరిచయాలు. స్నేహం ప్రేమగా మారింది. రెండువైపులా అభ్యంతరం

చెప్పడానికి కారణాలు లేవు గనుక 'ఓకే' అని పెళ్లికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు పెద్దవారు. అబ్బాయి నాయనమ్మ, మాతామహులు ముసలివారయ్యారు. ప్రయాణాలు చేయలేరు. అయినా అమెరికాలో పెళ్లేమిటి? ఇండియాలో చెయ్యాలి గానీ అనేసి, మీకెవరూ లేకపోతే ఏర్పాట్లు మేం చేస్తాం అనేశారు అబ్బాయివాళ్లు.

పది రోజుల ముందు అమ్మాయితో సహా వచ్చేసి, షాపింగులు, టైలరింగులు, నగల కొట్లన్నీ ఆడపిల్లవాళ్లు తిరుగుతుంటే, అబ్బాయి, అమ్మాయి జంటగా షికార్లు, సినిమాలు, కాఫీషాపులు తిరుగుతూ ఇద్దరూ మానసికంగా దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. కాస్త కాస్త శారీరకంగా... అబ్బే... ఊరికే చిన్న చిన్న టచ్‌లు, సరదాలు మజాలు చేస్తూ తిరుగుతున్నారు వారం రోజులుగా.

ఇంతవరకూ బాగానే ఉంది. ఇప్పుడీ హనీమూన్ గొడవ వచ్చిపడి హీరోగారి మూడ్ కాస్త చెదిరింది. ఈ పదిరోజుల్లో అమ్మాయిగారి ఖర్చు లెవెల్ చూస్తుంటే చరణ్‌గారికి కరచరణాలు కాస్తా చల్లబడుతున్నాయి. పక్కన కొత్తమోజులో, కొత్త అమ్మాయి ఇచ్చే సాంగత్యం వేడి పుట్టిస్తున్నా ఖర్చు విషయానికొస్తే మాత్రం ఒళ్లు కాస్త చల్లబడుతోంది.

బీచ్ రౌండు పూర్తిచేసి ఇల్లు చేరిన కాబోయే నవదంపతుల్ని చూసి చరణ్‌వాళ్ల నాయనమ్మకు ఓ పక్క ముచ్చటనిపిస్తున్నా, కొంపదీసి వీళ్లిద్దరూ పెళ్లికంటే ముందే శోభనం చేసుకున్నారేమో అని అనుమానం. అందుకే బయట తిరిగి వచ్చినప్పుడల్లా వాళ్లిద్దర్నీ నఖశిఖపర్యంతం పరీక్షిస్తూ ఉంటుంది ఆవిడ హాల్లో కూర్చుని.

"ఏమిట్రా నాన్నా! ఆ తిరుగుళ్లు. పెళ్లి ఇంకా మూడు రోజులే ఉంది. తిరిగి తిరిగి ఇద్దరూ నల్లకప్పేసినట్లు కమిలిపోయారు. ఇదిగో ఇంక ఈ రెండు రోజులూ ఇంటిపట్టున ఉండాల్సిందే. గుమ్మం కదలడానికి వీల్లేదు" ఆర్డరిచ్చేసింది.

పెళ్లికూతురు ముసి ముసి నవ్వులు నవ్వింది. పెళ్లికొడుకు మనసులో కొద్దిగా సంతోషించినా పైకి మాత్రం "మామ్మా! డోంట్ బీ సిల్లీ" అన్నాడు. "ఇప్పుడు కాకపోతే మజా ఇంకెప్పుడు?" అన్నాడు కొంటెగా చరిత్రని చూస్తూ తను చాలా రొమాంటిక్ అన్నట్టు.

"సిల్లీ కాదు, గిల్లీ కాదు. అవ్వ! పెళ్లి కాకముందు ఈ తిరుగుళ్లేమిటి? పెళ్లిరోజు జీలకర్ర, బెల్లం పెట్టాక, తెర తీశాక సుముహూర్తంలో మొహాలు చూసుకోమనే ఆచారం మనది. చాదస్తంగా ఏదో చెప్పబోయింది.

"ఈజిట్... అప్పటివరకు ఇద్దరూ చూసుకునేవారు కాదా?" వింతగా చూస్తూ అడిగింది అమెరికాలో పుట్టి పెరిగిన అమ్మాయి.

"అవునే మనవరాలా! పెళ్లిచూపుల తరువాత కాబోయే మొగుణ్ణి మళ్లీ చూసేది సుముహూర్తంలోనే! పెళ్లి కాకుండా ఇలా చెట్టాపట్టాలేసుకు తిరగడం సంప్రదాయం కాదు."

'పిచ్చిమామ్మా! చెట్టాపట్టాలేసుకు తిరగడమేంటి? అన్ని సరసాలూ, సరదాలూ ముందే అయిపోతున్నాయి. అప్పుడే సగం ఫిల్టర్ అయిపోతున్నాయి నచ్చకపోతే. పెళ్లిదాకా వచ్చేవి ఇదిగో ఇంకా మీలాంటివాళ్ల పెంపకంతో కాస్తో కూస్తో ప్రిన్సిపల్స్ వంటబట్టడం వల్లే' పైకి అనలేని మాటలే అవన్నీ. నాయనమ్మ మాటలన్నింటికీ ఓ నవ్వే జవాబుగా చెప్పాడు చరణ్.

చరణ్ అంటే ఆవిడకి ప్రాణం. ఇద్దరు ఆడపిల్లల తరువాత మనవడు పుట్టడం, తాతగారు పోయిన ఏడాదిలోగా పుట్టడంతో భర్తే మనవడి రూపంలో పుట్టాడని చరణ్‌పై ఆవిడకు అంతులేని మమకారం. భర్త పేరు రామనాథం కలిసేట్టు రామ్‌చరణ్ అని పెట్టించింది. చిన్నప్పుడు చంకనేసుకుని వెండిగిన్నెలో పెరుగన్నం కలిపి కథలు చెప్పి తినిపిస్తూ వాడి ముద్దుమురిపాల మధ్య భర్త లేని లోటు పూడ్చుకుంది. ఇంజనీరింగ్ కూడా ఊళ్లోనే చదువుకోవడంతో అమెరికా వెళ్లేవరకు మనవణ్ణి ఎప్పుడూ ఆమె వదిలి ఉండలేదు. "ఎందుకురా పాడు అమెరికా? ఇక్కడ లేవా ఉద్యోగాలు?" అంటూ పోరుపెట్టింది.

"అమ్మా! ఊరుకుంటావా? అది వాడి భవిష్యత్తు. వెళ్లనీ" కొడుకు కసిరి గట్టిగా చెప్పేవరకు ఊరుకోలేదు. చరణ్ అమెరికా వెళ్లిన రోజున అన్నం తినకుండా కళ్లు ఒత్తుకుంటూనే ఉంది.

తనని ప్రాణంగా ప్రేమించే నాయనమ్మ అంటే చరణ్‌కి కూడా ఎంతో అభిమానం. చిన్నప్పుడు ఆవిడ చెప్పిన కథలు, మంచిమాటలు, నీతికథలు తనకు ఎంతో ఉపయోగించాయని నమ్ముతాడు. ముఖ్యంగా తెలుగు పద్యాలు, భారతం, రామాయణం, వేమనపద్యాలు, సుమతీశతకాలు తెలుగుపట్ల తనకు ఎంతో అభిరుచిని పెంచాయి. అమెరికా వెళ్లిన తర్వాత కూడా దొరికినప్పుడల్లా తెలుగు పుస్తకాలు చదవటం, తెలుగు పాటలు, తెలుగు సినిమాలు చూడటం ద్వారా వదలకుండా అనుబంధం పెంచుకున్నాడు.



ఈ పెళ్లిసంబంధం చెప్పగానే “ఒరేయ్, ఆ అమ్మాయికి తెలుగు వచ్చా లేదా? ముందది చెప్పు.” మొదటి ప్రశ్న అడిగింది మామ్మగారు.

అసలు అమెరికా వెళ్లేముందు మనవడికి గట్టిగా నూరిపోసింది. “ఇదిగో ఒరేయ్! అమెరికా వెళ్లేది చదువుకి. చదువుకోసం మాత్రమే సుమా! ఏ తెల్లదాన్నో, ఇంకోర్తినో వెంటేసుకుని వచ్చావంటే కాళ్లు విరగ్గొడ్తాను. ఎవరైనా అందమైన పిల్ల కనిపించి, నీకు నచ్చితే తెలుగు పిల్లా, మనవాళ్లా అని తెల్సుకుని ముందుకెళ్లాలి. అంతేగాని ఎవరిని పడితే వాళ్లని ప్రేమ గీమ అని తీసుకువచ్చావంటే ఉరేసుకుంటాను తెలుసా.” అని బెదిరించింది.

“పో మామ్మా, నేను చదువుకి వెడుతున్నాను. అమ్మాయిల్ని ఎంచుకోడానికి కాదు.”

“సర్లే అంతా ఇలాగే చెప్తారు. ఓ తెల్లతొక్క అమ్మాయి కనపడగానే వెంటబడి, వెంటేసుకు వస్తారు. ఒరేయ్, వాళ్లతో మనకి సరిపడదు. వాళ్ల పద్ధతులు, పెంపకాలు వేరు. ఏదో మన తెలుగుపిల్ల కాకపోయినా అరవమో, కన్నడ అమ్మాయో అయినా ఫరవాలేదు. మరాఠీ పిల్ల కూడా మనవాళ్లల్లో కలిసిపోతుంది. నేను చెప్తున్నది గుర్తుంచుకో.” చరణ్ బయలుదేరేముందు నూరిపోసింది. మనవడు మరీ బరితెగించే రకం కాదని, కాని పనులు చేయడనీ ఆవిడ గట్టినమ్మకం.

ఆ నమ్మకం వమ్ము చేయకుండా రెండేళ్లు బుద్ధిగా ఎమ్మెస్ చదివి, ఆరు నెలలు ఏదో మామూలు ఉద్యోగం చేశాక ‘క్వాల్‌కం’లో ఉద్యోగం రాగానే, స్థిరపడిపోయినట్లే అని నిబ్బరంగా అనేసుకుని, అప్పుడు కాస్త చుట్టూ చూడ్డం అలవాటు చేసుకున్నాడు. ఆ చూడ్డంలో మొదటిచూపుకే అప్పుడే పది రోజుల క్రితమే అక్కడ జాయిన్ అయిన చరిత్ర చిక్కింది. పడిన చూపు తప్పించుకోలేకపోవడం, ఇద్దరూ ఒకే జాతి పక్షులు కావడంతో దగ్గరైపోయారు. స్నేహం, సినిమాలు, వీకెండ్‌లు, కాఫీ హౌస్‌ల మధ్య పరిచయం ప్రేమగా మారిపోయింది. సెలవొస్తే ఇంటికి పిలిచి లంచ్‌లు, డిన్నర్లు, పిక్నిక్‌లు, పండగలు... చరిత్రే కాక వాళ్లింట్లోవాళ్లు కూడా చరణ్‌కి దగ్గరైపోయారు.

ఆర్నెల్ల తరువాత పనిగట్టుకుని ఇండియా వచ్చి, సంప్రదాయబద్ధంగా పెళ్లిచూపులు ఏర్పాటుచేసి అమ్మాయిని చూపించారు. ‘ఫరవాలేదు, మంచీ మర్యాద తెల్సినవారే, సంప్రదాయం తెలిసినవాళ్లు, మనవాళ్లు’ అని సంబరపడి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశారు మగపెళ్లివారు. మూడునెలల్లో ముహూర్తం కుదిరిపోయింది.

“మనవాడి ముందు అమ్మాయి రంగు తక్కువరా” అని కాస్త గునిసింది మామ్మ.

“అమ్మా! ఈ రోజుల్లో చదువు, ఉద్యోగాలకి తప్ప అందాలకి ప్రాముఖ్యత ఇవ్వడం లేదమ్మా! అయినింటి సంబంధం, మనవాళ్ల పిల్ల అని సంతోషించా. పిల్ల కాస్త రంగు తక్కువైనా స్మార్ట్‌గా ఉందిలే!”

“అవునులే, వాళ్లెవర్నో కట్టుకువచ్చేదానికన్నా సంప్రదాయ కుటుంబం పిల్లే దొరికిందిలే” అని సరిపుచ్చుకుందావిడ.

పెళ్లిచూపుల్లో చరణ్ నానమ్మ అడిగిన మొదటి ప్రశ్న “అమ్మాయీ! తెలుగు వచ్చా నీకు?” అనే.

“నాకు చక్కగా తెలుగు వస్తుంది. మా అమ్మగారు నాతో తెలుగే మాట్లాడుతారు” కాస్త పట్టి పట్టి మాట్లాడినా, ఫరవాలేదు బాగానే వచ్చు అని సంబరపడిందావిడ.

“మా అమ్మకి మాతృభాషమీద మమకారం ఎక్కువలెండి. తెలుగులో మాట్లాడు అని అందరినీ సతాయిస్తూ ఉంటుంది” కొడుకు నవ్వుతూ అన్నాడు.

“మంచిదేగా, అమెరికాలో ఉన్నా కూడా ఇంట్లో తెలుగే మాట్లాడాలి అని షరతు పెట్టింది మా ఆవిడ. అందుకే పిల్లలిద్దరికీ తెలుగు మాట్లాడడం వచ్చు” అన్నాడు వియ్యంకుడు.

“అవునండీ, మన భాషని మనమే గౌరవించకపోతే ఎలా? కనీసం మాట్లాడకపోతే భాష కనుమరుగైపోదూ?” ఆవిడ అంది.

“ఇదిగో మామ్మా, నీకోసం చరిత్రతో ఏమని చెప్పానంటే, మా మామ్మని ఇంప్రెస్ చెయ్యాలంటే నువ్వు తెలుగు బాగా మాట్లాడాలి అని. ‘అయితే సరే’ అని ఒప్పుకుంది. ‘నువ్వు నాతో తెలుగులోనే మాట్లాడు’ అంది తెలుసా? మామ్మా, నీకో జోక్ చెప్పాలి” అంటూనే పడిపడి నవ్వడం మొదలుపెట్టాడు చరణ్. చరిత్ర కోపంగా చూసింది.

“ఏమిట్రా అంత నవ్వు వచ్చేదా? చెప్పు చెప్పు” అందావిడ.

“మామ్మా! రోజూ తెలుగు మాట్లాడుతుంటే ఓ రోజు కాఫీహౌస్‌లో వెయిటర్



ఆర్డర్ తీసుకోడానికి ఎంతసేపటికీ రాలేదని కోపంగా తెలుగులో తిట్టడం మొదలుపెట్టింది. 'అంత పరుషవాక్యాలు మాట్లాడకే బాలా!' అన్నాను అచ్చ తెలుగులో. 'ఏమిటీ? పురుషవాక్యాలా? అంటే తెలుగులో స్త్రీల వాక్యాలు, పురుష వాక్యాలు ఉంటాయా?' అంది" నవ్వి నవ్వి చెబుతూ, "పురుష కాదే చిన్నారి 'పరుష' అంటే 'హార్డ్ వర్డ్స్' అని చెప్పాను" అన్నాడు. అందరూ ఘొల్లున నవ్వారు.

"బానే ఉంది మీ తెలుగు. మా అమ్మకి తెలుగుమీద ప్రేమకంటే, తనకి ఇంగ్లీషు రాదన్నది ఒప్పుకోదు" అన్నాడు చరణ్ తండ్రి.

"ఒరేయ్ రాముడూ, కన్నతల్లినే అవమానిస్తావురా? మీపాటి బోడి ఇంగ్లీషు నాకూ వచ్చు. ఆ రోజుల్లో మెట్రిక్ చదివారా. మావన్నీ అల్లాటప్పా చదువులు కావు. పునాది ఉన్న చదువులు" ఝూంకారంగా అంది మామ్మ.

"తమాషాకీ అన్నాలే అమ్మా! నిజంగానే మా అమ్మ చదువుకునే రోజుల్లో చదివిందేదో క్షుణ్ణంగా ఉండేది" అన్నాడు. మళ్లీ అంతా నవ్వారు. అది పాతకథ.

అమ్మాయివాళ్లు వెళ్లాక చరణ్ మామ్మకి సందేహం వచ్చింది. "ఒరేయ్, చీరలు కట్టుకుంటుందా ఎప్పుడన్నా?" అడిగింది.

"చీరలా? ఇంకా నయం ఏదో ఇండియా వచ్చింది కనుక ఈ మాత్రం డ్రస్సులు. అక్కడంతా షార్ట్, ప్యాంట్లు, మిడ్డీలు, ఫ్రాకులు." మామ్మ వినకుండా తల్లితో మాత్రమే అన్నాడు.

"సర్లే, మీ నాయనమ్మ మాటలకేంలే వదిలేయ్, వెళ్లి ఫ్రెష్ అయిరా, భోంచేద్దాం" అంది తల్లి.

భోజనాల బల్ల దగ్గర ఈసారి మామ్మకి మరో సందేహం వచ్చింది. "ఒరేయ్, మన వంటలేమన్నా వచ్చురా ఆ పిల్లకి?" అడిగింది.

"వంటా, నాకేం తెలుసు?" అన్నాడు అమాయకంగా మనవడు.

"సరేలే, తనకి రాకపోతే నాకొచ్చుగా!" అనేశాడు మళ్లీ అనాలోచితంగా. మామ్మ తెల్లబోయి "ఏమిటీ? వంట నువ్వు చేస్తావా?"

"అక్కడంతే మామ్మా! ఆడ మగ ఎవరికేది తోస్తే అది చేస్తారు. తను వండకపోతే నేను చేస్తాలే, అదేం ప్రాబ్లమ్ కాదు."

"నీ బొంద! అలా అలవాటు చేస్తే ఇంక అదెందుకు చేస్తుంది. నీ నెత్తిన వేస్తుంది ఆ పని. నీకేం రానట్టుండు గమ్మున. బ్రహ్మచారిగా ఉన్నప్పుడు ఏదో వంట తప్పక చేసుకున్నావు. ఇప్పుడూ చేస్తానంటావేమిటిరా వాజమ్మా!"

"అమ్మా! వాళ్ల కాపురం వాళ్లేదో చేసుకుంటారు. నీకెందుకు బాధ? అక్కడ అన్ని పనులూ ఇద్దరూ చేసుకోడం అందరికీ అలవాటేలే" విసుగ్గా అన్నాడు కొడుకు.

"ఆ దిక్కుమాలిన దేశం అందుకే వద్దన్నాను. గ్లాసులో నీళ్లన్నా ముంచుకుని తాగేవాడా ఇక్కడ? వాడి ఖర్మ కాలి అక్కడ వంట చేసుకుని, బట్టలుతుక్కుని, ఇల్లు తుడుచుకుని, నా బిడ్డ ఇప్పుడు పెళ్లైనా కూడా ఇవన్నీ చేసుకోవాలా?" గిలగిల్లాడిపోయింది ఆవిడ ప్రాణం.

తల్లి చాదస్తానికి నవ్వుకుని కొడుకు, కోడలు భోజనాలు తిని గదిలోకి వెళ్లిపోయారు.

"నాన్నా! కాసేపు నా దగ్గర కూర్చోరా" అంది మామ్మగారు మనవడిని పక్కన కూర్చోపెట్టుకుని. "మళ్లీ ఎప్పుడొస్తావో, కాసిని కబుర్లు చెప్పరా" అంది.

మనవడు మామ్మ ఒళ్లో తల పెట్టుకుని పడుకుని నడుం చుట్టూ చేతులు వేసి "మామ్మా! నాకెందుకో భయంగా ఉంది" అన్నాడు కాస్త దిగులుగా.

"భయం ఎందుకురా పిచ్చినాన్నా! శుభమా అని పెళ్లి చేసుకుంటూ" లాలనగా అంది.

"అదే భయం! చరిత్ర నా చరిత్ర మార్చేస్తుందని భయంగా ఉంది మామ్మా!"

"అదేమిటిరా?"

"ఏమో మామ్మా! చరిత్రని చూస్తే నాకెందుకో భయం. ఆ అమ్మాయి ముందు భయపడిపోయి నేనేదీ ఎదురుచెప్పడం చేతకానట్లు ఫీలింగ్."

"అదేంటిరా?" ఆవిడ భయంగా చూసింది.

"ఈ పెళ్లితో నేను నేనుగా మిగలగలనా అని. ఆ అమ్మాయి నన్ను డామినేట్ చేసేసి నన్నో చవట దద్దమ్మలా మూల కూర్చోపెట్టేస్తుందనిపిస్తోంది" దిగులు కనిపించింది మనవడిలో.

"అదేమిటిరా ఎందుకలా? నీ మాట వినదా? ఎదిరిస్తుందా?" కలవరంగా అంది.



"ఏమో! నాకు తెలీదు. నాకెందుకో... ఆ అమ్మాయి పద్ధతులు, ఏదన్నా లెక్కలేదు, భయం లేదు, డబ్బంటే లెక్కలేదు. ఆ బట్టలు కట్టుకోవడం ఏంటో అవన్నీ చూస్తే నేనుత్త వెధవాయినన్న ఫీలింగ్ వస్తుంది. రేపు ఎలా అని భయం..."

ఆవిడ చటుక్కున మనవడి తల ఒళ్లోంచి తీసి కూర్చోపెట్టింది. "నాకు తెలుసురా, నీవు సంతోషంగా లేవని నీ మొహం చూస్తే నాకు తెలిసిపోయిందిరా. ఈ మాట ఇప్పుడా చెప్పడం, ముందే చెప్పేస్తే ఈ పెళ్లికి ఒప్పుకునేవాళ్లం కాదుగదరా?" ఆరాటంగా అంది.

"ఏమో, అప్పుడనిపించలేదు. ఇప్పుడనిపిస్తోంది. ఏంటో మామ్మా! తను చాలా డేరింగ్, నేనో చవటాయిలా అనిపిస్తుంది తన ముందు."

"నోరుముయ్యరా, నీకేంట్రా, ఇంజనీరింగ్ ఫస్టున ప్యాసై మంచి కంపెనీలో ఉద్యోగం, వెనకాతల బోలెడాస్తి..."

"అదంతా సరేగానీ, ఇవన్నీ ఆ పిల్లకేం లెక్కలేదు. తనకీ బోలెడు డబ్బుంది. నాతోపాటు ఉద్యోగం, చదువు అన్నీ ఉన్నాయి గదా! మన డబ్బేం లెక్కలేదు ఆ అమ్మాయికి. అలా పది క్రెడిట్‌కార్డులు పర్సులోంచి తీసి, పెద్ద పెద్ద బ్రాండెడ్ షాపుల్లో వందలు, వేల డాలర్లు ఖర్చుపెట్టి అన్నీ కొనేస్తూ ఉంటుంది తెలుసా? రేప్పొద్దుట ఈ ఖర్చులు నేను తట్టుకోగలనా అని భయం వేస్తోంది."

"ఇలాగే చచ్చుదద్దమ్మలా మాట్లాడితే నిజంగానే నిన్నో మూల కూర్చోపెట్టేస్తుంది. మగాడిలా ఉండాలి. ఇంటి ఖర్చుకింత, దానికింత, దీనికింత అని లెక్కపెట్టి ఇచ్చెయ్. పాగల్‌ది దాని జీతంఏమైనా చేసుకోనీ. గమ్మునుండు నువ్వు" సలహా చెప్పింది.

"అలా అంటే మరి పెళ్లెందుకు చేసుకున్నావంటుంది. అమ్మో! నీకు తెలీదు మామ్మా! అమ్మాయిలు ఎలా తెలివి మీరిపోయారో? ఇల్లు కొన్నాను మామ్మా! దాని అప్పుకే నా సగం జీతం అయిపోతుంది. తన జీతం కూడా కలిస్తేనే ఇల్లు నడుస్తుంది' లెక్కలు విడమర్చి చెప్పేశాడు మనవడు.

మనవడి మొహం చూసి కరిగిపోయింది మామ్మ. "ఉండు, మీ నాన్నతో పొద్దుట మాట్లాడతాను. పెళ్లి కాన్సిల్ చేసేద్దామా అనడుగుతా."

"అమ్మో! ఇందాక వచ్చాక ఇప్పుడు కాన్సిలంటే అమెరికాలో నా పరువు పీకి పందిరేస్తారు. ఆఫీసులో నా పరువు... పరువేమిటి ఉద్యోగమే గోవిందా!



సర్లే, ఎవరితో ఏమీ చెప్పకు. చూస్తాలే, మంచిగా చెపితే వింటుందేమోలే. మేనేజ్ చేస్తా" అంటూ వెళ్లి పడుకున్నాడు. మామ్మకి రాత్రంతా నిద్రలేదు మనవడి భవిష్యత్తుమీద బెంగతో.

తెల్లారి లేస్తూనే కాఫీ తాగుతున్న కొడుకు, కోడలు చెవిన వేసేసి మనవడిని రక్షించే పనికి మార్గాలు వెతకసాగింది. "నీకు మతిపోయిందా? రెండు రోజుల్లో పెళ్లి పెట్టుకుని కాన్సిల్ చేయాలా? పెద్దదానివి వాడికిలాంటివి నేర్పిపెడతావా? ఈ అమ్మాయేంటి, యిప్పుడందరు అమ్మాయిలూ అలానే ఉన్నారు. వాళ్లు చదువుకుని, సరిసమంగా సంపాదిస్తున్నారు. మన ఇండియాలో అమ్మాయిలే ఇలా ఉన్నారు. అమెరికాలో వింతేముంది? ఒక్కర్తే కూతురు, డబ్బుంది. ఏదో సరదాగా షాపింగులు చేస్తుంది. పెళ్లయ్యాక సంసారబాధ్యతలు అవే వస్తాయి" తల్లి మీద కోప్పడి అరిచాడు కొడుకు.

"పెళ్లికి ముందే వాడిలా భయపడుతుంటే, ఆ సంసారం ఏం సాగుతుంది?" ఆవిడ వాదనకు దిగింది అంతకంటే గట్టిగా. ఆ గలాభా విని మనవడు గదిలోంచి పరిగెత్తుకు వచ్చాడు.

"మామ్మా! చెప్పొద్దన్నానా?" అరిచాడు కోపంగా.

"వద్దన్నావులే! నా మనసుండబట్టొద్దూ! పిచ్చినాగన్న మొహం వాడిపోయింది. పెళ్లి కళే లేదు."

"ఏరా, ఏమిటిది? నువ్వు చేసుకుంటానంటే సరే అన్నాంగానీ, ఈ పిల్లని చేసుకోమని నిన్నేం బలవంతపెట్టలేదుగా?" కోపంగా కొడుకు వంక చూశాడు తండ్రి.

"నాన్నా, ఏమిటి ఎనీ ప్రాబ్లమ్ మీ ఇద్దరి మధ్య? ఎందుకలా అన్నావు మామ్మతో?" తల్లి లాలనగా అడిగింది.

'చెప్పే ప్రాబ్లమ్స్ కావే అమ్మా!' అని మనసులో అనుకుని "ఊరికే అన్నాను. డబ్బు లెక్కలేకుండా ఖర్చుపెట్టేస్తుంది. అవిడవన్నీ హై స్టాండర్డ్ అన్నాను అంతే!" సర్దిచెప్పాడు మనవడు.

"చూడు చెర్రీ! ఇవి ఇదివరకటి రోజులు కావు. ఆడవాళ్లతో ఎలా పడితే అలా డీల్ చేసే రోజులు కావు. ముందునుంచీ మంచిగా ఆ అమ్మాయిని దారికి తెచ్చుకోవాలి గానీ, కోపాలు తాపాలు పనికిరావు. తెల్సిందా? ఊ... ఆ... అంటే



అమ్మాయిలే డైవోర్స్ అనేస్తున్నారు జాగ్రత్త! గోళ్లాడగొట్టి సగం జీతం, సగం ఆస్తి రాబట్టేస్తారు కోర్టుకెక్కి."

"పెళ్లింట్లో డైవోర్స్ మాటలేమిటి?" భర్తను కసిరింది తల్లి.

"ఏవో కాస్త జాగ్రత్తలు చెపుతున్నా. ఇదివరకు పెళ్లికి ముందు అత్తారింట్లో మొగుడితో ఎలా మసలాలో అమ్మాయిలకు జాగ్రత్తలు చెప్పేవారు. ఇప్పుడు అబ్బాయిలకి చెప్పాలి" నవ్వాడాయన.

"హాయ్, ఎవ్రీబడీ గుడ్‌మార్నింగ్" షార్ట్స్, టీ షర్టు, వాకింగ్ షూస్‌తో వచ్చిన చరిత్ర "హై చెర్రీ, సెల్ తీయవేమిటి? జాగింగ్‌కి వెడదామని ఫోను చేస్తే తీయవే? సైలెంట్ మోడ్‌లో పెట్టావా ఏమిటి? ఏదో డైవోర్స్ అంటున్నారు, ఎవరికి ఎవరు ఇస్తున్నారు డైవోర్స్? పెళ్లి కాకుండానే చెర్రీ డైవోర్స్ అంటున్నాడా కొంపదీసి?" అంటూ పకపక నవ్వింది. "చెర్రీ, నో ఛాన్స్, ఐ డోంట్ లీవ్ యూ సో ఈజీలీ. హే మేన్, గొప్పగా చెప్పావు ఇండియాలో అంత తొందరగా డైవోర్సులు ఇవ్వరని. చూస్తా, నిన్ను ముప్పుతిప్పలు పెడతా, డైవోర్స్ ఇవ్వకుండా ఎలా మేనేజ్ చేస్తావో?" ఆట పట్టిస్తూ నవ్వింది చరిత్ర. అందరూ నవ్వారు.

"నో ప్లీజ్, అలా మాట్లాడకూడదు పెళ్లింట్లో" కాబోయే కోడలిని మందలించింది అత్తగారు.

"ఓ సారీ ఆంటీ, సారీ. కాఫీ ఉందా ఆంటీ? చెర్రీ గెట్ రెడీ ఈ లోపల" అని ఆర్డర్లు వేస్తున్న అమ్మాయిని చూసి, రంగు మారిన మనవడి ముఖం చూసి మామ్మ మనసు ద్రవించిపోయింది. షార్ట్స్ వేసుకుని మామ్మగారి ముందు కాలు మీద కాలేసుకుని కాఫీ తాగుతున్న పిల్లని చూసి 'ఈ పిల్ల కాపురం చేసే రకమేనా?" అనిపించిందావిడకి.

ఇద్దరూ వెళ్లాక వాడిపోయిన తల్లి మొహం చూసి "అమ్మా! నీకు, ఆ అమ్మాయికి మధ్య రెండు తరాలున్నాయి అని మర్చిపోకు. నీకేం బెంగ అక్కరలేదు. వాళ్లకి తెలుసు వాళ్లకేం కావాలో? మన సలహాలు అక్కరలేదు. కాలంతోపాటు కదిలిపోవడం మనం నేర్చుకోవాలి. ఊరికే ఆలోచించి మనసు పాడుచేసుకోకు" సలహా చెప్పి లోపలికి వెళ్లిపోయాడు కొడుకు.

"రామయ్యతండ్రీ! వాడుత్త వెర్రినాగన్న. నీ పేరే పెట్టుకున్నా. మా ఇంటి ఇలవేలుపువి నువ్వే వాణ్ణి ఓ కంట కనిపెట్టు తండ్రీ! నీ చరణాలే మాకు శరణ్యం"



రామపట్టాభిషేకం ఫొటోకి దండం పెడుతూ అనుకుందావిడ. రామయ్యతండ్రి చిరునవ్వు చిందిస్తూ అభయహస్తం తనకే అన్నట్టు సంతృప్తి పడిందావిడ. రామయ్య కాళ్ల దగ్గర కూర్చున్న ఆంజనేయస్వామికి మరో దండం పెట్టింది. 'స్వామీ! రామయ్యని కంటికి రెప్పలా కాచుకున్నట్టే ఈ నా రాముణ్ణి కనిపెట్టు, నీ ధైర్యం, నిబ్బరం, నీ సాహసం, నీ బలం అన్నీ కాస్త వాడికీ ఇవ్వు. ఆ అమ్మాయి ముందు నా మనవడు బలహీనుడు కాకూడదు. గెలుపు వాడిదే కావాలి. పది కాలాలపాటు వాళ్ల కాపురం నిలబెట్టు' దండాలు పెట్టుకుంది.

ఈ కాలం కాపురాల్ని నిలబెట్టడానికి ఆ దేముళ్లే పూనుకోవాలేమో అన్న ఆవిడ మనసులోని సందేహానికి కాలమే సమాధానం చెపుతుంది.

కొత్తనీటి వెల్లువ ప్రవాహం వస్తుంటే ఎదురీది లాభం ఉండదు. ప్రవాహం వెంట సాగిపోవాలి గానీ, ఎదురీదితే మునగక తప్పదు. కాలం తెచ్చే మార్పులకు తలొగ్గడం తెలివైనవాళ్లు చేసే పని. అది గ్రహించినవాళ్లు సుఖపడతారు అని ఆ తరంవాళ్లకి అర్థం కావడానికి సమయం పట్టవచ్చు.

(నవ్య, 21 జూన్, 2017)

❖❖❖❖❖




❖❖❖❖❖




Please Contact:

Dhanush D R

**ANZ Mobile Lender**

**Mob: 0414536425|**

**Email: dhanush.DR@anzmortgagesolutions.com**


SIRI SAMPADA'S
TELUGU VOICE OF AUSTRALIA
WHY INVEST WITH US ?
Duplex villas starting at just ₹34.99lakhs
Located right next to a 1000 acre Green Special Economic Zone On Hyderabad - Bangalore NH 44
Assured monthly returns Upto ₹15000 a month
THE WHITE VILLAS
JADCHERLA
+91 98854 54012 - +91 9908502222
SIRI SAMPADA
Trust . Innovation . Tradition
www.sirisampada.com
In Association With
Telugu Association Sydney

# పాట నేర్చుకుందామా/పాడుకుందామా



చిత్రం : మహాకవి కాళిదాసు (1960)

సంగీతం : పెండ్యాల

నేపథ్య గానం : ఘంటసాల

<u>పల్లవి:</u>

మాణిక్యవీణా.. ముఘలాలయంతీం

మదాలసాం మంజులవాగ్విలాసామ్

మాహేంద్రనీలద్యుతి కోమలాంగీమ్

మాతంగకన్యామ్ మనసా స్మరామి

చతుర్భుజే చంద్రకళావతంసే..

కుచోన్నతే కుంకుమరాగశోణే..

పుండ్రేక్షు పాశాంకుశ పుష్పబాణహస్తే

నమస్తే... జగదేకమాతః ... జగదేకమాతః

మాతా.. మరకతశ్యామా మాతంగీ మధుశాలినీ

కుర్యాత్కటాక్షం కళ్యాణీ కదంబవనవాసినీ

జయ మాతంగతనయే.. జయ నీలోత్పలద్యుతే

జయ సంగీతరసికే.. జయ లీలాశుకప్రియే

చరణం 1:

జయ జనని...

సుధాసముద్రాంతరుద్యన్మణీద్వీపసంరూఢ

బిల్వాటవీమధ్యకల్పద్రుమాకల్ప

కాదంబ కాంతారవాసప్రియే... కృత్తివాసప్రియే

సాదరారబ్ధ సంగీతసంభావనాసంభ్రమాలోలనీపస్రగాబద్ధచూళీసనాథత్రికే సానుమత్పుత్రికే

శేఖరీభూతశీతాంశురేఖామయూఖావలీబద్ధసుస్నిగ్ధనీలాలకశ్రేణిశృంగారితే లోకసంభావితే

కామలీలా ధనుస్సన్నిభ భ్రూ లతా పుష్ప సందేహ కృచ్చారు గోరోచనా పంకకేళీ లలామాభిరామే.. సురామే.. రమే

సర్వ యంత్రాత్మికే.. సర్వ తంత్రాత్మికే

సర్వ మంత్రాత్మికే.. సర్వా ముద్రాత్మికే

సర్వ శక్త్యాత్మికే.. సర్వ చక్రాత్మికే

సర్వ వర్ణాత్మికే.. సర్వ రూపే

జగన్మాతృకే... హే... జగన్మాతృకే

పాహి మాం.. పాహి మాం.. పాహి... పాహి

https://www.youtube.com/watch?v=XZcOe3H98v8&feature=youtu.be

❖❖❖❖❖

"తెనుగుదనము వంటి తీయదనము లేదు,

తెనుగు కవుల వంటి ఘనులు లేరు

తెనుగు తల్లీ సాధుజన కల్పవల్లిరా

లలిత సుగుణ జాల! తెలుగు బాల!"

❖❖❖❖❖

# తెలుగు కవిత్వం, అలంకారాలు

*శ్రీ రాచకొండ మల్లికార్జున రావు, సిడ్నీ*




## కవిత్వం అంటే ఏమిటి?

**"కప్పి వుంచితే కవిత్వం విప్పి చెబితే విమర్శ" డా.సి.నారాయణరెడ్డి**

కవిత్వం అంటే మానవ భాషని దానిలోని కేవలం సందర్భానికి పనికి వచ్చే మాటలతో కాక, ఆ భాషలోని రసమయమైన లక్షణాలని ఉపయోగిస్తూ వినెడి లేదా చదివెడి వారి మనస్సులకు హత్తుకునేలా రాయడం లేదా ఆశువుగా చెప్పడం.

కవిత్వంలో అక్షరసమత, పునరుక్తం (ఒకే మాట లేక అక్షరం పలు మార్లు వాడడం) వంటి ప్రయోగాల ద్వారా కవి తన భావాలను క్లుప్తంగా, చెవులకింపుగా తన శ్రోతలను మంత్ర ముగ్ధుల్ని చేస్తాడు.

కవిత్వంలో కేవలం భావమే కాక, పద గాంభీర్యం, అర్థ గాంభీర్యం, చమత్కారం మొదలైనవి చోటు చేసుకుంటాయి. అందువల్ల కవిత్వాన్ని అర్థం చేసుకోడం వచనం కంటే చాలా కష్టం. పద గాంభీర్యం, వాటి అర్థచ్ఛాయాభేదాల (shades of meaning) వల్ల ఒకే కవిత్వానికి రక రకాల వివరణలు చేసే అవకాశం ఉంటుంది.

## అలంకారాలు అంటే ఏమిటి?

అలంకరణము అనగా సింగారము. అలంకరణ ఒక వ్యక్తి యొక్క సౌందర్యాన్ని పెంచుతుంది.

ఒక కవి తను చెప్పదలచుకున్న విషయాన్ని చక్కగా వర్ణిస్తాడు. ఆ వర్ణన పాఠకులను మరింత రంజింపజేయడానికి కవి వాడే కవితా ప్రక్రియలే "అలంకారాలు". అవి కవితకు వన్నె తెస్తాయి.

కట్టు, బొట్టు, కాటుక, నగలు, వస్త్రాలు మొదలైన అలంకరణలు ఒక వ్యక్తి సౌందర్యాన్ని ఎలా ఇనుమడింపజేస్తాయో, అలాగే కవితాలంకారాలు కవిత యొక్క భావాన్ని మరింత ఇనుమడింపజేసి పాఠకుల మనస్సుకు హత్తుకునేలా చేస్తాయి.

కవికి తన కవిత్వాన్ని అలంకార శోభితం చెయ్యడానికి శాస్త్ర, సామాజిక జ్ఞానాలతో పాటు సమకాలీన లోక వ్యవహార జ్ఞానం కూడా ఎంతో అవసరం. అలాగే ఆ కవితలు సరిగా అర్థవంతం చేసుకోడానికి చదువరులకు కూడా ఆ జ్ఞానం ఉండి తీరాలి.

అలంకారాలు – రకాలు

తెలుగు భాషలో అనేక అలంకారాలు ఉన్నాయి. వాటిని రెండు రకాలుగా విభజించవచ్చు. అవి

1) శబ్దాలంకారాలు
2) అర్థాలంకారాలు

వీటిలో కొన్నిటిని మనం పరిశీలిద్దాం.

**శబ్దాలంకారాలు (Alliteration)**

ఇవి కవిత్వాన్ని కేవలం చదవడంలో ఉండే శబ్ద మాధుర్యంతోనే ఒక రమ్యత కనబరుస్తాయి. వాటిలో కొన్నిటిని చూద్దాం:

- **వృత్యానుప్రాస అలంకారము** - ఒకే హల్లు అనేక పర్యాయాలు తిరిగి తిరిగి వచ్చినచో అది వృత్యానుప్రాసాలంకార అనబడుతుంది.

  కాకీక కాకికి కాక కుక్కకా?

  నీ నాన్న నిన్ననును నన్ననునా?

  నీ నూనె నీ నూనే, నానూనే నా నూనే! నీ నూనె నా నూనెని నేనన్నానా?

  కవి ఎవరో తెలియదు కానీ ఒకే హల్లుతో జీవితంలో నిరర్థకత, సార్థకతలేవో తెలిపే ఈ రమ్యమైన పద్యాన్ని అందించాడు.

  **మనమే మనమని మనమన ♦ మనుమని మనుమని మనుమని మననమ్మేనా?**

  **మన మేనమామ మామను ♦ మునునేమిన మౌనిమౌని మోమున మనుమా!**

| | |
|---|---|
| మనమే | = మనం అందరమూ, |
| మనమని | = శాశ్వతం కాదని, |
| మనమన | = బుద్ధీ హెచ్చరిస్తూన్నా, |

మనుమని మనుమని మనుమని = పౌత్రునకు పౌత్రునకు పౌత్రుని (తన తర్వాత 7 తరాలు గురించి)

మననమ్మేనా? = తాపత్రయ పడడమేనా? (కాదు),

మన మేనమామ = మన మేన మామ అయిన చంద్రుడికి,

మామను = మామగారైన దక్షప్రజాప్రతిని

మును+నేమిన = పూర్వం శిక్షించిన,

మౌనిమౌని = మునీశ్వరులకి మునీశ్వరుడైన, మునులలో అగ్రగణ్యుడైన శివుని ,

మోమున = ముఖస్థముగా (భజిస్తూ)

మనుమా! = జీవించుట మేలు!!

- **లాటానుప్రాస అలంకారము** - అర్థమునందుగాక, తాత్పర్యమందునందు మాత్రమే భేదముండునట్లు ఒక పదమును వెంటవెంటనే ప్రయోగించడాన్ని లాటానుప్రాస అనబడుతుంది. మనందరికీ పరిచయమున్న భాగవతంలో పోతన గారి ఈ సీస పద్యాన్ని చూడండి. దీని భావం అందరికీ సుపరిచితమే.

**సీ. కమలాక్షు నర్చించు కరములు కరములు,**
**శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ**
**సుర రక్షకుని జూచు చూడ్కులు చూడ్కులు,**
**శేషశాయికి మ్రొక్కు శిరము శిరము**
**విష్ణునా కర్ణించు వీనులు వీనులు,**
**మధు వైరి దవిలిన మనము మనము**
**భగవంతు వలగొను పదములు పదములు,**
**పురుషోత్తముని మీది బుద్ధి బుద్ధి**
**దేవదేవుని చింతించు దినము దినము ♦ చక్రహస్తుని బ్రకటించు చదువు చదువు**
**కుంభినీధవు జెప్పెడి గురుడు గురుడు ♦ తండ్రి హరి జేరుమనియెడి తండ్రి తండ్రి.**

**అర్థాలంకారములు**

**ఈ అలంకారాలు పదాల అర్థాలను బట్టి, సందర్భాన్ని బట్టి అర్థంచేసుకోవాలి. కొన్నిటిని మనం పరిశీలిద్దాం.**

- **ఉపమాలంకారము (Simile)** - ఉపమాన ఉపమేయాలకు గల పోలికను మనోహరముగా వర్ణించును. ఉపమాలంకారానికి మహాకవి కాళిదాసు పెట్టింది పేరు.

ఉపమాలంకారంలో చెప్పదలచున్న విషయాన్ని మరొక విషయంతో పోల్చి చెప్పడం.

ఉపమేయము - The object which is being compared to another.

ఉపమానము – Example (The object to which a thing is compared)

ఉపమ – Resemblance – పోలిక

ముఖ్యంగా నీతి శతకాల్లో ఈ ప్రయోగం ఎక్కువగా కనబడుతుంది. ఎందుచేతనంటే కేవలం ఒక నీతి మాత్రమే చెపితే దాన్ని అన్వయించుకోడం కష్టం. అందుకే ఆ నీతిని ఉదాహరణతో సమన్వయించి చెపుతారు.

**నీళ్ళలోని చేప నెరిమాంసమాశకు ♦ గాలమందు జిక్కి కూలినట్లు**
**ఆశబుట్టి మనుజుడారీతి జెడిపోవు ♦ విశ్వదాభిరామ వినుర వేమ**

మనిషి అత్యాశలకు పోయి చెడిపోతాడు (ఉపమేయము) ఎలాగనంటే, చేప ఎరగా పెట్టిన మాంసానికి ఆశ పడి తినబోయి గాలానికి తగులుకుని చెడినట్లు (ఉపమానం). (పోలిక: చెడుట).

**ఎప్పుడు సంపద గలిగిన ♦ నప్పుడు బంధువులు వత్తు రది యెట్లన్నన్**
**దెప్పలుగ జెఱువు నిండిన ♦ గప్పలు పదివేలు చేరుగదరా సుమతీ**

ఒక వ్యక్తికి ధనం కలిగిన వెంటనే అనేకమంది బంధువులు వాడిని చేరుతారు (ఉపమేయము). అది ఎలాగంటే, చెరువు (lake) నీళ్ళతో నిండగానే కప్పలు అనేకం వచ్చి చేరినట్లు (ఉపమానం). (పోలిక: అనువు చూసుకుని చేరడం).

*మనలో చాలామంది పల్లెటూళ్ళలో ఈ దృశ్యం వానాకాలం చూసి ఉంటాం. ఈ పోలిక చెప్పగానే అర్థమౌతుంది. ఇక్కడ పెరిగే మన పిల్లలకి ఈ అనుభవం లేదు. ఆ కారణం గా ఈ పోలిక వారికి అంత వెంటనే అర్థం కాదు. అందుకే చదువరులకు ఒక కవిత్వాన్ని చదివేముందు ఆ నాటి సమకాలీన పరిస్తితుల అవగాహన ఉండడం ఎంతో అవసరం.*

మన తెలుగు భాషలో సామెతలు కోకొల్లలు. ఎప్పుడు మనం సామెత వాడినా అది ఒక ఉపమాలంకారమే. ఎందుచేతనంటే వాటిని ఒక సందర్భానికి తగ్గట్టుగా ఉదాహరణ రూపంగా వాడతాము.

- **రూపకాలంకారము (Metaphor)** - ఉపమాన, ఉపమేయములకు భేధమున్నను అభేధము చెప్పుటను రూపకాలంకారము అందురు.

**ఉదా - సంసార సాగరము నీదుట మిక్కిలి కష్టము**

మహాభారతంలో ఉద్యోగ పర్వంలో శ్రీ కృష్ణ రాయభార ఘట్టం మనందరికీ తెలిసినదే. కౌరవులని హెచ్చరిఉస్తూ శ్రీ కృష్ణుడు సభలో కౌరవ, పాడవుల ‘‘నైతిక’’ బలాలను చెబుతూ అన్న మాటలు తిక్కనగారు ఇలా రెండు ఆటవెలది పద్యాల్లో వర్ణిస్తారు.

**రోషమయ మహాతరువు సుయోధను డురు ♦ స్కంధ మందులోన గర్ను, డలరు**

**గొమ్మ సౌబలుండు, గుసుమ ఫలములు దు ♦ శ్శాసనుండు, మూల శక్తి తండ్రి.**

**ధర్మజుండు ధర్మతరు, వర్జునుండు ఘన ♦ స్కంధ, మనిలసుతుడు శాఖ, కవలు**

**పుష్పఫలము; లేను, భూసురులును, వేద ♦ ములు దదీయమైన మూల చయము.**

ఈ రెండు పద్యాలు కలిపి చదివితే, ఇరు పక్షాల నైతిక విలువలు కళ్ళకు కట్టినట్టు కనిపిస్తాయి.

| దుర్యోధనుడు క్రోధమనే వృక్షం, | యుధిష్టరుడు ధర్మమనే వృక్షం |
|---|---|
| <u>దుర్యోధనుడనే వృక్షానికి</u> | <u>యుధిష్టరుడనే వృక్షానికి</u> |
| కర్ణుడు పెద్ద బోదె | అర్జునుడు బోదె |
| శకుని కొమ్మ | భీముడు కొమ్మ |
| దుశ్శాసనుడు పూలు పండ్లు | నకుల సహదేవులు పూలు పండ్లు |
| మూల బలం ధృతరాష్ట్రుడు | మూల బలం తాను, భాహ్మణులు, వేదాలు |

నైతిక విలువలను కేవలం రెండు చెట్లగా పోల్చి చెప్పడమే కాదు ఇక్కడి ప్రయోజనం. శ్రీ కృష్ణుడు అధర్మ పరులైన కౌరవులకు వినాశనం తప్పదని హెచ్చరిక. ఇటువంటి గూడార్థాలు మననం చేసి తెలుసుకోవాలి.

- **శ్లేషాలంకారము (Pun)** - అనేక అర్ధములు వచ్చునట్లు చెప్పుట శ్లేషాలంకారము.

శ్లాషని కవి ఎవరో తెలియదు కానీ ఎలా చమత్కారంగా ప్రయోగించాడో చూడండి:

**నక్షత్రము గల చిన్నది ♦ నక్షత్రము చేతబట్టి నక్షత్ర ప్రభుస్**

**నక్షత్రమునకు రమ్మని ♦ నక్షత్రము పైన వేసి నాథుని పిలిచెస్**

ఇందులో నాలుగు నక్షత్రాలు దాగి ఉన్నాయి. వీటిని అశ్వని లగాయతు రేవతి వరకు ఉన్న నక్షత్రాల పేర్లతో అన్వయించి దీని భావమేదో చూద్దాం.

మహాభారతంలో విరాటపర్వంలో విరాటరాజు కుమార్తె "**ఉత్తర**" (నక్షత్రం పేరు ) ఆమె అభిమన్యుని భార్య. నక్షత్రము చేతబట్టి అంటే కుంకుమ "**భరణి**"ని (నక్షత్రం పేరు) చేతిలో పట్టుకొని ; <u>నక్షత్ర</u> ప్రభున్ అంటే చంద్రవంశజుడైన అభిమన్యుని; నక్షత్రమునకు రమ్మని అంటే ఒక "**మూల**"కు (నక్షత్రం పేరు) రమ్మని పిలిచి; నక్షత్రము పైన వేసి అంటే "**హస్త**"మును (నక్షత్రం పేరు) అతని మీదవేసి; పతియైన అభిమన్యుని ప్రేమగా పిలిచిందట.

ఈ పద్యం అర్థంకాకుంటే మనకు నిజంగానే నక్షత్రాలు కనిపించేవి! అదీ శ్లాష లో ఉండే చమత్కారం! దీన్ని ఉపయోగించి కవులు ద్వంద్వార్థాలనిచ్చే కవితలెన్నో మనకందించారు.

- **అతిశయోక్తి (Hyperbole)** - ఒక విషయము ఉన్న దానికంటే అధికము చేసి వర్ణించుట.

ఉదా - మా పొలంలో బంగారం పండుతుంది.

మా అమ్మ వంట అమృతం.

సిడ్నీలో రోడ్లు అద్దంలా ఉంటాయి.

న్యూ యార్క్ లో భవనములు ఆకాశన్ని అంటుతాయి.

ఇలా అలంకారాలను వర్ణించుకుంటూ ఎంతసేపైనా మాట్లాడుకోవచ్చు.
తెలుగు కావ్యాలని మనం school/college లలో పాఠ్య పుస్తకాల్లో చదువుకున్నాం. అప్పుడు పరీక్షల వత్తిళ్ళు ఎక్కువ. చదివి ఆనందించే ఆలోచన, సమయం తక్కువ.
ఇప్పుడు మీరు ఏ కావ్యాన్నైనా చదవదలచుకుంటే, దానిలో భాషామాధుర్యాన్ని చవిచూడాలి. అది చవిచూడాలంటే అలంకారాలు, సమాసాల వంటి భాషా లక్షణాలు, పద విభజన, పదాల సరైన అర్థాలు తెలుసుకోవాలి. అప్పుడు ఆ గ్రంథంలోని కథా వస్తువు, దానితో పాటు అది అందించే రహస్యార్థాలు తెలుస్తాయి. అటువంటి మహత్తర విషయాలు తెలిపే గ్రంథాలు మన పూర్వీకులు అనేకం అందించారు. అవి చదవండి, ఆనందించండి, తరించండి.

❖❖❖❖❖

## రాజా రవివర్మ

**రాజా రవివర్మ** భారతీయ చిత్రకారుడు.
ఆయన రామాయణ, మహాభారతములలోని ఘట్టాలను చిత్రాలుగా మలచి మంచి గుర్తింపు పొందారు. భారతీయ సాంప్రదాయిక, పాశ్చాత్య చిత్రకళా మెళకువల సంగమానికి వారి చిత్రాలు చక్కని మచ్చుతునకలు. చీరకట్టుకున్న స్త్రీలను అందంగా, చక్కని వంపు సొంపులతో చిత్రించడంలో ఆయనకు ఆయనే సాటి. 1873లో జరిగిన వియన్నా కళా ప్రదర్శనలో మొదటి బహుమతిని గెలుచుకున్నప్పుడు ఆయన గురించి ప్రపంచానికి తెలిసింది. భారతీయ చిత్రకళా చరిత్రలో గొప్ప చిత్రకారునిగా గుర్తింపు పొందిన రాజా రవి వర్మ, 1906లో, 58 సంవత్సరాల వయసులో మధుమేహంతో మరణించాడు. ఈయన మరణించేనాటికి కిలామానూరు ప్యాలెస్‌లో 160 దాకా రవివర్మ చిత్రాలు ఉండేవని ప్రతీతి. ఆ తరువాత వాటిని అధికారికముగా తిరువనంతపురములోని చిత్రా ఆర్ట్ గ్యాలరీకి అందజేశారు.



# సంగీత నాదామృతం

-డాక్టర్ పద్మ మల్లెల, సిడ్నీ



ఇంత వరకు స్వరములు అంటే అర్ధమూ, సప్తస్వరముల ప్రకృతి , వికృతి బేధములు అన్నీ పరిశీలించాము కదా!ఇక "శృతిర్మాతా లయః పితా" అన్న సంగీతం లోని నానుడి ప్రకారం సంగీతానికి శృతి, స్వరములు తల్లి లాగా అయితే లయ అంటే సంగీతం యొక్క గమనాన్ని తెలియ చెప్పే తాళం సంగీతానికి తండ్రి లాంటిది కనుక ఇప్పుడు తాళం గురించి ప్రస్తుతించుకుందాం.

"ధృవో మఠ్య రూపకాశ్చ ఝంపా త్రిపుట ఏవచ
అటతాళేక తాళాశ్చ సప్త తాళా ప్రకీర్తితః. "

సంగీతానికి సప్తస్వరాలు ఎలాగో సప్త తాళాలూ అంత ప్రాముఖ్యాన్ని కలిగినవి. అవి వరుసగా ధృవ, మఠ్య, రూపక, ఝంప, త్రిపుట, అట మరియు ఏక తాళం అనేవి. అయితే ఇవి ఎలా ఏర్పరచ బడ్డాయి అని చూస్తే లక్షణ గ్రంథాలలో ఈ క్రింది విధంగా వివరింప బడి ఉంది.

"భరతో దత్తిళ శ్చైవ ఆంజనేయో మతో ధృవః
మఠ్యతాళస్తు కర్తారో మతంగార్జున కోహళః"

అనగా భరతాచార్యులు, దత్తిళాచార్యులూ మరియు ఆంజనేయుల ద్వారా ధృవ తాళం , మతంగ మహాముని, అర్జున కోహళుల

ద్వారా మత్య తాళము ఏర్పరచ బడ్డాయి.

"ఆంజనేయః కుంభజోపి యాజ్ఞవల్క్యస్తు రూపకే

నందీశో భరతో శౌనః ఝంపాయాం చైవ సప్తధాః"

యాజ్ఞవల్క్యుడూ, అగస్త్యుడూ మరియు ఆంజనేయుడి ద్వారా రూపక తాళం ఏర్పరచారు. ఇక నంది, భరతుడు మరియు శౌనకుల ద్వారా ఝంప తాళము ఏర్పరచ బడ్డాయి.

"నిశాచరపతి(రావణుడు) బ్రహ్మ త్రిపుటే శంఖపాలకః

బలిః కౌమార దేవేంద్రౌ అట తాళ సముద్భవః"

అనగా రావణుడు, బ్రహ్మ మరియూ శంఖ పాలుల ద్వారా త్రిపుట తాళం ఇంకా బలి చక్రవర్తి, కుమారస్వామి , దేవేంద్రుల ద్వారా అట తాళం సమకూరింది.

" మహతాంచాపి సర్వేషాం ఏక తాళ సమం విధుః"

ఈ రకంగా అందరూ కలిసి ఏక తాళాన్ని ఏర్పరచి సప్త తాళాలను మన కందించారు. ఇక్కడ ఒక విషయం గమ నార్హం. ఈ సప్త తాళములూ మరియు గతులూ, వాటి నడకలూ కేవలం భారతీయ సంగీతం యొక్క ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. మన క్రిందటి సంచికలోని కీర్తన 'సంగీత జ్ఞానము' అనే కీర్తన చరణం లో ప్రస్తుతింపబడిన 'మతంగ నారదాదు లుపాసించే' అనే వాక్యంలోని మతంగుడి ప్రాముఖ్యత మనం ఇక్కడ గమనించ వచ్చు.

ఇప్పుడు అసలు ఈ తాళానికి ఆధారమయిన కాల ప్రమాణం ఏ రకంగా నిర్దేశించారో తెలుసుకుందాం. తాళ దశ ప్రాణాలలో ఒకటయిన 'కాల ప్రాణం' లో ఈ క్రింది విధంగా తాళానికి దిశానిర్దేశం చెయ్యబడింది. నూరు తామర రేకులను ఒక దొంతరగా పెట్టి ఒక సూదితో అన్ని రేకులూ గుచ్చ బడునట్లు గుచ్చిన సమయానికి పట్టే కాలమును ఒక క్షణముగా అనుకుంటే అలాంటి 8 క్షణములు ఒక లవము, 8 లవములు ఒక కాష్ఠముగా, 8 కాష్ఠములు ఒక నిమిషముగా, 8 నిమిషములు ఒక కళ గా, 2 కళలు ఒక ఒక చతుర్భాగముగా, 2 చతుర్భాగములు లేక 4 కళలు ఒక అనుధృతముగా, 2 అనుధృతములు 1 ధృతముగా, 2 ధృతములు 1ఒక లఘువుగా, 2 లఘువులు ఒక గురువుగా, 3 లఘువులు 1 ప్లుతముగా , 4 లఘువులు 1 ఒక కాకపాదముగా నిర్దేశన చేశారు.

ఇక వీటిలో లఘువు, ధృతము, అనుధృతము, గురువు, ప్లుతము మరియు కాకపాదములను 6 అంగములను షడంగములని మరియు సప్తతాళములలో వాడుకలో ఉన్న లఘు, ధృత మరియు అను ధృతములను త్రయంగములని వ్యవహరిస్తారు.

ఇక వీటిని ఇంకా ప్రస్తుత సమయంలోవాడబడుతున్న తాళాలు, అంగాలు మరియు ఇతర విభాగాలను రాబోయే సంచికలలో తెలుసుకుందాం.

ఇక మనం చెప్పుకుంటున్న త్యాగరాజ కీర్తనల పరంగా తాళానికి సంబంధించిన ప్రముఖమైన కీర్తన 'శ్రీ రంజని' రాగంలోని 'సొగసుగా మృదంగ తాళము'. ఈ కీర్తన రూపక తాళంలో సమకూర్చ బడింది.

శ్రీ రంజని రాగం 22 మేళకర్త అయిన ఖరహరప్రియ రాగ జన్యం. ఇది ఒకపంచమ వర్జ్య రాగం.

కీర్తన పల్లవి:

'సొగసుగా మృదంగ తాళము జత గూర్చి నిను

సొక్క జేయు ధీరుడెవ్వడో , ఆ ధీరు డెవ్వడో'

అను పల్లవి:

'నిగమ శిరోర్థము గలిగిన నిజ వాక్కులతో

స్వర శుద్ధముతో' ||సొగసుగా||

చరణం:

' యతి విశ్రమ సద్భక్తి నిరతి ద్రాక్షారస

నవరస యుత కృతిచే భజియించే

యుక్తి త్యాగరాజు తరమా శ్రీ రామా'||సొగసుగా||

ఇక్కడ సొగసుగా మృదంగ తాళము అనటంలో తాళంయొక్క విశిష్టత మరియు చక్కని రాగ భావయుక్త మయిన జ్ఞానంతో కూడిన సంగీతం యొక్క విశిష్టతను తెలియ చెప్పారు త్యాగరాజ స్వామి. ఇంతే కాక 'స్వర రాగ సుధా రస యుత ' కీర్తనలలోని చరణంలో కూడా తాళ గతుల యొక్క విశిష్టత తెలియ చెప్పారు త్యాగరాజ స్వామి. అది ఈ క్రింది విధంగా సాగుతుంది.

"మద్దెల తాళ గతుల తెలియకనే మర్దించుట సుఖమా

శుద్ధ మనసు లేక పూజ జేయుట సూకర వృత్తిరా ఓ మనసా"||స్వర||

సరి అయిన స్వర రాగ తాళ జ్ఞానము లేక సంగీతము గురించిన సదవగాహన లేక సంచరించుట సూకర(పంది) వృత్తితో సమానమన త్యాగరాజ స్వామి అభిప్రాయము. కనుక పెద్దలు ఉదహరించిన ఇటువంటి మన సంగీత కళలోని విశిష్ట ఉపయోగాలను అందరూ అర్థం చేసుకుని ఆనందిస్తారని ఆశిస్తూ వచ్చే సంచికలో కలుసుకుందాం.

శ్రీ టి. ఎం. కృష్ణన్ ఆలపించిన 'సొగసుగా మృదంగతాళం' కీర్తన ఈ లింక్ ద్వారా విని ఆనందించండి.

https://www.youtube.com/watch?v=py4Fm6Z9558

❖❖❖❖❖

# సినారె గుర్తొస్తున్నారు

కళాబ్రహ్మ, సేవామహాత్మ, శిరోమణి
**డా॥ వంశీ రామరాజు**
హైదరాబాదు



వంశీ-వేగేశ్న నిర్వహిస్తున్న పేద, అనాథ, దివ్యాంగ చిన్నారుల సంక్షేమం, వారి చదువు, వసతి, శస్త్రచికిత్సలు, కృత్రిమ అవయవాల నిమిత్తం విరాళాల సేకరణ కోసం ప్రతి సంవత్సరంలాగే 2017 జూన్ నెలలో అమెరికా వెళ్ళాను. వెళ్ళిన సరిగ్గా వారంరోజులకే అంటే జూన్ 12న డా॥ సినారె గారి నిర్యాణవార్త నాకు శరాఘాతమైంది. పీడకల అనుకున్నాను. చాలా సేపటి వరకు మనిషిని కాలేకపోయాను. తేరుకున్నాక వాస్తవాన్ని అంగీకరించి ఆలోచిస్తున్న కొద్దీ 1972 నుంచి డా॥ సినారెగారితో నా సాన్నిహిత్యం ఊటలాగా జ్ఞాపకాల పరంపరలు.

29-7-2016న డా॥ సినారెగారి 'నారణం మరణంపైనే' కవితా సంకలనాన్ని మహారాష్ట్ర గవర్నర్ శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావుగారు ఆవిష్కరించడం జరిగింది. ఆ పుస్తకం ప్రచురణలో ఉన్న సమయంలో నేను, డా॥ తెన్నేటి







సుధ తెలంగాణ సారస్వత పరిషత్తులో వారిని కలవడానికి వెళ్ళాము. గోవిందరాజు రామకృష్ణారావుగారు, చెన్నయ్యగారు కూడా ఉన్నారు. మొదట ఆ సంకలనానికి ఆయన ఎంచుకున్న పేరు 'నారణం మరణంతోనే'. చర్చసాగింది, చర్చ తరువాత- దీన్ని వారు 'నారణం మరణంపైనే' అని నిర్ధారించారు. అదే ఆయన జీవించి ఉండగా ఆవిష్కరించిన చివరి పుస్తకం. 2017 జులై 29న ఆవిష్కరించవలసిన పుస్తకానికి కవితలు సిద్ధమయినై, కానీ సంకలనానికి శీర్షిక ఎంపిక చేయలేదు. వారు వ్రాసిన కవిత 'కలం అలిగింది' వారి చివరి పుస్తకం పేరు అయింది. మహా కవి చివరగా వ్రాసిన పుస్తకం 'కలం అలిగింది'. 'కలం అలిగింది' కంటే ముందు వ్రాసిన పుస్తకం 'నారణం మరణంపైనే'. ఇదంతా ఆలోచిస్తుంటే సినారె భవిష్యత్తు దర్శనం చేశారు అనిపిస్తుంది. శ్రీ ఎం. వెంకయ్య నాయుడుగారు 29-7-2017న 'కలం అలిగింది' ఆవిష్కరించారు. ఆ సభలో శ్రీ కె.టి.ఆర్.గారు కూడా పాల్గొన్నారు. డా॥ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌గారు మొదటి ప్రతిని స్వీకరించారు. వారి హఠాన్మరణానికి కేవలం సాహితీ జగత్తేకాక యావద్దేశం జ్ఞానపీఠాన్ని అధిష్ఠించిన మహాకవికి కన్నీటి నివాళి అర్పించడం, తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ లాంఛనాలతో ఘననివాళి అర్పించడం అంతా ఒక కలలాగా జరిగిపోయినై.

అయినా సినారెగారు మనతోనే ఉన్నట్లు కార్యక్రమాలకు వస్తున్నట్లే ఉంటుంది. తన మధుర స్వరంతో ప్రసంగిస్తున్నట్లే ఉంటుంది. ఆయన క్రమశిక్షణ, సమయపాలన ప్రతినిమిషం మార్గనిర్దేశనం చేస్తూనే ఉంటాయి. ఏ రంగంలోని వ్యక్తుల గురించైనా అంటే రాజకీయ రంగామేగానీ, చలనచిత్ర రంగమేగానీ, సాహితీ లోకమేకానీ, కళా రంగమేకానీ గతించిన వారి గురించి, ఉన్నవారి గురించి మాట్లాడగల వ్యక్తి సినారెగారొక్కరె.



సి. నారాయణరెడ్డి గారి గజల్, సాలూరి సాలూరి రాజేశ్వరరావు గారి స్వరబాణితో స్వయంగా సి నారాయణరెడ్డి గారే ఆలపించారు. ఈ లింక్ ద్వారా విని ఆనందించండి.

https://www.youtube.com/watch?v=KZKX-D3B_Wk



నటభూషణ శోభన్‌బాబుగారు, డా॥ సి. నారాయణరెడ్డిగారు 1972 సెప్టెంబరు 14న జ్యోతి ప్రకాశనం చేసి రవీంద్రభారతిలో ప్రారంభించిన సంస్థ వంశీ ఆర్ట్ థియేటర్స్ ఆ మహనీయుని చలువవల్ల, ఆయన ఆశీస్సులవల్ల మహావృక్షమైంది. 45 సంవత్సరాల కాలంవారితో అనూహ్యంగా గడిచిపోయింది. ఆత్మీయత పెనవేసుకుంది. వంశీ పుట్టుకనెరిగిన మేనమామగా మేమెంత గర్వంగా చెప్పుకున్నామో సినారెగారు అంతప్రేమగా చెప్పుకోవడం మా అదృష్టం. డా॥ సినారెగారు లేని కార్యక్రమం వంశీలో లేదు.

డా॥ సి. నారాయణరెడ్డిగారు ఎంతటి గొప్ప కవో, అంతకంటే గొప్ప మానవతామూర్తి. కుంట్లూరు ప్రాంతంలో నేను నిర్వహిస్తున్న వేగేశ్న దివ్యాంగుల ఆశ్రమానికి సినారెగారు తాను ఎం.పి.గా ఉన్నప్పుడు ఎం.పి.లాడ్స్ నుంచి 42 లక్షల రూపాయలతో ఆశ్రమాన్ని నిర్మింపచేశారు. ఆ ఆశ్రమంలో ఎంతోమంది దివ్యాంగ బాలబాలికలు సేదదీరుతూ విద్యనభ్యసిస్తున్నారంటే అదంతా సినారెగారి చలువ.

డా॥ టి. సుబ్బరామిరెడ్డి అధ్యక్షతన అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్యగారు ముఖ్యఅతిథిగా డా॥ సినారెగారి 50వ జన్మదినోత్సవ కార్యక్రమాన్ని వంశీ నిర్వహించింది. మాన్యులు అంజయ్యగారు ఆ వేదిక మీద సినారెగారిని అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఆరోజు సినారెగారు తనకు ఆచార్య పదవి అంటే ఇష్టమనీ, యువతకు విద్యాబోధన చేయడంలో తనకెంతో ఆనందం ఉందనీ సినారె గారనడం నాకు బాగా జ్ఞాపకం. అయితే అప్పటి న్యాయ శాఖామాత్యులు అయ్యపు రెడ్డిగారు తదితరులు తెలుగు భాష వాడుక భాషగా, ప్రామాణికంగా నిలబడాలంటే అధికార భాషా సంఘం అధ్యక్షులుగా సినారెగారిని ఉండాలని కోరడం ఇవన్నీ వంశీ సంస్థ నిర్వహించిన వారి జన్మదినోత్సవ కార్యక్రమంలో జరిగిన విశేషాలు.

మనం కవిత్రయాన్ని చూడలేదు, బమ్మెర పోతనసూ, శ్రీనాథుణ్నీ చూడలేదు. నాదృష్టిలో అలాంటి మహాకవులందరూ కలిస్తే మన సినారె. సినారె గారిలో ఆ కవులందరూ కొలువుతీరి ఉన్నారు. సినారెగారి సమకాలీనులమని చెప్పుకోవడమే మనకెంతో గర్వకారణం. నాకు ఆయనతో పరిచయం ఉందనీ, వారితో కలిసి మాట్లాడాననీ, ఆయన వంశీ కార్యక్రమాలకు వచ్చి ఆశీర్వదించారంటే ఎంతటి అదృష్టమో!

డా॥ సి.నారాయణరెడ్డిగారు సినిమా పాటలు, లలితగీతాలు ఎన్నెన్నో రచించారు. అన్నీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయినవే. సినారెగారు రచించిన పాటల్లో అధికశాతం ఘంటసాలగారు పాడారు. సినారెగారు రచించి గానంచేసిన 'కర్పూర వసంతరాయలు' అజరామరమైన అద్భుత రచన.

2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత 2014 జులై 29వ తేదీన రవీంద్రభారతిలో డా॥ సి.





నారాయణరెడ్డిగారి జన్మదినోత్సవంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుగారు ముఖ్యఅతిథిగా విచ్చేసి డా॥ సినారెగారి నూతన కవితాసంపుటి 'నింగికెగిరిన చెట్లు' ఆవిష్కరి.చారు. డా॥ కె.వి. రమణ అధ్యక్షత వహించారు. వంశీ సంస్థ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కె.సి.ఆర్.గారు గ్రంథాన్ని ఆవిష్కరంచిన అనంతరం ఇచ్చిన సందేశాన్ని ఇక్కడ యథాతథంగా పొందుపరుస్తున్నాను.

## కె.సి.ఆర్.గారి ప్రసంగంలో కొన్ని భాగాలు...

"చాలా చాలా సంతోషంగా ఉంది. ఇది ఒక అరుదైనటువంటి అవకాశం. ఎందుకంటే నారాయణరెడ్డిగారు నాకు గురుతుల్యులు. నేను ఎక్కడో సిద్ధిపేటలో డిగ్రీ చదువుకునే రోజుల్లో సిద్ధిపేట డిగ్రీ కళాశాల లిటరరీ సెక్రటరీగా ఉండేవాణ్ణి. ఆ సందర్భంగా నారాయణరెడ్డిగారిని నేను హైదరాబాదు వరకు వచ్చి 'సార్! మీరు రావాలి అని అడిగారు. చాలా ప్రశ్నలడిగారు. సమాధానం కూడా చెప్పాం. కొన్ని కొంటెవి అడుగుతారు - అని చెబుతున్నా. అయినా మొత్తానికి వారు వచ్చేలాచేసి తీసుకెళ్ళాం. శబ్దశాసనుడు అది చాలా చక్కగా సరిపోయింది. వారు నోరు విప్పితేనే ఒక రకమైనటువంటి పదాలు, ఆ పదాలు నాట్యమాడే పద్ధతి, అశువుగా చాలాగొప్పగా చెప్పేటటువంటి పద్ధతి,



సింపుల్‌గా మైక్ తీసుకుని 'మా ఊరు హనుమాజీపేటకు బాట సిద్ధిపేట' అన్నారు. దాంతో సభ అంతా స్పెల్‌బౌండ్ అయిపోయింది. వారి యొక్కగొప్పతనం అది. విద్యార్థిగా ఉండేరోజుల్లో దుబ్బాకుల హైస్కూల్లో 'మీరు కోరిన పాటలు' అని ఆలిండియా రేడియోలో వచ్చేవి. ఇప్పుడంతా టి.వి.మయం అయిపోయింది. ఆ రోజుల్లో రచన సినారె అనే మాట వినకుండా మీరు కోరిన పాటలకు ఆస్కారమే లేదు. అంతగొప్ప కవివారు. ఆదరణ సంపాదించుకున్న కవివారు. ఆదరణ సంపాదించుకోవడంలో కూడా అద్భుతమైన సాహసం ఉన్నటువంటి వ్యక్తి. ఎన్.టి. రామారావుగారు వారిలో ఉన్న విద్వత్తు గుర్తించి ఒక అవకాశం ఇద్దాం బాగా రాయగలుగుతారేమో అనేటువంటి విశ్వాసంతో పిలిచి, 'మీరు ఒక పాట రాయండి నా సినిమాకు' అని చెప్తే 'ఒక పాట నేను రాయను' అని నిరాకరించారు. అంత సాహసం ఎందుకంటే ఎన్.టి. రామారావు అప్పటికే చాలా పెద్ద పర్సనాలిటీ. 'నేను రాయనండీ! ఎందుకంటే ఒక సినిమాకు మొత్తంగా రాస్తేతప్ప మా సత్తా తెలియదుకదా!' అని మాట్లాడిన వ్యక్తి... గులేబకావళి కథ సినిమాకు మొత్తం పాటలు రాసిన వ్యక్తి ఇక అక్కడి నుంచి వారికి ఎదురులేదు. వెనుకకు తిరిగి చూడలేదు. గులేబకావళికథ సినిమాలో నన్ను దోచుకుందువటే వన్నెల దొరసానీ అన్నా, ఒసేయ్ రాములమ్మ లాంటి పాటలు రాసినా అన్ని కాలాలలోకి సరిపోయేటటువంటి కవిత్వాన్ని రాసి ప్రజలకందించడం అది








నారాయణరెడ్డిగారికే చెల్లింది. సినీ గీతాలే కాదు వారికి వచ్చినటువంటి డాక్టరేట్, సత్కారాలు, పురస్కారాలు, బహుశా ఇక్కడ ఏ కవికీ వచ్చి ఉండవు అని నేను అనుకుంటున్నాను.

ఒక యూనివర్సిటీ డాక్టరేట్‌కాదు, ఒక సత్కారం కాదు రాష్ట్ర సాహిత్య అకాడమి మొదల్కొని కేంద్ర సాహిత్య అకాడమి వరకు, జ్ఞానపీఠ్ వరకు, పద్మభూషణ్ వరకు దేశవిదేశాలలో వారు రాసినటువంటి అనేక పుస్తకాలు, అనేక భాషల్లోకి తర్జుమా కావడం ఇదంతా ఆయన గొప్పతనం. వారు బహుముఖంగా కవిత్వం రాస్తారు. ఏక ముఖంగా రాసే కవికాదు. ఒక సందర్భం నాకు చాలా బాగా గుర్తుంది. సిద్ధిపేట కళాశాలలో మాకు మంచి గురువులుండేవారు. వారందరూ కూడా ప్రతి శనివారం ఉపన్యాస పోటీ, వ్యాసరచన పోటీ కూడా పెట్టేవారు. నాకు కొంచెం సాహిత్యం చదువుకునే అలవాటుంది కాబట్టి ప్రతిసారీ ప్రైజ్ నాకే వచ్చేది. దాంతో చాలామంది అసూయ పడేవారు. అసూయ పడటమేకాదు మా గురువులమీద దండయాత్ర చేసేవారు. మీరు చంద్రశేఖరరావు పక్షపాతంగా ఉన్నారు. ఒక్కసారైనా మాకెందుకు రాదు అనుకునేవాళ్ళు.

గంగారెడ్డిగారని ప్రిన్సిపాల్ ఉండేవారు. ఆ రోజు పోటీకి వెళ్ళడానికి నాకు ఆలస్యమైంది. శీర్షిక అప్పుడే ఇస్తారు. ముందే చెప్పరు. ఇచ్చిన శీర్షిక మీద రాయాలి. వన్ అవర్ టైములో హాఫెన్‌అవర్ అయిపోయింది. ఇంకా అరగంట ఉంది. నా మిత్రులందరూ నాతో పోటీ పడేవాళ్ళు - వాళ్ళు అనుకున్నరు. ఈ రోజు గ్యారంటీగా వాడోడిపోతాడని. అదృష్టమేంటంటే నేను అంతకు నాలుగు రోజులు ముందే హైదరాబాదు వచ్చివెళ్ళాను. కొన్ని





పుస్తకాలు సిద్ధిపేటలో దొరికేవికాదు. విశాలాంధ్ర బుక్ హౌస్‌కి వెళ్తే ఓ పది పుస్తకాలు కొనుక్కుపోవడం అప్పుడు అలవాటు. ఆ రోజుల్లో నారాయణరెడ్డిగారు 'మందార మకరందం' అని రాసినారు. అది ఎందుకో నాకు బాగా ఇష్టమైంది. ఒకటి రెండుసార్లు, మూడుసార్లు చదివిన... నాకు ఇచ్చిన టాపిక్ 'నాకు నచ్చిన ఒక గ్రంథం' దాని మీద రాయాలా అనుకున్న. గురువుగారు గుర్తుకొచ్చిండ్రు.... ఒకసారి మననం చేసుకుని రాసిన.... నాకే బహుమతి వచ్చింది.....' అంటూ సినారెగారి మీద తమ అపారమైన అభిమానాన్ని వంశీ వేదిక మీద వెల్లడించారు కె.సి.ఆర్.గారు. కె.సి.ఆర్.గారి ప్రసంగంలోని కొంత భాగాన్ని పైన పేర్కొనడం జరిగింది.







### కె.సి.ఆర్.గారి ఉపన్యాసానంతరం సినారెగారి మాటలివి.

ఒక సంవత్సరం పాటు నేను రచించిన కవితలు, సంస్పదనలు వీటి సంకలనం 'నింగికెగిరిన చెట్టు' పేరుతో వచ్చింది. ఈ పుస్తక రూపంలో రావడానికి స్వచ్ఛందంగా ఆర్థికదోహదంచేసిన డా॥ ఆళ్ళ శ్రీనివాసరెడ్డిగారిని (అమెరికా) ముందుగా అభినందించాలి. అలాగే ప్రతి సంవత్సరం అమెరికా నుంచి వచ్చి నా పాటలతో సంగీత విభావరిని సమర్పిస్తున్న శారద ఆకునూరిని ప్రశంసించాలి. నా 50వ పుట్టిన రోజునుంచి ప్రతి సంవత్సరం జూలై 29న నా పుట్టిన రోజును జరుపుతున్న వంశీ రామరాజును అభినందించాలి. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ నా పాటను మాండలిక భాషలో రాసిన పాట అన్నారు. ఒక పద్మశాలి యువకుడి తల్లి ఇప్పుడు ముంబయి - అప్పుడు బొంబాయి వెళ్ళాడు. ఆ యువకుడి తల్లి ఆవేదన. ఆ పుస్తకం పేరు 'మా ఊరు మాట్లాడింది'. అందులో ఒక్కొక్క వృత్తికి సంబంధించిన ఒక్కో గీతం రాశాను. ఇది నేను చెప్పవలసిన సందర్భం కాదు కానీ మీరు అన్నారు కాబట్టి ఆ తల్లి మాటలు చెప్తా....

పొట్ట సేతబట్టుకొనీ
బొంబాయికి యెల్లిపాయె
ఎట్ల వున్నడో! కొడుకు
ఏమి తిన్నడో!
కాల్జేతులు సల్లగుంటె







కదురూమొగ్గం వుంటే
బతుకవచ్చు బిడ్డా అని
బతిమాలిన యినకపాయె!
ఊరుగాని ఊరటా
దారిగాని దారటా
బాస తెలియనోళ్లకు ఆ
పట్నం ఒక అడివట!
మూడొద్దుల కొక్కసారి
కోడికూర లేకుంటే
కంచమిసిరి కొట్టే నా
కన్నతండ్రి ఏమితినెనో?
ఇంతపెద్ద యిల్లున్నా
ఇసుగుకునే యెర్రినాన్న
కోల్లగోడసొంటి మురికి
కొంపలోన ఎట్లుండెనో?
ఏమి కొడుకు ఏమి కొడుకు
ఇగురమున్న చేతివాడుపు.
వానినేతముందు గిర్ని
బట్టలైన దిగదుడుపు!
కొత్తలు పంపిస్తననీ
కొడుకు కారటేసెగాని
పానానికి సుకంలేంది
పైసలల్ల ఏముంది?

నిజానికి ఈ సందర్భంలో ఇది నేను పాడకూడదు కానీ నన్ను పలికించిన దోషం చంద్రశేఖర రావుగారిది.

నాగ్రంథం గురించి నేను చెప్పుకోవడం ఆత్మస్తుతి అవుతుంది. నేను ఒక్క వాక్యం మాత్రం చెప్తాను. ఏమండీ! మీకు ఏది చాలా ఇష్టం అంటే వాక్కు నాకు చాలాఇష్టం. వాక్కు మౌఖికంగా ఉండొచ్చు లిఖిత పూర్వకంగా ఉండొచ్చు. లిఖిత పూర్వకంగా ఉన్న నా వాక్కు కవితాత్మకంగా ఈ గ్రంథంలో రూపొందాయి. కాబట్టి నేను

మాటకు దణ్ణంపెడతా
పాటకు దణ్ణంపెడతా
మాటను, పాటను నమ్మిన
మనిషికి దణ్ణంపెడతా



పురుషోత్తముడనే శబ్దంవింటాం - పురుషోత్తముడంటే దేవుడు, విష్ణువని, అసలు పురుషోత్తముడు పురుషోత్తముడు, ఏ పురుషుడైనా ఉత్తముడైతే అతనిని దైవతుల్యంగా చూసే మనస్తత్వం నాది - మీ ఇష్టదైవం ఏది అని నన్ను ప్రశ్నిస్తుంటారు - నా ఇష్టదైవం వాక్కు - శబ్దమన్న మాట. 1952 ప్రాంతంలో రాసిన 'నవ్వని పువ్వు' గేయనాటికల సంపుటి మొదల్కొని 'నింగికెగిరిన చెట్లు' వరకు ఆ శబ్దమే నన్ను నడిపిస్తున్నది. నన్ను నడిపిస్తున్న, నన్ను పలికిస్తున్న ఆ శబ్దానికి నా కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుకుంటున్నాను? అని ముగించారు.

డా॥ సి. నారాయణరెడ్డిగారితో సుదీర్ఘ అనుబంధంలో లెక్కలేనన్ని జ్ఞాపకాలు. అందులో కొన్ని మాత్రమే ఇవి. వంశీ పుట్టుకనెరిగిన మా మేనమామగా ప్రతిక్షణంవారు నా తలపుల్లో జీవించే ఉంటారు. ప్రతి సంవత్సరం జూలై 29న నిర్వహించే ఆయన జన్మదినోత్సవం ఇప్పుడు జయంతిగా మారిపోయింది. 2019 నుంచి వంశీ సంస్థ వారి జయంతిని తిథులప్రకారం వారు పుట్టిన గురుపౌర్ణమి రోజున అంటే ఈసారి 16-7-2019న రవీంద్ర భారతిలో జరుపనున్నది. వారి పేర మొట్టమొదటి సారిగా స్వర్ణకంకణాన్ని స్థాపించి ప్రముఖ కవి, పద్మశ్రీ పురస్కార గ్రహీత సిరివెన్నెల సీతారామశాస్త్రిగారికి బహూకరించనున్నాము. కొన్ని సంవత్సరాలుగా సినారె గ్రంథాల ముద్రణకు సహకరిస్తున్న డా॥ ఆళ్ళ శ్రీనివాస్‌రెడ్డిగారు ఈ సంవత్సరం నుంచి ఈ స్వర్ణకంకణాన్ని ప్రవేశపెట్టారు.



డా॥ వంగూరి చిట్టెన్ రాజుగారు హైదరాబాదులో నిర్వహిస్తున్న 'వెలవెలా తెలుగు వెన్నెల' కార్యక్రమానికి ఆ పేరు పెట్టింది వారే. వంశీ అధ్యక్షులు డా॥ తెన్నేటి సుధను, ప్రధాన కార్యదర్శి శైలజ సుంకరపల్లినివారు అభినందిస్తూనే ఉండేవారు. సినారెగారి కుటుంబ సభ్యులకు వంశీ సంస్థ అంటే ఎంతో అభిమానం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నేను వారితో మిమ్ములను ఆస్థానకవి పదవితో గౌరవిస్తారేమో అన్నాను. సినారెగారు నా మాటకు సమాధానంగా "నేను విశ్వకవి"ని అన్నారు.

❖❖❖❖❖

# ఫాస్ట్ ఫుడ్ దండకం

**శ్రీమతి విజయ చావలి, సిడ్నీ**

సాపాటు లేకున్న ఏపాటి డబ్బున్న

ఏవూరిలో గాని ఏ వీధి లో గాని గల్లీల

కూడల్లో పల్లెల్ల పాకల్లో అద్దింటి

మిద్దెల్లో పెద్దిళ్ళ రద్దిలో బస్టాండు

సెంటర్లో పార్కింగ్ షెల్టర్లో డ్రైనేజీ

గుంతల్లో ఫుట్ పాత్ గట్టుల్లో

సిన్మాల షాపుల్లొ నిర్మాణదారుల్లొ

అద్దాల బండందు వ్యర్థాలలో దుమ్ము

ధూళిన్ ప్రసారించు రోడ్డుల్లో

నీ రూపు దర్శించి ఆకర్షణన్ చెంది ఆత్రాన గ్రహించి

ఆనోట పెట్టంగ నే తృప్తి కల్గున్ కదే తల్లి!

ఏ జాము ఏ పొద్దు ఏ వేళ పార్టీల యందున్న

మీటింగులందున్న పిజ్జాలు,బర్గర్లు,మఫ్ఫిన్లు

నానా విధంబులై ఫాస్ట్ ఫుడ్ గ పేరొంది

ఏప్రాంత ఏదేశ వాసులై ఎవ్వారినిన్ గాని

వొకేగ మెప్పించు, నప్పించు, రప్పించు, వొప్పించు

ఫాస్ట్ ఫుడ్ ల తల్లీ నమస్తే నమస్తే నమః!

తొల్దొల్త చల్దన్న ముల్ చక్కగా నారగించేరు.

మాగాయ,గోంగూర పచ్చళ్లు నంచేరు అంతాను,

యేచీకు ,యేచింత, యేప్రశ్న లేకుండ

యేదిక్కు, యేమొక్కు ,యేచిక్కు రాకుండ

కష్టాలు, నష్టాలు కాకుండ

సంతృప్తి యే గాక ఆరోగ్యమున్ పెంచి

ఆదాలు చేసేటి యిల్లాలు ఆప్యాయతల్ పంచి

ఆనంద సమ్మోహిగా తోచె యీ వింత యేనాటి దోయమ్మ!

పొద్దున్న లేవంగ యిల్లాలు యీనాడు బ్రేక్ ఫాస్ట్ కు

కూచుండి ,నిల్చుండి హోరెత్తి,ఠారెత్తి

నానా రకాల వైరీటీలు సేయుంగదే లేక

క్యూ లోని ఫాస్ట్ ఫుడ్ ల సెంటర్ ను చేరున్ గాతల్లి!

ఇడ్లీలు పోయేను దోశెల్లు వచ్చేను.

బజ్జీలు బోండాలు పానీల పూరీలు

కాగేటి నూనెల్ల వేయించు, తీయించు మిర్చీల బజ్జీలు

దుంపల్ల చిప్స్ ఛాట్ మసాలాలు జంక్ ఫుడ్ గ తెల్పేటి

ఫాస్ట్ ఫుడ్ లు ఆత్రంగ

జుర్రేరు,నాకేరు, తిన్నారు నించుంటు, వంగుంటు

ఫాస్టంటు ఫాస్ట్ ఫుడ్ ల పేరల్లె గా కాదె

ఫాస్ట్ ఫుడ్ ల వాడేటి ఆయిల్ ల ఆత్రంగ తిన్నంత

యంతంత బీపి షుగర్ కొవ్వు పెంచేరు.

డాక్టర్ల బిల్లింక హెచ్చేను!

వొత్తిడ్లు తగ్గాల, కొవ్వింక పోవాల నంటూను

జిం  కెళ్ళి వస్తారు. యోగాలు చేస్తారు.

ఆరోగ్య భంగాలు మారేటి టేస్టుల్లు

సంతృప్తి కాకుండ ప్రేమానురాగాలు

గుర్తింపు లేకుండ ఫాస్ట్ జీవనంటేను

యీనాడు యేరీతి,యేతీరు మారున్ గదో తల్లి!

కారుణ్యమున్ చూపవే తల్లి నీకున్ నమస్తే నమస్తే నమః

❖❖❖❖❖

పూరీ జగన్నాథ్ రథ యాత్ర

పూరీ జగన్నాథ్ ఆలయంలో అతి ముఖ్యమైంది ఇదే. పూరీ రథ యాత్ర. ఈ రథ యాత్రలో రెండు రథాలు ఉంటాయి. శ్రీమందిరం, గుండిజా ఆలయానికి మధ్యలో ప్రవహిస్తున్న నదిని దాటి వెళ్లాలి. అందుకే రెండు రథాలను ఉపయోగిస్తారు. మొదటి రథం నది ఇవతలి ఒడ్డు వరకు తీసుకెళ్తుంది. అక్కడ మూడు చెక్క పడవల్లో దేవతలు నది దాటుతారు. అక్కడి నుంచి మరో రథంలో దేవుళ్లను గుండిజా ఆలయానికి తీసుకెళతారు.

❖❖❖❖❖

## నాకు నచ్చిన కథలు

**శ్రీమతి విజయ చావలి, సిడ్నీ**



అమరావతి కథలు. వీటిని సత్యం శంకరమంచి గారు 1975-77 మధ్య వ్రాసేరు. ఇవి ఆంధ్రజ్యోతి దినపత్రిక లో ప్రచురితమయ్యేయి. వీటి కి 1979 లో ఆంధ్ర సాహిత్య అకాడెమి ఎవార్డ్ వచ్చింది.

ఈ పుస్తకం 101 కథల సంపుటి. ఈ కథల ని నవోదయ పబ్లిషర్స్ పుస్తకం గా అచ్చు వేసేరు. దీనికి బాపు గారు గీసిన ముఖ చిత్రం ప్రత్యేక ఆకర్షణ. బాపు గారి బొమ్మలు అన్ని కథలని కూడా అలరిస్తాయి. ముళ్ళపూడి వెంకట రమణ గారి ముందు మాట చక్కని వివరణ. ఈ పుస్తకం చాలా ప్రచురణలకు నోచుకుంది.

ఈ కథలు ర ష్యన్ రచయిత ఎంటన్ చెకొవియన్ కథల రీతిని పోలి వుంటాయి. ఈ కథలని చదివినప్పుడు గుండె బరువెక్కుతుంది. ఈ కథలు దైనందిన జీవితంలో సహజ వాతావరణం లో అమరావతి పరిసరాల్లో మనుషుల మధ్య జరిగిన ఘటనలకి కల్పిత కథలు. తేట తెలుగులో సరళమైన భాషలో గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబిస్తూ ప్రజల వేష భాషలు,ఆచార వ్యవహారాలు,కష్ట సుఖాలు, జీవన విధానం విపులంగా వుంటాయి. ప్రఖ్యాత దర్శకుడు శ్యాం బెనెగళ్ ఈ కథలని టి వి సిరియల్ 'అమరావతి కి కథాయేన్' పేరిట వచ్చేయి.
ఈ కథలని మీరు కూడ చదివి ఆనందిస్తారు కదూ! ఈ కథల పరిచయం యిటీవల వాహిని నిర్వహించిన సాహితి సదస్సులో పంచుకోవడం జరిగింది .

❖❖❖❖❖

# హార్ట్ టచింగ్.....పంచ్ ఏది?

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి, హైదరాబాద్

ఇద్దరు రచయితలు, వెంకట్రావు, సుబ్బారావు ఎదురుపడ్డారు. కలిసి మాట్లాడుకుంటున్నారు.

వెంకట్రావు: ' ఏమోయ్, సుబ్బారావ్! నేను కథలు చలా బాగా రాస్తానని అందరూ తెగ మెచ్చుకుంటారు. కాని నీ కథలే ఎక్కువ పడుతున్నాయేమిటి?'

సుబ్బారావు: ' నేను సంపాదకులు చెప్పినట్టు తు.చ. తప్పకుండా రాస్తాను.'

వెంకట్రావు: ' అంటే సంపాదకులే కథ చెప్పి నీ చేత రాయిస్తారా ఏమిటి?'

సుబ్బారావు: ' ఛి, ఛీ, అదేంకాదు. హార్ట్ టచింగ్ తో, పంచ్ పెట్టి రాయమంటారు. అందుకే అన్నీ పడుతున్నాయి.'

వెంకట్రావు: ' అంటే ప్రతి కథా అలా ఎలా కుదురుతుందయ్యా? కష్టం కదా?'

సుబ్బారావు: ' ఈ మాటే నేను సంపాదకులతో అంటే, మనసుంటే మార్గముంటుంది అన్నారు. అప్పుడు మనసు పెట్టి ఆలోచిస్తే అదేదో జ్ఞానోదయం లాగ మార్గోదయం కలిగింది.'

వెంకట్రావు: ' బాబ్బాబు, ఆ మార్గోదయమేమిటో నాకూ చెబుదూ.'

సుబ్బారావు: ' కథ తీసికెళ్ళి నిద్రపోతున్న సంపాదకుని హార్టు మీద పెడతాను. హార్టుకి టచ్ కాగానే నిద్రలోంచి లేచి, కథ పేజీ మడతల్లో వున్నది చూసి, చాల్లే అనుకుని సంతృప్తి చెందుతారు. తరవాత పంచి పెడతాను. వారు కట్టుకునే పంచెలన్నీ నేనిచ్చినవే. ఇహ, పోటీ కథలకైతే ఘనంగా హార్ట్ టచ్ చేసి, పట్టుపంచెతో సత్కరిస్తాను. అందుకే మొదటి బహుమతి నాకే వస్తుంది.'

చాలీ చాలని, బొటాబొటీగా వచ్చే జీతంతో సంసారాన్ని నడుపుతున్న వెంకట్రావు తను రాసే కథలన్నా వేణ్ణీళ్ళకి చన్నీళ్ళు తోడవుతాయనుకుని, తన బుద్ధిబలంతో ప్రొఫెషనల్ రైటర్ అవుదామనుకున్న వెంకట్రావు, తన కథలకి హార్ట్ టచింగ్, పంచ్ లు పెట్టే తాహతు తనకు లేదని నిరాశగా వేదాంత ధోరణిలో ఓ వెర్రినవ్వోటి నవ్వుకున్నాడు.

పాపం, ఇంట గెలిచినా రచ్చ గెలవలేని ఆ గొప్ప రచయిత!!

❖❖❖❖❖

# గుండె గోస

శ్రీ మల్లికేశ్వర రావు కొంచాడ, మెల్బోర్న్

‘ఒలమ్మా! టివీ లోన ఏటో అయిపోతంది’ లచ్చిగాడు అమ్మని పిలిచాడు.
అమ్మ పెరట్లో పనిలో ఉండి వినిపించుకోలేదు.

తాత గుమ్మంలో నిలబడి ఉన్నాడు. మనవడ్ని బడికి తీసుకెళ్ళడానికి సిద్ధంగా బయట ఊత కర్ర పట్టుకొని లచ్చిగాడు ఎప్పుడు బయటికి వస్తాడా అని ఎదురు చూస్తున్నాడు. తాత దగ్గరకెళ్ళి చెయ్యి పట్టుకొని

‘తాతా! తాతా! ఒపాలిట్రా”
“ఏటిరా! నీవు ఇస్కోలికి ఎల్లవా ఏటి? ఇంత పెందిలే టివీ ఊసు నీకెందుకురా?”
‘ఒక్కపాలిట్రా తాతా! టివి లోనా… ఏటో సూపిస్తన్నారు. అయ్య అందులో ఉన్నాడేటో!”

ఇద్దరూ టివి దగ్గరకొచ్చారు.

వార్తల్లో కాశ్మీర్ లోని పుల్వామాలో సైనుకులపై ముష్కరుల దాడి. 39 మంది జవానుల దుర్మరణం.
తాతకి పరిస్థితి అర్ధమయ్యింది.

స్వగతంలో ‘ముప్పై తొమ్మండుగురా!’ కొడుకు అందులో ఉండుంటే! ఈ ఆలోచన రావడమే తడవ…

కంటిలో నీరు ఆగటంలేదు. పెదవులు బిగబట్టి మాటలు పెగలడం లేదు. లచ్చిగాడికి ఏం చెప్పాలో తెలియడం లేదు. కోడలు ఇంటి పెరట ఏదో పనిలో మునిగి ఉంది. పిలవాలా!.. ఇప్పుడే ఎందుకు? చెబితే తన స్పందన ఎలా ఉంటుందో? అప్పుడే ఎన్నో ఆలోచనలు.

కాళ్ళ క్రింద భూమి కదిలిపోతున్నట్లుంది. కుప్ప కూలిపోయాడు పాపం.
లచ్చిగాడికి ఏమీ బోదపడలేదు. అవ్వ ఇంట్లో లేదు. అమ్మ దగ్గరకెళ్ళాడు.

‘ఏటిరా! ఇస్కోలుకి పోనావనుకుంటే ఈడే సచ్చినావా? గుంటడకనా, ఒక్కటేస్తే’ చీపురుకట్ట పట్టుకొని లచ్చిగాడికి మందలించింది.
‘టివిలోనా …’ ఏదో చెప్పబోయాడు.
‘ఇంత పెందిల టివి నీకేలరా! ఇంత పకాలి తినేసి ఇస్కోలుకి ఎల్లకుండా! ’
‘అదికాదే అమ్మ. ఒపాలిట్రా! టివి సూసి తాత గపుక్కున కూకుండి పోనాడు’
‘ఓలమ్మ! ఓలమ్మ! తాతకేటైనాది?’ ఇంట్లోకి పరిగెత్తుకొచ్చి ముసలాయన నులక మంచం మీద కూర్చోవడం చూసింది.
‘మావో! ఏటైనాది నీకు?’ ముసలాయన తలెత్తి కోడలివైపు చూసాడు. కళ్ళంట నీళ్ళు బొట బొటా కారుతున్నాయి.
‘ఓరినాయనో! ఇప్పుడే టీ తాగినవు గందా! కడుపులో నొప్పా?’ మామని సుతారంగా అడిగింది.

నోటి మాట రాక టివి చూపించాడు. అటువైపు రత్తి చూసింది. టివిలో ఇంకా సైనిక దుస్తుల్లో ఉన్న కొందరినీ చూపిస్తూ ముష్కరుల దాడి గురించి వార్తలు చెబుతున్నారు. రత్తికి ఏమీ అర్థం కాలేదు. కొంచెంసేపు అలానే చూస్తూ ఉంది. లచ్చిగాడికి అడిగింది.

'లచ్చీ! ఏటైంది? నాకేటీ బోదడ్లేదు'

వాడు తెల్లమోహంతో తాతనడిగాడు.

'ఏటైంది తాతా? అయ్యకేటైనయ్యిందా?'

--******--

కొమరయ్యకి భీముడొక్కడే కొడుకు. ఊరు ఎక్కడో కొండ మీదుంది. కొర్రలు, సామలు కొండమీద పోడు కాల్చుకొని ఒక పూట తింటే ఇంకో పూట పస్తుండి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో చదివించాడు. తాను చిన్నప్పుడు దుర్భరమైన జీవితాన్ని అనుభవించాడు. కొడుకు ఎంతో కొంత ఉన్నతమైన చదువు చదివి ప్రయోజకుడైతే తనకి కాకపోయినా వాడి కుటుంబం బాగుపడుతుందని ఆశ. ఎలాగైనా కొడుకుని చదివించి ఆ ఊర్లో చదువుకున్న మొదటి వ్యక్తి తన కొడుకు కావాలని ప్రయోజకుడై నలుగురికీ స్ఫూర్తిదాయకం కావాలని కొమరయ్య తాపత్రయం.

ఊర్లో అప్పటివరకు ఎవరూ బడి ముఖం ఎరుగరు. వానా కాలం అడవి మధ్యలో కొంత దూరం పొలం గట్లంబటి బడికి వెళ్ళాలంటే ఊహకందని కష్టం. ప్రభుత్వానికి ఊరు ఉన్నట్లే తెలియదనిపిస్తుంది. ఒక అధికారి కానీ, ఒక ప్రజా నాయకుడు కానీ ఎప్పుడూ వచ్చిన దాఖలాలు లేవు. ఆ ఊర్లో ఎప్పుడైనా ఓటు వేసి ఎరుగరు. ఎవరు ఓట్లు వేస్తున్నారో ఎవరు గెలుస్తున్నారో తెలియదు. అంతెందుకు, ఓట్లు ఎందుకు వేస్తారో చాలామందికి తెలియదు. ఎవరైనా చదువు గురించి మాట్లాడితే 'డబ్బున్నోళ్ళకే ఆ సదువులు, మనకెందుకురా!' అని నిరుత్సాహపరిచే వాళ్ళు ఎక్కువ. ఇటు ఉద్యోగాలు లేక అటు చేతి నిండా పనిలేక తొంబై శాతం వ్యసనాలకి బానిసలై అనారోగ్యం పాలైనవారు ఎక్కువ. పూర్వం నుండి ఉన్న ఆచార వ్యవహారాలు పాటించడం తప్ప ఆలోచనా విధానంలో ఎవరికీ మార్పు రాలేదు. సమసమాజంలో జరుగుతున్న మార్పులపై అవగాహన లేదు.

కొమరయ్య ప్రక్కనున్న ఊరు అప్పుడప్పుడూ పనికి వెళ్తూ అక్కడి పనివాళ్ళతో మాట్లాడుతూ కొంత సామాజిక స్పృహతో కొడుకుని చదివించాలన్న ఒక నిర్ణయానికి వచ్చాడు. ఒకరోజు ఆ ఊర్లో ఉన్న బడికి వెళ్ళి పంతులుగారిని కలిసి తన కొడుకుని చదివించాలన్న సంకల్పాన్ని విన్నవించుకున్నాడు. పంతులుగారికి కొండమీద నివసిస్తున్న ఆదివాసీలంటే ఒకరకమైన చిన్నచూపు.

'నీ కొడుక్కి చదివిస్తావా?' అన్నాడు పంతులు గారు వెటకారంగా.

'అవును అయ్యోరు. తప్పా బాబు?' అని అడిగాడు కొమరయ్య చాలా అమాయకంగా.

'తప్పు కాదు గానీ, నీవు చదవలేదు గదా! వాడిని ఎలా చదివిస్తావు' అన్నాడు పంతులు తెలివైన ప్రశ్న వేసానని మనసులో సంతోషపడుతూ

'పెద్దయ్యగారు సదవలేదు కదా! మరి తమరికబ్బింది గదయ్య గారు!' అన్నాడు కొమరయ్య

పంతులుగారు కుడితిలో పడ్డ ఎలాకలాగా మనసు గిలాగిలా కొట్టుకొని ఏం చెప్పాలో తెలియలేదు. కొంచెం చిరాకుగా ముక్కుపైనున్న కళ్ళద్దాల పైనుండి ఒక చూపు చూసి

'సరేలే కొడుక్కి చదివించి ఏం చేస్తావ్?' అన్నాడు. మళ్ళీ కొమరయ్య ఏ అధికారికో 'ఆదివాసీనని నా కొడుక్కి చదువు చెప్పలేదని' ఫిర్యాదు చేస్తాడని భయం.

'సిన్న ఉజ్జోగం సేసు కుంతే ఆడి ఆలి, పిల్లలూ బాగుపడ్రా బాబు!' అన్నాడు కొమరయ్య.

'సర్లే! రేపుదయం తీసుకురా' అన్నాడు పంతులుగారు.

అలా మొదలైన భీముడి చదువు ప్రయాణం ఐదవ తరగతి వరకు సాఫీగానే సాగిపోయింది.

--******--

ఉన్నత బడికి పంపాలంటే రోజు ఏడు మైళ్ళు నడవాలి. భీముడు దిట్టంగానే ఉంటాడు. కానీ 12 సంవత్సరాల వయస్సులో ఇంచుమించు 10 కిలోమీటర్లు నడవాలి. వాడితో అయ్యే పనేనా! ఖర్చు ఎంత అవుతుందో తెలియదు. కొమరయ్యకు ఏం చెయ్యాలో తోచడం లేదు.

పంతులుగారు మొదట్లో నిరుత్సాహపరచినా 'భీముడు బాగా చదువుతాడు. వాడిని ఎలా అయినా చదివించు కొమరయ్యా' అని చెప్పాడు. ఊళ్ళో ఎవరితో మాట్లాడినా ధైర్యం చెప్పేవాళ్ళే లేరు. ఇంటికొచ్చి దిగాలుగా కూర్చుంటే భార్య ముత్తి

'నీకేటైపోనాది? కొడుకు సదువుకి బెంగెట్టుకున్నావా?' అంది.

'ఉదిమిలోని మాట ఉన్నట్టన్నావే' అన్నాడు కొమరయ్య

'ఓసోస్, దీనికే బెంగేలా? నా పుస్తిలతాడు ఉన్నాది గందా!' ముత్తి ఏదైనా కొడుకు గురించే గదాని తీసిచ్చింది.

కొమరయ్య ఆశ్చర్యపోయాడు. పెళ్ళికిచ్చిన ఆ మూడు కాసుల బంగారం తప్ప తరువాత తాను ఎప్పుడూ ఏమీ ఇవ్వలేదు. ముత్తి కూడా ఏమీ కావాలని అడగలేదు. తాను తీసుకోవాలా! వద్దా! అని ఆలోచనలో పడ్డాడు.

'ఏదైనా ఆడికే గందా! మేడ్లోసేసుకొని అది నేనేటి సేత్తాను? ఆడు బాగా సదువుకుంటే ఎప్పుడో నాకు, నాతోని నీకు గాలోడేక్కించడా!' తన మనసులోని మాట తనలోనే అనుకున్నా కొమరయ్యకి వినిపించింది.

'గదా నీ అలోసన. మట్టి బుర్రే అనేసుకున్నాను. సర్లే' అని మంగళ సూత్రం అందుకున్నాడు.

తెల్లారి భీముడ్ని తీసుకొని పంతులుగారిచ్చిన పత్రాలన్నీ పట్టుకొని పట్నం బయల్దేరాడు.

ఉన్నత పాఠశాలలో ఎవర్ని కలవాలో తెలియదు.

గేటు దగ్గర నిలబడుంటే బంట్రోతు వచ్చి 'ఇక్కడేటి సేస్తాన్నారు? ఇది ఇస్కోలని తెల్దా?' అని గట్టిగా గసిరాడు.

'అది కాదు బాబు, మావోడు ఆరో తరగతికని...' ఇంకా ఏదో చెప్పబోయాడు కొమరయ్య.

'ఏటి, సదువుకే?' అన్నాడు బంట్రోతు.

'అవును బాబు' అన్నాడు కొమరయ్య

'ముందు ఐదో తరగతి వరకూ సదివితే అప్పుడు ఆరో తరగతి' అన్నాడు బంట్రోతు, తనే ఆఫీసర్ లాగా

'సదివాడు బాబు' అన్నాడు కొమరయ్య

'ఏటి, ఐదో తరగతే?'

'అవును బాబు, ఇగో ఈ కాగితాలు సూడండి. పక్కూరు పంతులుగారిచ్చారు'

కాగితాలు కిందా మీద రెండు సార్లు తిరగేసి దానిమీద పక్కూరి బడి పేరు సరిగ్గా ఉందా లేదా అని ఒకటికి రెండు సార్లు చదివి 'అబ్బా! ఐదో తరగతి సదివినావా నువ్వు!' అని భీముడి వైపు చూసాడు. భీముడు తలూపేడు.

బంట్రోతు స్కూలు లోనికి తీసుకెళ్ళాడు.

‘ఇగో ఇక్కడ కూకోండి.  నేనిప్పుడే పెద్ద పంతులుగారికి సేప్పేసి వత్తాను’  అన్నాడు బంట్రోతు.

పిల్లలు ఎంచక్కా యూనిఫారం వేసుకొని తిరుగుతుంటే కొమరయ్య భీముడ్ని ఆ బట్టల్లో చూసుకొని మురిసిపోయాడు. కొంతమంది పిల్లలు కొంచెం దూరంలో కబడీ ఆడుతున్నారు.  మరికొందరు కో కో ఆడుతున్నారు.  మరోప్రక్క రసాయనాలతో కూడిన ప్రయోగశాల.  ఎప్పుడూ రాని ప్రదేశం.  వింతగా వుంది.  కొమరయ్య ఎప్పుడైనా ఈ బడిలోకి వచ్చిన పాపాన పోలేదు. చూస్తానన్న ఆలోచన కూడా రాలేదు.  ఎక్కడికో చెన్నై, బెంగుళూరు వెళ్ళినంత సంబరంగా వుంది.

భీముడు పైకి ఏమీ అనడం లేదు కానీ లోపల చాలా సంతోషపడిపోతున్నాడు.  కొత్త ప్రదేశం,  కొత్త జట్టులు, కొత్త బట్టలొస్తాయని పొంగిపోతున్నాడు.  కొత్త బట్టలు కట్టుకొని ఒక సంవత్సరం పైనే అయ్యింది.  అయ్య పరిస్థితి చూసి తాను ఎప్పుడూ ఏదీ అడగడు.  అయ్య దగ్గర డబ్బులుంటే తనే కొంటాడన్న నమ్మకం.

‘ఈ బంట్రోతు అటెళ్ళి గంటైంది, ఇంకా రాడేమిటని’ ఇద్దరూ ఒకేసారి అనుకున్నారు.  అనుకున్నంతలో రానే వచ్చాడు.

‘ఇగో పెద్ద పంతులుగారు ఇప్పుడే పాఠం సెప్పొచ్చినారు.  ఇద్దరూ రండి’  అన్నాడు బంట్రోతు తాను తప్పించి ఈ ప్రపంచంలో కొమరయ్యకు దిక్కు లేదన్నట్లు.

పెద్ద పంతులుగారు కాగితాలన్నీ చూసి గుమస్తాని రమ్మని
‘ఈ అబ్బాయిని ఆరో తరగతిలో చేర్పించు.  వీరి దగ్గర డబ్బేమీ తీసుకోనక్కరలేదు’  అన్నాడు.

కొమరయ్యకి కొంత వినబడి వినబడనట్లు అనిపించింది.

గుమాస్తా అన్ని పన్లు పూర్తిచేసి రేపటినుండి బడికి భీముడు రావచ్చు అన్నాడు.
‘ఏదైనా డబ్బు కట్టాలా బాబు’ అన్నాడు కొమరయ్య అమాయకంగా.
‘ఏమీ అవసరం లేదు’ అన్నాడు గుమాస్తా.
కొమరయ్య చాలా సంతోషపడిపోయాడు.

బయటికి వచ్చిన తరువాత బంట్రోతు కోమరయ్యతో
‘సూసినావా!  ఎంత బెమ్మాండంగా పని సేయ్యించేసాను’  అన్నాడు.
‘మీ ఋణం తీర్చుకోలేను బాబూ.  మరెల్లొత్తాము, మావాడ్ని జాగర్తగ సూసుకోవలె’ అన్నాడు కొమరయ్య.
‘మరేదైనా ఇచ్చుకో.  ఒట్టిగ ఎలాగైపోద్ది’  అని బంట్రోతు నీళ్ళు నమిలాడు.
కొమరయ్య అయిదు పైసలు చేతిలో పెట్టాడు.  బంట్రోతు ఎగాదిగా చూసాడు ఇంతేనా అన్నట్టు.
కొమరయ్య తన భార్య పుస్తిలు తీసి చూపిస్తూ ‘నా దగ్గర అంతకన్నా ఏమీ లేదు’  అన్నాడు.
బంట్రోతు అవాక్కై ఆ అయిదు పైసలు కూడా ఇచ్చేసి ‘భీముడూ! ఆ మూల కొట్లో కోరుండ కొనుక్కొని తినుకుంటూ మీ ఊరెళ్ళు’ అని ఇద్దరినీ గేటు బయటకు సాగనంపాడు.    అలా హై స్కూల్ శుభారంభం.

కొడుకు నిన్న లేదు మొన్న ప్రాధమిక పాఠశాల పూర్తీ చేసాడు.  ఇప్పుడు ఉన్నత పాఠశాలలో చేరాడు.  అప్పుడే దేశాన్ని రక్షించే ఒక సైనుకుడైపోయినట్లు  త్రోవంతా మననం చేసుకుంటున్నాడు.  ఊరిలో అందరికీ ఎంత తొందరగా వెళ్లి చెప్పాలా అని పరుగూ నడకతో ప్రక్కనే భీముడున్నాడని కూడా తెలియకుండా అడుగులు వేస్తున్నాడు.

త్రోవలో ఊరి పోస్ట్ మాన్ కనబడితే 'భీముడు పట్నంలో ఆరో తరగతిలో చేరాడు' అని చెప్పి మురిసిపోయాడు. ఊరి పొలిమేరల్లో కనిపించినవారందరికీ సంగతి చెప్పి పొంగిపోయాడు. తన కొడుకే ఊర్లో ఉన్నవారందరిలోకి మొట్టమొదట పట్నంలో చదువుతున్నాడని చెప్పకపోయినా మాటల్లో ఆ గర్వం స్పష్టంగా కనిపిస్తుంది.

ఇంట్లో ముత్తిని చూసి 'నీ పుస్తిలుసేరు అమ్మేసినానే' అని పరాచికాలాడాడు.
ఆ నవ్వులో ఉన్న ఆనందం గమనించి ముత్తి కావాలనే 'మిగిలిన పైసాలు నాకిచ్చేయి, నా సునపకాయలో దాసికుంతాను' అంది.
కొమరయ్య ఖంగు తిన్నాడు.
'నీతో ఇగటాలాడాలనిపించి అలగన్నానే, అక్కడేటీ తీసుకోలేదు' అన్నాడు కొమరయ్య.
'నాకు తెలీదేటి నీ ఎగసెక్కాలు. నాను కూడా ఇగటమాడేను' అంది.

--******--

పదవ తరగతి ముగుస్తుందనగా పక్కూరు మునసబు గారిని కలిసాడు కొమరయ్య.
'ఏం కొమరయ్యా! ఏదో పనిమీదొచ్చినట్లున్నావు!' అన్నాడు మునసబు.
'దండాలు బాబుగోరు! ఊరిలో పనుండి ఒకపాలి సూసేల్దామని వచ్చాను అయ్యగారు' చాలా వినయంగా అన్నాడు కొమరయ్య
'ఏదైనా ఉంటే చెప్పు. మీవాడు ఎలా చదువుతున్నాడు?' అడిగాడు మునసబు
'ఆడిగురిండే పరిసాన్లోనున్నాను. మీకొకపాలి సెవిలో...' నసిగాడు కొమరయ్య
'సల్లకొచ్చి ముంత దాయడమెందుకు? సంగతేంటో చెప్పు' అన్నాడు మునసబు.
'మరీ! బాబు గారు మీరేమనుకోనంటే...' మరికొంత నసిగాడు కొమరయ్య
'చెప్పు ఫరవాలేదు కొమరయ్య. మీ వంశమంతా మాకు సేవ చేస్తున్నారు గదా! నా దగ్గిర దాపరికాలెందుకు?' మునసబు అభయహస్తమిస్తూనే అడిగాడు.
'ఏదో మా భీముడికి పదో తరగతి వరకూ సదివించాను బాబు. ఇక నా వల్ల కాదు. ఆడికి సిన్న ఉజ్జోగం అయిపోతే పెళ్లి సేసేద్దమనుకుంతున్నాను బాబు' మనసులో మాట సేప్పాడు కొమరయ్య
'ఓరి నీ దుంప తెగ! ఎమ్మేలు సదివినోళ్లకే దిక్కు లేదు. ఈడింకా పదే గదా! అయినా ఇప్పుడే పెళ్ళేంటి?' మునసబుగారు చాలా వెటకారంగా అన్నారు.
'అలా అనకండి బాబు. ఏదో మీ దయవల్ల ఏ మిలిటరీలోనో తోసేస్తే ఆడి బతుకు ఆడు బతుకుతాడు' చాలా ఆవేదనతో అన్నాడు కొమరయ్య
మునసబుగారికి ఏదో గుర్తుకొచ్చింది.
'అబ్బా! సరిగ్గా గుర్తు చేసావు కొమరయ్యా! మొన్నే పట్నమెలితే ఎవరో అడిగారు. మనవాళ్ళు పదోతరగతి చదివినవాళ్ళు ఎవరైనా ఉన్నారా అని. రేపు నేను మళ్ళీ పట్నం వెళ్ళినపుడు వివరాలు కనుక్కొస్తాను. నీవు రెండు రోజుల్లో మళ్ళీ కనిపించు" అన్నాడు మునసబు.
'అలగే బాబుగారు. మీ ఋణముంచుకోను' అన్నాడు కొమరయ్య

కొమరయ్య ఇంటికి వెళ్తూ దేవుడు ఎప్పుడూ నన్ను చల్లగా చూస్తుంటాడు అనుకున్నాడు. భీముడికి మిలిటరీలో ఉద్యోగం వస్తే గ్రామదేవతకి మొక్కు చెల్లిస్తానని మనసులో అనుకున్నాడు.

--******--

కొమరయ్య వెళ్ళకముందే మునసబు దగ్గరనుండి కబురొచ్చింది. ఆగమేగాలమీద కొమరయ్య మునసబుగారింటి దగ్గర వాలాడు.
'నీ కొడుకు అదృష్టం బాగుంది కొమరయ్యా! పట్నంలో నా స్నేహితుడొకడు మిలిటరీలోనే పనిచేస్తాడు. వాడి దగ్గరికి మీవాడిని రేపు తీసుకొని వెళ్ళు. వాడు అంతా చూసుకుంటాడులే' అని ఎక్కడుంటాడో వివరాలు చెప్పాడు.
'నీ కాలు మొక్కుతాను బాబు. మీ ఋణం ఉంచుకోను బాబు గారు' అని వెళ్ళిపోయాడు కొమరయ్య

భీముడు బలిష్టంగా ఉండి మంచి ఎత్తుగా ఉండడం వల్ల పదో తరగతి పరీక్షా ఫలితాలు తెలిసిన వెంటనే సిపాయిగా ఎంపిక కావడం శిక్షణకు వెళ్ళడం అంతా ఒక కలలా అయిపోయింది. కొమరయ్య, ముత్తి ఆనందానికి అవధులు లేవు. కొమరయ్య అనుకున్నట్లుగానే భీముడికి ఉద్యోగం రావడం, వాడు దేశ పరిరక్షణలో భాగంగా ఎదిగి ఈ కుటుంబానికి, ఊరికి మరియు ప్రాంతానికి పేరు తెచ్చినవాడు కావడం ఒకింత గర్వంగా ఉన్నా మన మూలాలు మరువకూడదన్న ఇంగిత జ్ఞానంతో నిబద్ధతగా అందరితో మెలుగుతున్నారు.

--******--

ఈ ఊరికి కరెంటు లేదు, ఒక బడి లేదు, దగ్గరగా ఉన్న పట్నం పోదామంటే ఒక మంచి రహదారి లేదు. ఫోను చేద్దామంటే కుదరదు. ఒకరోజు రాత్రి భోజనం చేసిన తరువాత పాత జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ ముత్తితో అన్నాడు.
'అసే, భీముడు మనూరికి అన్నీ చేయిస్తాడంతావా?'
'అదేటలగంతవే! ఇప్పుడే గందా ఆడు ఉజ్జోగానికెళ్ళినాడు. ఈ పాలొచ్చినప్పుడు నువ్వే అడుగు' చేస్తాడన్న నమ్మకమున్నా ఇంకా చిన్నోడు గదా అన్న భావం స్ఫురించింది ముత్తి మాటల్లో.
'ఆడికింకా పెళ్లి సెయ్యల్ల. పిల్లలు పుట్టాల, ఇంకా బోల్డంత యవ్వారముంది. ఈ సారొచ్చినప్పుడు ఆడి పెళ్లి సంగతడగాల' ముత్తి సౌమ్యంగా చెప్పినా మాటలు ధృడంగా ఉన్నాయి.
'ఎప్పుడొస్తాడో ఏమో! ఆడికి సెలవలియ్యాల, రాను పోను వారమన్నాడు ఎల్నప్పుడు' కొమరయ్య కొడుకుని తలచుకుంటూ ఎలా ఉన్నాడోనని ముత్తికి కనిపించకుండా చెక్కిలిపై నుండి ఒక కన్నీటి చుక్క జార్చాడు. ముత్తికి ఆ చుక్క చీకటిలో కనబడలేదు కానీ గొంతులోని ఆర్ద్రతతో అనుభూతిని స్పృశించగలిగింది .

భీముడు వెళ్ళినాక కొత్తలో వారం పదిరోజులకొక ఉత్తరం వ్రాస్తూ ఉన్నాడు. ఆ ఉత్తరం రావాలంటే ఒక పక్షం. ఊళ్ళో పోస్ట్ ఆఫీస్ లేదు గదా. పక్కూరికొస్తే ఆ పోస్ట్ మాన్ వారం కొకసారి ఈ ఊరి ఉత్తరాలు పట్టుకొస్తాడు. పోస్ట్ మానె ఉత్తరం చదివి పెడతాడు. ఏడాదిన్నర అయిన తరువాత భీముడు వస్తున్నట్లు ఉత్తరం వ్రాసాడు. కొమరయ్య భీముడు వచ్చినప్పటికీ ఒక మంచి అమ్మాయిని చూసి పెళ్లి ఏర్పాట్లు చేయాలని అనుకున్నాడు.
'తోలేత వత్తన్నాడు గందా! నాకోసం ఏం తెత్తాడో' అని ముత్తి ఒకటే ఆలోచన

--******--

ఆ రోజు రానే వచ్చింది. భీముడు మిలిటరీ బట్టలు, బూట్లు వేసుకొని నేరుగా పెట్టె పట్టుకొని ఊరి పొలిమేరకి వచ్చినప్పటికీ ఊళ్ళో పిల్లలందరూ గుమిగూడి చల్లని కబురు కొమరయ్యకి అందించారు. ఉన్న పళంగా కొమరయ్య, ముత్తి పరిగెత్తుకుంటూ కళ్ళ నీళ్ళ పర్యంతం భీముడికి ఎదురెళ్ళారు. పైకి గంభీరంగా కనపడినా అమ్మ మనసు వెన్నపూస. షుమారు 18 నెలల తరువాత మళ్ళీ ఒక దేశ సైనికుడుగా వచ్చిన కొడుకుని చూసి ఒకింత గర్వం. ఒకింత సంరంభం. ఇద్దరూ భీముడిని పట్టుకొని ఆనంద భాష్పాలు రాల్చారు. తరువాత చెరో చేయి పట్టుకొని ఇంటికి తీసుకెళ్ళారు.

కుశల ప్రశ్నల తరువాత అమ్మ చేతి వంట తిని ఎన్నాళ్లైందో అనుకుంటూ సుష్టుగా భోజనం చేసాడు భీముడు. అమ్మ మాత్రం కొడుకు ప్రతీ కదలిక గమనిస్తూ ఉంది. వాడిలోని మార్పులు శరీర సౌష్టవం అన్నీ క్రీగంట చూస్తూనే వుంది. ఉద్యోగంలో ఉన్నపుడు, భోజనాలు, పడుకోవడానికి సదుపాయాలు, వాతావరణం అన్ని అడిగి తెలుసుకున్నారు. ముత్తి ఉండబట్టలేక 'ఆడ కొర్రజావ ఇచ్చినారా?' అమాయకంగా అడిగింది.
'వారంకి మూడు రోజులు మాంసము, గుడ్లు, రొట్టిలు' ఇస్తారమ్మా అన్నాడు. కొర్రజావ గురించి చెప్పలేదు.

రెండు రోజులు తరువాత మెల్లగా కొమరయ్య పెళ్లి సంగతి ఎత్తాడు.
'మల్ల ఎప్పుడోస్తావో! అచ్చినప్పుడే రెండచ్చింతలు పడితే బాగున్ను గల్ల!' రాత్రి భోజనం తరువాత కొమరయ్య భీముడు కంటిలోకి చూడకుండా తనలో తనే మాట్లాడుతున్నట్లు అన్నాడు.
భీముడు తనగురించే అనుకున్నాడు.
'పిల్లని సూడాలగదా!' అన్నాడు మెల్లగా.
'నువ్వు ఊ! అంటే రేపే లగ్గమెట్టించేత్తాను' అంది ముత్తి. ఎప్పుడడుగుతాడా అని ఎదురుచూస్తున్నట్టుగా...
'మీ యిష్టం' అన్నాడు భీముడు.
వచ్చినప్పటి నుండి ఊరిలోని స్నేహితులు ఒకటే గొడవ పప్పన్నం ఎప్పుడు తినిపిస్తావని! పెళ్లి చేసుకుంటే తన మాట ఎలా ఉన్నా అందరి సరదా తీరిపోతుందని భీముడు ఆశ పడ్డాడు.
ఊర్లోనే సంబంధం కుదిరి రెండువారాల్లో రత్తితో పెళ్లి. మూడో వారం ఇద్దరూ బయల్దేరి వెళ్ళిపోయారు.
ఉన్నంతలో సాంప్రదాయం ప్రకారం పెళ్లి జరిపించి ఊళ్లోనే కాకుండా పక్కూరి వాళ్ళను ముఖ్యంగా మునసబుగారిని ఆహ్వానించి అక్షింతలు తంతు ముగించారు.

మళ్ళీ అయిదేళ్ళకు లచ్చిగాడితో తిరిగొచ్చారు. భీముడు బాగా ఆలోచించి తన పేరు మహా భారతంలో ఒక మంచి పాత్ర గాబట్టి కొడుకు పేరు రామాయణంలో ఒక పాత్రయితే బాగుంటుందని కొడుక్కి 'లక్ష్మణుడు' అని పేరు పెట్టాడు. అది కాస్తా ఊరొచ్చిన తరువాత లచ్చిగాడు అయిపోయింది.

ఈసారొచ్చినపుడు మళ్ళీ పోస్టింగ్ కాశ్మీర్ లో ఉంటుందని రత్తిని, లచ్చిగాడిని ఇక్కడే వదిలేసి వెళ్తానని చెప్పి వెళ్ళిపోయాడు భీముడు.

ఈ అయిదేళ్ళలో ఊరి పరిస్థితి చాలా మారింది. కొమరయ్య పట్టుదలతో ఊరికి కరెంటు వేయించడం, ఒక బడి కట్టించడం చేయించగలిగాడు. పట్నం వెళ్ళడానికి తారు రోడ్డు కాకపోయినా ఎడ్లబండి త్రోవ చేయించాడు. ఊళ్ళో ఉన్న వాళ్లకే కాకుండా చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి కొమరయ్యంటే ఒక గౌరవం, అభిమానం ఏర్పడింది.

--******--

కొమరయ్య టివిలో వార్తను ఇంకా జీర్ణించుకోలేక పోతున్నాడు. నిజంగా భీముడు ఇక లేనట్లేనా? వాడికోసం ఎంత కష్టపడ్డాను? ఈ ఊరు ఊరంతా, కాదు ఈ సుట్టుపక్కల ఊళ్ళన్నీ వాడంటే అభిమానము, గౌరవము. కొండమీద పుట్టిపెరిగినా కష్టపడి సదివి పేరు తెచ్చాడు.

రత్తికి ఏం చెయ్యాలో తెలియక పక్కింట్లో ఉన్న వాళ్ళను, ఎదురింట్లో వాళ్ళను పిలుచుకొచ్చింది.
అందరూ ఏం జరిగిందో తెలీదు గానీ భోరుమని ఏడవడం మొదలుపెట్టారు.

ఒక పెద్దాయన మెల్లగా కొమరయ్య దగ్గర కూర్చొని అడిగాడు

'కొమరోడా! ఎతయ్యిందేటి? అందరూ ఏడుపులు, మొఱలు....

'కొమరోడు ఏదో ఇప్పుడు సెప్తాడు. అందరూ నోళ్ళు ముయ్యండి' అన్నాడు.

అంతా నిశ్శబ్దం. ఆత్రంగా కొమరయ్యవైపు చూస్తున్నారు.

'భీముడు సచ్చిపోయినాడు!' ఏడుస్తూ నోటికి తువ్వాలు అడ్డం పెట్టుకొని చెప్పాడు కొమరయ్య

మళ్ళీ అందరూ ఏడుపు మొదలుపెట్టారు

పెద్దాయన 'నీకెవురు సెప్పినారు?' అనడిగాడు

'టివి లో ఇప్పుడే సూపించారు' అన్నాడు కొమరయ్య

'భీముడుని సూపించారా?' పెద్దాయన మళ్ళీ అడిగాడు

'అవును. భీముడులాగున్నాడు ఒక సిపాయి' అన్నాడు కొమరయ్య

రత్తి, లచ్చుగాడు ఒకటే ఏడుపు. వారిని ఆపడం ఎవరితరమూ కావడం లేదు.

ఇంతలో ముత్తి బయటినుండి వచ్చి విషయం తెలుసుకొని

'నా భీముడుకి అందరి దిష్టి తగిలి ఆడు పైకెల్లిపోనాడు' అని కన్నీరు మున్నీరుగా ఏడవడం మొదలెట్టింది

పెద్దాయనకెందుకో భీముడికి ఫోను ఉంది కదా పట్నమెల్లి ఎవరైనా ఫోన్ చేస్తే బాగుంటుందన్న ఆలోచన వచ్చింది.

నంబరు రాసిచ్చి ఒకబ్బాయితో పంపించారు.

కొమరయ్య మంచం పైనుండి సాయంత్రం వరకూ దిగలేదు. పట్నం వెళ్ళిన అబ్బాయి సాయంత్రం తిరిగొచ్చాడు. ఫోను కలవలేదని చెప్పాడు. రెండోరోజు కూడా మళ్ళీ ఫోను ప్రయత్నించారు. మూడో రోజు అదే పరిస్థితి.

ఇంక కొమరయ్యకి నూటికి నూరు శాతం తాను అనుకున్నదే జరిగిందని అనుకున్నాడు. ఊరు ఊరంతా ఒకటే గోల.

--******--

మూడు రోజుల తరువాత ఒక నిర్ధారణకొచ్చి జరగవలసిన తంతు జరిపించాలి గదా అని గ్రామ పురోహితుడిని పిలిచి ఏర్పాట్లు ప్రారంభించారు. ముందుగా గ్రామ దేవతను దర్శించుకొని మిగిలిన కార్యక్రమాలు మొదలుపెడితే బాగుంటుందని పెద్దాయన చెబితే అలాగే అని అందరూ బయల్దేరారు.

గత నాలుగు రోజులుగా తిండి సరిగ్గా తినక కొమరయ్యకి నడిచే శక్తి లేదు. కానీ వెళ్ళాలని ఉంది. మనవడు లచ్చిగాడిని ఒకవైపు పక్కింటి అబ్బాయి మరోవైపు తోడ్కొని మెల్లగా ఊరి పొలిమేరలో ఉన్న గ్రామదేవత గుడికి వెళ్లారు. ఊర్లో ఉన్న చిన్నా, పెద్ద అందరూ కలిసి వారి వెంటే వెళ్లారు.

గ్రామదేవత గుడిలో పూజలు చేస్తున్నంతసేపు కొమరయ్య ఆయాసంతో ఉక్కిరిబిక్కిరి అయినా ఎవరికీ చెప్పలేదు. మనవడు, కోడలు భవిష్యత్తు ఏమౌతుందోనని ఒకటే ఆలోచన. ఒకటే భయం. ఒక్కగానొక్క కొడుకు యుక్త వయస్సులోనే పెళ్లి జరగడం లచ్చిగాడు పుట్టడం – పాతికేళ్ళ వయసుకే జరిగిపోయాయి. పెళ్ళికాకుండా ఉంటే ఈ జంజాటం లేకుండా ఉన్నేమో! పూజ జరుగుతున్నంతసేపు ఇవే ఆలోచనలు. పూజ పూర్తై కొబ్బరికాయ కొట్టేటప్పుడు ఒకబ్బాయి గట్టిగా

'భీముడొచ్చాడో' అని అరిచాడు.

అందరూ స్థాణువులా అటువైపు చూస్తున్నారు 'నిజమా!' అన్నట్లు.

రెండు నిముషాలు తరువాత నిజంగానే భీముడు వచ్చాడు మిలిటరీ బట్టలు వేసుకొని సూట్ కేసు పట్టుకొని.

అందరికీ ఆశ్చర్యం. నిజంగా భీముడొచ్చాడా అని ఒళ్ళు గిల్లుకున్నారు.
కొమరయ్య ఇంకా నమ్మలేకపోతున్నాడు. నోట మాట రావడం లేదు. కన్నీరాగడం లేదు. ఒక్కమాట కూడా మాట్లాడలేదు. భీముడ్ని దగ్గరికి తీసుకొని గట్టిగా కౌగిలించుకున్నాడు.

'ఈ ప్రపంచాన్ని గెలిచినంత ఆనందం. పుట్టిన దగ్గరనుండి ఎంత అల్లారుముద్దుగా పెంచాడు! భీముడు ఒక ఉద్యోగస్థుడై ఊరికి, ఈ ప్రాంతానికి పేరు తేవాలని కలలు గన్నాడు. పక్కూరి బడిలో చేర్పించడానికి చిటికెన వేలు పట్టుకొని అడివిలోను మాట మంతి చెప్పి త్రోవలో వాకాయ పళ్ళు, ఉసిరికాయలు తినిపించి బడి పంతులు చిన్నబుచ్చే మాటలు అన్నా ఎంతో అణకువుగా ఉండి చదివించాడు. వర్షాకాలం జలుబు చేసి ఊపిరాడక ఉక్కిరి బిక్కిరైపోయి అవస్థపడితే రెండు రోజులు చదువు మానకూడదని భుజంపై ఎక్కించుకొని బడికి తీసుకెళ్ళాడు. ఈ ఊరికి భీముడు హయాములో ఎన్నెన్నో మంచి పనులు జరగాలని తపన పడ్డాడు. తన జీవితమంతా భీముడు ఈ ఊరిలో అందరికీ స్ఫూర్తిదాయకం కావాలన్న లక్ష్యంతో కృషి చేసాడు. తనే సర్వస్వం, భీముడే తన తనలోకం అని ప్రతిన బూనాడు'.

భీముడుకి అక్కడ ఈ పూజ ఎందుకు జరుగుతుందో మెల్లమెల్లగా అర్థం అయింది. 'నా కోసం మా అయ్య, అమ్మతో పాటు ఊరు ఊరంతా ఏకమై గగ్గోలు పెట్టారన్నది' తెలుసుకున్నాడు. వారందరి ఆప్యాయత, అభిమానానికి భీముడు కూడా కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాడు. ఇంత అభిమానం చూపిస్తున్న వారందరికీ ఏదో తనవంతుగా సహాయం చేయాలి అనుకున్నాడు మనస్సులో. భార్య, కొడుకుని దగ్గరకి తీసుకొని తల నిమిరాడు. 'ఇంత ప్రేమ చూపిస్తున్న వారిని విడిచి ఎక్కడో కొన్ని వేల మైళ్ళ దూరంలో పనిచేయడం అవసరమా?' అనుకున్నాడు. దుఃఖము, ఆవేశము కలబోసిన ఆనందంలో తనని తాను మరచిపోయే తన్మయత్వంలో ఉన్నాడు భీముడు.

కొమరయ్య ఇంకా భీముడిని పట్టు విడువలేదు. అది మరింత బిగుసుకుంటున్నట్లుంది. ఆ కౌగిలింతలోనే మనవడి చేతిని భీముడు చేతిలో పెట్టి అప్పగించాడు. నా మీద నమ్మకంతో నీ కొడుకుని నాకప్పగించావు. నీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా వాడికి నాకు తెలిసినంతలో ఆత్మాభిమానము, గౌరవ మర్యాదలు నేర్పించి నీకు తిరిగి అప్పగిస్తున్నానన్న భావన వుంది. వాడితో పాటు మన మనసులతో పెనవేసుకున్న ఈ ఊరు బంధాన్ని కూడా నీ చేతిలో పెడుతున్నానన్న ఒక సందేశం ఉంది. భీముడిని తన గుండెకు మరింత గట్టిగా హత్తుకున్నాడు. భీముడు తండ్రి ఆప్యాయతను తనివితీరా అస్వాదిస్తున్నాడు. అందరూ ఎంతో ఆనందంతో కేరింతలు కొట్టారు. గ్రామదేవత చల్లగా చూసిందని దండాలెట్టారు.

కొమరయ్య మాత్రం భీముడ్ని వదలలేదు. అలాగే క్రిందకి జారిపోయాడు. తుది శ్వాస విడిచిపెట్టాడు.

❖❖❖❖❖

## అమెరికా వాహనయోగం కథ

**శ్రీ వంగూరి చిట్టెన్ రాజు, హ్యూస్టన్, టెక్సస్**

బోడబ్బాయి ఆంధ్రాలో పుట్టినప్పుడు దేవతలు పుష్పవర్షాలు కురిపించలేదు. నారదుడు, తుంబురుడు వగైరాలు సంగీతం పాడుతూ ఆనందంతో పెల్లివిరియలేదు. అమెరికాలో EXXON ప్రెసిడెంట్ కి కుడికన్ను అదిరింది, శుభసూచకంగా. SHELL OIL కంపెనీ చైర్మన్ హఠాత్తుగా నిద్రలో లేచి, ఆనందంతో ఆవులించాడు. మా ఇంటిదగ్గర అంటే హ్యూస్టన్లో కారు రిపేరువాడు షాంపేన్ పార్టీ చేసి హమ్మయ్య ఇక నా కొడుకు బిజినెస్ కి ఢోకా లేదు అని హాయిగా నిద్రపోయాడు.

ఆ మాటకొస్తే అతని తండ్రికి అయిదో కొడుకు పుట్టగానే ఏం పేరు పెట్టాలో తెలీలేదు. మొదటి నలుగురికీ పెద్దబ్బాయి, చిన్నబ్బాయి, బుల్లబ్బాయి, చంటబ్బాయి అని పేర్లు పెట్టి, అయిదో కొడుకు పుట్టగానే ఒళ్లు మండి బోడబ్బాయి అని పేరు పెట్టాడు. "ఎలాటి పుస్తకాలు చదివితే ఆడపిల్ల పుడుతుందో బోడబ్బాయి తండ్రికి తెలియలేదు.

బోడబ్బాయికి ఆడుకునే వయసురాగానే తాటిపళ్లకి కన్నం ' చేసి, అడ్డంగా కర్రపెట్టి చట్రాలుగా చేసి కర్ర స్టీరింగ్ గా చేసి కారు హారన్లా అరుచుకుంటూ వాహనయోగం ప్రారంభించాడు. మొదటి అరగంటలో నాలుగు చక్రాలు ఊడిపోయాయి. అయిదో సారి సాంబుగాడి కాలు పచ్చడయిపోయింది. కొంచెం పెద్దయ్యాక, సైకిల్ చక్రాన్ని కర్రతో తోసుకుంటూ స్పీడు పెంచబోయాడు. కర్ర చేతిలో ఉండగానే స్టీలు చక్రంమటుకు ముందుకు దూసుకుపోయింది. సాంబుగాడికి తగలకూడని చోట దెబ్బ తగిలింది. అసలు సైకిలు తొక్కడం వచ్చాక, ఎల్విన్ పేటలో కోడిమీద నుంచి సైకిల్ పోనిచ్చాడని రౌడీ పొన్నుస్వామి బోడబ్బాయిని పట్టుకోబోయి సాంబు దొరగ్గానే వాడి చెవడాలు ఎక్కి పీకేశాడు. చెవడాలు ఎక్కి పీకడం అంటే నాకు తెలీదు. మా అమ్మమ్మ నన్ను అలా తిడుతూ వుండేది బోడబ్బాయితో మాట్లాడినప్పుడల్లా. సాంబు మటుకు మూడు నెలలు స్కూలుకు? రాలేకపోయాడు. కొన్నేళ్ళకు బోడబ్బాయి బుద్ధి తక్కువై ఇంజనీరింగులో చేరాడు. సినిమా వదలగానే రిక్షావాళ్ల గంటలమోతలాగా, బోడబ్బాయి వాయింపు భరించలేక, వాడి తండ్రి బోడబ్బాయికి ఒక స్కూటర్ కొనిచ్చాడు. మొట్టమొదటిరోజు సాంబు వెనకాల సీటులో కూర్చున్నాడు. కూర్చున్నాడనుకుని బోడబ్బాయి విజృంభించాడు. 'ఎలా వుంది గురూ' అన్నా, వెనకనించి సమాధానం రాకపోయేసరికి బోడబ్బాయి వెనక్కి తిరిగి చూశాడు. వందగజాల దూరంలో గిలగిలా రోడ్డుమీద తన్నుకుంటున్నాడు : సాంబుగాడు. వారం తిరక్కుండా సాంబు వాళ్ల నాన్న, వాణ్ణి స్టెచర్ మీద వేసుకుని రంగూన్ పారిపోయాడు. ఆ తర్వాత సాంబు ఏమయ్యాడో తెలీదు. బోడబ్బాయి వాహన యోగం అటువంటిది. వాహనం వాడిది. యోగం మరొకడిది..

కొన్నాళ్ళకి బోడబ్బాయి ఇంజనీరింగ్ పూర్తిచేసి హ్యూస్టన్ వచ్చిపడ్డాడు. హ్యూస్టన్ ఎయిర్ పోర్ట్ లో వాణ్ణి నాతోబాటు, ఎక్సాన్ ప్రెసిడెంట్, షెల్ ఛైర్మన్ ఆనందంగా రిసీవ్ చేసుకుని, వాడికి అర్జంటుగా క్రెడిట్ కార్డులు ఇచ్చేసి మీరు మా గాస్ వాడండి సార్, అంటే మా పెట్రోలు వాడండి సార్ అని ఇంగ్లీషులో బతిమాలారు. 'నాకుండే కార్లకి పెట్రోలు కావాలి కాని వాయువు ఎందుకూ' అని వాళ్ళకి మర్యాదగా చెప్పి క్రెడిట్ కార్డులు జేబులో పెట్టుకున్నాడు బోడబ్బాయి.

శ్రీవారి హాస్యానికి గలగలా నవ్వి, బోడబ్బాయి నగర ప్రవేశం మూలాన వాళ్ళ కంపెనీకి లాభాలు ఎంత పెరుగుతాయో చెప్పడానికి షేర్ హోల్డర్ల మీటింగులు అర్జంటుగా పెట్టేశారు, ఎక్సాన్ కంపెనీ (ప్రెసిడెంటూ, షెల్ కంపెనీ ఛైర్మనూను. సరిగ్గా వాళ్ళు అనుకున్నట్టుగానే నా దగ్గర అప్పు పుచ్చుకుని బోడబ్బాయి ఒక భూతంలాంటి కారు కొన్నాడు. ఆ కారులో పెట్రోలు పొయ్యడానికి సాయంత్రం వెళ్ళి, GAS Pump స్టార్ట్ చేసి Tankలో పెట్టేసి ఇంటికి వెళ్ళి భోజనం చేసి వచ్చేటప్పటికి Tank నిండుతుంది. ఆ కారు డ్రైవింగ్ సీటులో బోడబ్బాయి కూర్చుంటే వైట్ హవుస్ ఓవల్ ఆఫీసులో రేగన్ కూచున్నట్టుగా అనిపించింది అతనికి. బోడబ్బాయి డ్రైవింగ్ నేర్చుకున్న మొదటి రోజు చరిత్రలో మరపురాని రోజు. ముందు స్టీరింగుకు సెంటు రాసి, మల్లెపూలదండ కట్టాడు. ఏక్సలరేటర్ కి పసుపు, కుంకుమ రాసి ఆయుధపూజ చేశాడు. కారు కొనడానికి అప్పు చేశాను కాబట్టి వాడికి డ్రైవింగ్ నేర్పడం కూడా నాకు తప్పలేదు. కారు స్టార్ట్ చేశాక, ఆ ఆనందం ఆ ఆవేశం పట్టలేక, అచ్చు ఇండియాలో

ధనలక్ష్మి లారీ ట్రాన్స్ పోర్టు కంపెనీ డ్రైవర్ వీర్రాజులా స్టీరింగ్ అటూ ఇటూ తిప్పి పారేస్తూ, హారన్ కొట్టేస్తూ ఎల్లారీశ్వరి పాటలు పాడేస్తున్న బోడబ్బాయిని చూసి, అభిమన్యుడు పద్మవ్యూహం లోకి చొరబడి వీరతాండవం చేస్తున్న దృశ్యం నాకు కళ్ళముందు కొన్ని క్షణాలు కనబడింది. నాకు మాట పెగిలే లోపుగా అక్కడికి అరమైలు దూరంలో టెన్నిస్ ఆడుకుంటున్న ఆడంగులు ఎటు పరిగెత్తాలో తెలీక, మన వీరుడు ఎటునుంచి ఎదుర్కొంటాడో తెలీక హాహాకారాలు చేశారు. అనేకమంది పోలీసులు ఈ దేదీప్యమానంగా లైట్లు గింగిరా తిప్పుకుంటూ, ఒకళ్ళతో ఒకళ్ళు రేడియోలలో మాట్లాడేసుకుంటూ మన అభిమన్యుడి వ్యూహానికి ప్రతివ్యూహం పన్నడం మొదలు పెట్టారు. ఆ తతంగం పూర్తి అయి అభిమన్యుడి రధం ఆగేసరికి రైస్ యూనివర్సిటీ స్టేడియం స్తంభాలు మూడు పడిపోయాయి. నేను నాలుగో స్తంభాన్ని కి కావిలించుకుని, 'పేడిగా' వుండగా గురూ ఎలా ఉన్నావూ, ఎక్కడ ఉన్నావూ అని బోడబ్బాయి వాత్సల్యపూరితమైన ఉవాచ నా చెవిన పడింది. ఆ తర్వాత సంగతి నాకు తెలీదు. నాలుగేళ్ళ తర్వాత ఇంకా డా. మాధుర్, హార్టు స్పెషలిస్టు బిల్లు మటుకు కడుతున్నాను.

బోడబ్బాయి అమెరికాలో వాహనయోగానికి అది నాంది.? వాడు డ్రైవింగ్ నేర్చుకునే రోజుల్లో జరిగిన విపరీత పరిణామాలు కేవలం ఆదిపర్వం మాత్రమే. అసలు వాడు కారుకి ముందూ వెనకాలా కనీసం డజన్ టైర్లు బంపర్ గార్డ్స్ లాగా కట్టాలి సుమా! అని అనిల్గాడు జోకులు వేస్తే, బోడబ్బాయికి పౌరుషం వచ్చి ఎలాగో అరేంజి చేసి హ్యూస్టన్ కి వందమైళ్ళలో చిన్న పల్లెటూరికి పోయి డ్రైవింగ్ లైసెన్సు సంపాదించాడు. హ్యూస్టన్లో సొంత డ్రైవింగ్ చేసి మొదటిరోజు డౌన్ టౌన్ నుండి స్మిత్ స్ట్రీట్ మీద ! వస్తూ తెలియకుండా సౌత్ వెస్ట్ ఫ్రీవే ఎక్కేశాడు. (మీకు తెలుసో తెలీదో స్మిత్ స్ట్రీట్ తిన్నగా ఫ్రీవేలో కలిసిపోతుంది, మరోదారి లేదు.) కొంచెం కూడా కంగారు పడకుండా బోడబ్బాయి కారుని? అవలీలగా నాలుగు లేన్సులోనూ నకులుడు వానచినుకుల మధ్య తడవకుండా గుర్రాన్ని నడిపించినట్టు తన భూతాన్ని నడిపేశాడు..? అస్తమానూ అలా కుదురుతుందో లేదో, పోనీ ఇండియానుంచి అప్పలస్వామిని కొన్నాళ్ళు అమెరికా తెచ్చుకుందామా అనుకున్నాడు. కానీ వాడికి వీసా ఇవ్వరని చెప్పగానే ఆ ప్రయత్నం విరమించుకున్నాడు. అప్పలస్వామి బోడబ్బాయి తండ్రి తాలూకు సవారి బండికి ముందు మైసూరు ఎడ్లకి దారి కోసం పరిగెత్తే పాలికాపు. ఆ రోజుల్లోనే నేను హ్యూస్టన్ నుంచి ఆస్టిన్ కు మూవయ్యాను.

ఆ తర్వాత బోడబ్బాయి వాహనయోగం మరో మలుపు తిరిగింది. కారు మంచి కండిషన్ లో వుంచడానికి సొంత? ప్రయత్నం మొదలెట్టాడు. నాందీ ప్రస్తావనగా తన కారు తాలూకు : ఖిబిదీతిబిజి ఒకటి అరపై డాలర్లు పెట్టి కొన్నాడు. వారం రోజులు తను చేసే డిష్ వాషింగ్ ఉద్యోగం మానేసి ఆ రెండు వందల డెబ్బై పేజీలను తీవ్రంగా చదివేసి కాలరెత్తుకుని కారులో ఆయిల్ మార్చబోయాడు. ఎంత అవస్థపడ్డా ఆ పుస్తకంలో రకరకాల, అనవసరమైన చెత్తా, మిగతా మోడల్స్ గురించి కనబడింది కానీ, తన సొంత కారు తాలూకు వివరాలు ఎక్కడ ఉన్నాయో . బోడబ్బాయికి తెలీలేదు. రకరకాలుగా ప్రయత్నాలు చేసేసరికి, కారు దగ్గడం, కక్కడం మొదలైన పిచ్చి చేష్టలు చేయడం : మొదలుపెట్టింది. ఇలా లాభం లేదని కారు తోసుకుంటూ మా ఇంటి దగ్గర కారు రిపేర్ వాడిదగ్గరకు తీసుకెళ్ళాడు. వాళ్లి, వాడి కారుని చూడగానే జాన్ సీనియర్ ఎంతో ఆనందంగా అదేమిటి సార్ ఇన్నాళ్ళు చేశారు మాదగ్గరకు రావడం అని ఎంతో ప్రేమగా ఆహ్వానించాడు. కాస్త టెస్టింగ్ చేసి జాన్ జూనియర్ (కొడుకు) బోడబ్బాయితో, సార్ ఈ కన్నంలో నీళ్ళు కాదు సార్ ఆయిల్ పొయ్యాలి అని చెప్పబోతుంటే, జాన్ సీనియర్ (తండ్రి) వాడి నోరు మూసేసి పక్కకు తీసుకువెళ్ళి, వ్యాపార రహస్యాలు కొన్ని బోధించాడు. అప్పటినుంచి జాన్ జూనియర్, జాన్ సీనియర్ల వ్యాపారం మూడింతలుగా ఎదిగింది బోడబ్బాయి వలన. బోడబ్బాయి కారు వాడికి ఇవ్వడం, వాడు అసలు చెయ్యవలసిన రిపేరు కొంచెం చేసి, మరో రెండు మూడు పార్టులు బైట పారేసి, బోడబ్బాయి మళ్ళీ తన దగ్గరికి వారం తిరక్కుండా వచ్చే ఏర్పాటుచేసి దినదినాభివృద్ధి చెంది, కొన్నాళ్ళకి "విల్లా బోడీ" అని సొంత ఇల్లు కొనుక్కున్నారు జాన్గాళ్ళు. ఒక్క కారుతో బాధ భరించలేక వాహనయోగాన్ని నిరాఘాటంగా అనుభవించ దల్చుకుని బోడబ్బాయి రెండో భూతాన్ని కొన్నాడు. ఆ విధంగా జాన్ గరాజ్లో పెళ్ళిళ్ళలో బంతులాటగా ఆ కార్లని ఇంటి నుంచి గరాజ్ కి, అక్కడినుంచి ఇక్కడికి మారుస్తూ తన వాహనయోగాన్ని అనుభవించసాగాడు బోడబ్బాయి.

ఒకరోజు నేను హ్యూస్టన్ ఉప్పులూ, పప్పులూ కొనుక్కోవడానికి వచ్చి ఎలా ఉన్నావు గురూ అని పలకరించాను బోడబ్బాయిని. ఆ సాయంత్రం శివరాంగాడు భోజనానికి పిలిస్తే వీళ్లి పరిచయం చేసినట్టు వుంటుందని బోడబ్బాయిని కూడా తీసుకెళ్ళాను. మాటల సందర్భంలో వాడి కార్ల బాధ విని శివరాంగాడు మీకెందుకు సార్ బోడబ్బాయిగారూ, ఇక్కడ మిషన్

బెండ్ ఏరియాలో నాకు బాగా తెలిసిన మెకానిక్ ఉన్నాడు. మనవాడే, రేప్పొద్దున్న మీరు కార్లు వాడి దగ్గరకు తీసుకెళ్ళండి. He will do a Fantastic job అని ఆ మెకానిక్ ని పొగిడి అవతల పారేశాడు.

పోనీ చూద్దాం అని నేనూ, బోడబ్బాయి మర్నాడు పొద్దున్న మిషన్ బెండ్లో గరాజ్ కి వెళ్ళాం. నేను కారు పార్క్ చేస్తుండగా, బోడబ్బాయి లోపలికి వెళ్ళాడు. వెంటనే పెద్ద అరుపు. లోపలికి వెళ్ళి చూస్తే మెకానిక్ మూర్ఛ రోగిలా కౌంటర్ మీద పడిపోయి వున్నాడు. ఏమయిందిరా అని అడుగుతూ నేను ఎదురుగుండా గరాజ్ పేరు చూసి గతుక్కుమన్నాను. ఇతన్ని ఎక్కడో చూసినట్టుంది గురూ అంటున్న బోడబ్బాయికి ఎదురుగుండా బోర్డు చూపించాను. సాంబూస్ కంప్లీట్ కార్ కేర్ అన్న బోర్డు వాడికేసి భయం భయంగా చూస్తోంది. సాంబూగాడు అమెరికా అందులో హ్యూస్టన్ ఎప్పుడు వచ్చాడో నాకు తెలీదు.

❖❖❖❖❖



## An article on 2019 Vanitha Mandali Event







Sydney Telugu Association's Vanitha Mandali Fund Raising Event –Australia's Biggest Morning Tea (A NSW Cancer Council Initiative) –

As every year, this year also Vanitha Mandali, a sub-committee of Sydney Telugu Association (STA) organized the Australia's Biggest Morning Tea on Saturday 1st June 2019 (from 4 pm to 9pm), at Don Moore Community Centre, North Rock's Park, 2 Farnell Avenue, Carlingford NSW 2118. The theme of the event was 'Hawaiian Summer in Winter', so men, women and children dressed up in Hawaiian prints and colors while the hall decorations, fruit punch and sale of Hawaiian items like garlands, goggles etc. added and enhanced the spirit of the theme. In spite of a few parallel major events organized by other Telugu Organizations in Sydney on the same evening, we are proud to have a strong attendance of about 150

people who brought brightness to our event with colorful outfits matching the theme and creating a summer/beach ambience in the hall.

The evening started with lamp lighting by the Vanitha Mandali sub-committee members (Smt Shoba Vennelakanti, Smt Vani Motamarri, Smt Sasikala Raghavulu, Smt Lakshmi Theertham, Smt Susheeela Ayalasomayajulu, Smt Sangita Sagi, Smt Neeraja Namburi and Smt Jyothi Voleti. Smt Malathi Pola and Smt Bhanu Varanasi could not attend the event due to personal reasons) followed by Ganesha prayer by Smt Lakshmi Narendra. Smt Vanaja Khandavalli and Smt Madhavi Mudunuri did a wonderful job as MCs for the evening. Children, women and men demonstrated their hidden talent by showcasing their creativity and enthusiasm in their music and dance performances, food preparation, managing the stalls and selling food and other items. Cultural programs included Kuchipudi dances (performed by students of Mayura Dance Academy under the tutelage of Sri Venkata Ramana Karanam), Saxaphone (by Smt Sindhu Bhairavi who is a new immigrant from one of the South Indian States and was performing on the stage for the first time in Sydney), Bollywood dances (performed by our regular teenage girl supporters coordinated by Kum. Keerthana Peddibhotla), Zumba (performed by our enthusiastic ladies, coordinated by Smt Deepa Kiran), Salsa, the Grand Finale organized by Raymund Gerard where audience joined enthusiastically and participated in big numbers (coordinated by Smt Neeraja Namburi), light music by Sri Murthy Voleti, Sri Ravi Srinivasan and Kum. Yashaswini Dannala.

There were three medical expert guest speakers who spoke on Cancer related illnesses and the work they are doing in their field of specialization. Dr. Usha Salagame spoke on the research she is doing on women's health, Dr Sanjay Adusumilli spoke about diet, abdominal and colorectal related cancers while Dr Ravi Cherukuri spoke on Neuro surgical and brain related tumors and cancers. All the three speakers did a commendable job and delivered a wonderful presentation on different health topics and in particular some of the aspects and areas of their specializations, giving the audience a good insight into the spoken fields.

There were quite a few food and other stalls which were professionally and efficiently managed by our children, women and men which consisted of Hawaiian Sale items (managed by Chy Chetna Sagi, Chy Anisha and Chy Shreya Srinivasan), Scrunchies (Chy Jeevika Kiran), Nail Art (stand managed by Chy Lasya Kantamaneni), Face Painting (stand managed by Chy Pranavi Parasu), Photo Booth (station managed by Smt Neeraja Namburi, Sri Sridhar Immadi, Sri Ramasastrulu Namburi, Chy Alekhya and Chy Ankit Immadi), Photo Printing (coordinated by Sri Krishna Moorthy Toopran), Plant Sale (stand managed by Smt Susheela Ayalasomayajulu), Fruit punch (organized by Smt Sangita Sagi), Mirchi Bajji/Masala Tea and Sweets (stand managed by Smt Lakshmi Danturthy and Smt Jaya Devathi), Homemade Pickles and

Powders (stand managed by Smt Jyothi Voleti), Food co-ordination (Smt Malathi Pola, Smt Bhanu Varanasi and Smt Shoba Vennelakanti), Food organization (managed by Smt Sasikala Raghavulu), Active food sale(Smt Padma Uppuluri), Front desk (managed by Smt Susheela Ayalasomayajulu), Event Flyer co-ordination (Smt Susheela Ayalasomayajulu), Raffle, Door prizes, Stalls co-ordination (Smt Vani Motamarri, Smt Susheela Ayalasomayajulu, Smt Jyothi Voleti), Cultural and Stage management (Smt Shoba Vennelakanti, Smt Sangita Sagi and Smt Lakshmi Theertham), Stage Decorations by Ethnik Déco & Hire (coordinated by Smt Aravinda Patil and Smt Sireesha Koduri), Ganesha Idol and Lamp Lighting set up (Smt Jyothi Voleti and Smt Sangita Sagi), Radio Announcements by Smt Punyavathi Paturi (coordinated by Sri Saradhi Motamarri), Web updates and email blast (coordinated by Smt Aparna Susarla), VM event article in Vahini (coordinated by Smt Vijaya Gollapudi), Music System (operated by Sri Madhu Byreddy), Laptop/slide show operation (coordinated by Sri Hari Kolluri), Hall booking and EC support (coordinated by Sri Satish Varadaraju), Photography (Sri Gopi Krishna Raghavulu), Video filming (Sri Madhu Vennalaganti), Banking and transferring the funds (coordinated by Sri Murthy Voleti). There were two external stalls i.e. Mehndi and Saree/Jewellery stall which added more color to the evening. There were Onstage auctions like Sony Camera and Sound system sponsored by Sony Australia and Saree/Jewellery auctions donated by Luxmi Sarees and Tansi Collections, best dressed as well as Raffle and door prizes which added to the evening's spirit as well as added to the bank collections. All the ladies came forward enthusiastically, cooked and served home made delicious food. Besides, we also catered couple of dishes from Smt Kavitha Jeevan and Paradise Biryani. The team made sure there was sumptuous food (Starters, Masala Tea and delicious dinner) available for everyone throughout the program.

Some of the event's expenses were paid from the evening's collections while some of them were paid by STA. Vanitha Mandali has been hosting the Australia's Biggest Morning Tea for the last 5 years or so and so far raised around $28, 000 dollars towards the great cause. Year on year the event has been picking up great momentum and more and more of our members are coming forward and have been enthusiastically volunteering and extending their help and support by participating in various cultural, hospitality and admin activities. Importantly, the event has been raising generous funds for the Cancer Council and this would not have been possible without the generous help and support from our volunteers, sponsors, donors and not but least from the participants and guests. This year, the event and online collections were $8,061.95 and the VM group donated $7,655/- from this event which was passed on to the NSW Cancer Council on behalf of the STA. We have included the volunteers and donors list in this article and we would like to sincerely thank each and every contributor to this wonderful event/cause !

Prepared by Shoba Vennelakanti, Co-Ordinator STA Vanitha Mandali




| Volunteers List | | | |
|---|---|---|---|
| **Name** | **Details** | | |
| **Youth** | Volunteer | Participant | Guest Speaker/Participant |
| Lasya Kantamneni | ✓ | ✓ | |
| Keerthana Peddibhotla | ✓ | ✓ | |
| Pranavi Parasu | ✓ | ✓ | |
| Samhita Juluru | ✓ | ✓ | |
| Alekhya Immadi | ✓ | ✓ | |
| Disha Janagama | ✓ | ✓ | |
| Yasaswini Dannala | | ✓ | |
| Ankit Immadi | ✓ | | |
| Jeevika Bagepally | ✓ | | |
| Chetna Sagi | ✓ | | |
| Anisha Srinivasan | ✓ | | |
| Shreya Srinivasan | ✓ | | |
| Srikar Danthurty | ✓ | | |
| Sujan Konduru Raju | ✓ | | |
| Saakshi Maneyalil | | ✓ | |
| Harshitha Kanuru | | ✓ | |
| Smruti Mandadi | | ✓ | |

| Women | Volunteer | Participant | Guest Speaker/Participant |
|---|---|---|---|
| Anuradha Pillalamarri | ✓ | | |
| Aparna Peddibhotla | ✓ | | |
| Bhanu Malapaka | ✓ | | |
| Swaraj Byreddy | ✓ | | |
| Lakshmi Rayaprolu | ✓ | | |
| Lakshmi Danthurty | ✓ | | |
| Jaya Vutukuri | ✓ | | |
| Jyothi Voleti | ✓ | | |
| Lakshmi Rachakonda | ✓ | | |
| Lakshmi Theertham | ✓ | ✓ | |
| Latha Paramatmuni | ✓ | | |
| Suseela Ayalasomayajula | ✓ | | |
| Vani Motamarri | ✓ | | |
| Bhanu Varanasi | ✓ | | |
| Padma uppuluri | ✓ | | |
| Malathi Pola | ✓ | | |
| Nalini Kanumury | | ✓ | |
| Dr Mydhili Immadi | ✓ | | ✓ |
| Neeraja Namburi | ✓ | | |
| Deepa Kiran | | ✓ | |
| Prasuna Khambhammettu | ✓ | | |
| Priya Juluru | ✓ | | |
| Lakshmi Narendra | ✓ | ✓ | |
| Sangita Sagi | ✓ | | |
| Sasi Raghavulu | ✓ | | |
| Shailaja Divakarla | ✓ | | |
| Shoba Vennelakanti | ✓ | | |
| Sridevi Somanchi | ✓ | | |
| Sujatha Prabhala | ✓ | | |
| Uma Abbineni | ✓ | | |
| Madhavi Mudunuri | ✓ | | |
| Vanaja Khandavalli | ✓ | | |
| Vidya Kiran | ✓ | | |
| Vijaya Gollapudi (Vahini Editor) | ✓ | | |
| Vijaya Chavali | ✓ | | |
| Vijaya Vadali | | ✓ | |
| Ananthi Chrukuri | ✓ | | |
| Sridevi Meka | ✓ | | |
| Prasanna Vedantam | ✓ | | |
| Manjusha Indukuri | ✓ | | |
| Sindhu Bhairavi | | ✓ | |
| Dr Usha Salagame | | | ✓ |
| Vani Varadaraju | ✓ | | |
| Kavitha (Caterer) | ✓ | | |
| Lakshmi Pudipeddi | ✓ | | |
| Aparna Susarla(Webmaster) | ✓ | | |
| Aravinda Patil(decorator) | ✓ | | |
| Sireesha Koduri(decorator) | ✓ | | |
| Punyavathi Paturi (Radio Announcements) | ✓ | | |

| Men | Volunteer | Participant | Guest Speaker/Participant |
|---|---|---|---|
| Murthy Voleti | ✓ | ✓ | |
| Bhukta Somayajula | ✓ | | |
| Sai Gollapudi | ✓ | | |
| Saradhi Motamarri (Radio co-ordination) | ✓ | | |
| Madhu Byreddy | ✓ | | |
| Gopi Raghavulu | ✓ | | |
| Madhu Vennalaganti | ✓ | | |
| Ravi Danthurty | ✓ | | |
| Bhaskaran Malapaka | ✓ | | |
| Satish Varadaraju | ✓ | | |
| Hari Kolluri | ✓ | | |
| Sunil Theertham | ✓ | | |
| Murali Sagi | ✓ | | |
| Satya Vedantam | ✓ | | |
| Krishna Mohan Pillalamarri | ✓ | | |
| Sudheer Raju | ✓ | | |
| Dr Ravi Cherukuri | | | ✓ |
| Dr Sanjay Adusumilli | | | ✓ |
| Raymund Gerard | | | ✓ |
| Ravi Sreenivasan | | ✓ | |
| Dr Sundaram Rachakonda | | | ✓ |
| Shreedhar Immadi | ✓ | | ✓ |
| Ramasastrulu Namburi | ✓ | | |

| | | | |
|---|---|---|---|
| Venkata Ramana | | | ✓ |
| Krishna Moorthy Toopran (Photo Printing) | ✓ | | |
| Paradise Biryani | ✓ | | |
| Don Moore Community Centre | ✓ | | |

While it is our intention to include everyone's names, Vanitha Mandali would like to sincerely apologise if we missed mentioning anyone's name(s) from this list.

Vanitha Mandali contact details as follows:

Vanithasydneytelugu.org or email: vanitha@sydneytelugu.org or

Contact Smt Shoba Vennelakanti on 0409-420097

❖❖❖❖❖


SMG Stone
SMG Stone pty ltd.
Web: http://www.smgstone.com.au
Phone : +61 2 9708 5566
Mobile : +61 418 696 672
Email: info@smgstone.com.au
STONE WITH LIFE
FOR STYLE AND ELEGANCE
FOR INDOORS AND OUTDOORS
Welcome to SMG Stone Pty Ltd . SMG Stone, based in Sydney, is committed to bring the nature to your homes from around the world. Established in 1992, SMG gained expertise in selecting, procuring and supplying natural stone from around the world. SMG has a huge selection of surfacing options for paving, building facades, lobbies, vanities, staircases and landscaping features. We are direct importers and wholesale distributors of quality natural stones such as granite, marble, slate, sandstones, cobble and the engineered stones in slab form for use in the manufacture of kitchen and vanity bench tops as well as other building uses.
Based in Sydney Australia with warehouses in Sydney and Melbourne, we are one of the reputed suppliers of an exclusive range of world class marble stone, granite and other natural stones. We import natural stone from around the world.
At SMG Stone Pty Ltd (SMG) we have the finest and largest product range. Our Sydney warehouse contain over 50,000sqm of natural stone. We have streamlined the supply chain for your convenience. We aim to achieve 100% client satisfaction by delivering a beautiful product with the highest quality and most importantly, with the right price. As project suppliers, we are able to procure natural stone according to your own specifications.
Specialized in the supply of natural stone products for hospitality, multi-family residential dwellings and institutional projects.
BRING NATURE TO HOMES
Designed by: DSLRCREW

# తెలుగు బడి

# TeluguBadi

## తెలుగు బడికి ఆహ్వానం

## Welcome to Telugu Language School.

| We provide: | |
|---|---|
| ➢ Caring teachers<br>➢ Personal attention | ➢ Attractive learning activities<br>➢ Outcomes based teaching |

**A great opportunity for your child to learn Telugu.**

**Enrol in your nearest school today for 2019 starting on Sun, 3-Feb-2019.**

| Our Schools: | | |
|---|---|---|
| | Strathfield South PS | Eastwood PS |
| | Hambledon PS (Quakers Hill) | Hornsby South PS |
| | Darcy Rd PS (Wentworthville) | Holsworthy PS |

**When:** Every Sunday from 10 am to 12 noon (during school terms)

For details, Visit: www.sydneytelugu.org
Call: 0402 169 963
Email: school@sydneytelugu.org




తెలుగు అసోసియేషన్ సిడ్నీ





# Kameswari



| | | |
|---|---|---|
| Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are end times and Varjyam is start and end times in Australian Eastern Standard Time. | **JULY 2019**<br>శ్రీ వికారి సంవత్సర<br>జ్యేష్ఠ బ త్రయోదశి to ఆషాఢ బ చతుర్దశి | Su – Suddha Ba – Bahula/Krishna<br>Va – Varjyam R – Raahu Kaalam<br>Full – Thidhi or Nakshtra spread over midnight to midnight (24 hrs).<br>Times applicable in NSW ACT VIC. |

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>R - 16:30 to 18:30 | **School Holidays**<br>**NSW** 06 Apr to 21 Jul<br>**VIC** 01 Apr to 17 Apr | **7**<br>శు పంచమి 14:45<br>మఖ 2:41<br>వ 10:02 to 11:30 | **14**<br>శు ద్వాదశి 4:49<br>జ్యేష్ఠ 21:51<br>వ 2:44 to 4:23 | **21**<br>బ చవితి 16:01<br>శతభిషం 11:51 వ<br>19:04 to 20:52 | **28**<br>బ దశమి0:10<br>బ ఏకాదశి 23:15<br>రోహిణి 23:49<br>వ 15:51 to 17:27 |
| **MON**<br>R - 7:30 to 9:30 | **1** జ్యేష్ఠం<br>బ త్రయోదశి 9:24<br>రోహిణి 13:58<br>వ 6:08 to 7:42<br>వ 19:17 to 20:48 | **8**<br>శు షష్ఠి 12:04<br>పుబ్బ 0:43<br>ఉత్తర 23:00<br>వ 7:24 to 8:53 | **15**<br>శు త్రయోదశి 5:18<br>మూల 23:21<br>వ 21:39 to 23:21 | **22**<br>బ పంచమి 18:26<br>పూర్వాభద్ర 14:55<br>వర్జ్యం లేదు | **29**<br>బ ద్వాదశి 21:33<br>మృగశిర 22:51<br>వ 5:11 to 6:43 |
| **TUE**<br>R - 15:00 to 16:30 | **2** ●<br>బ చతుర్దశి 7:33<br>మృగశిర 12:45<br>వ 20:34 to 22:03 | **9**<br>శు సప్తమి 9:48<br>హస్త 21:46<br>వ 6:58 to8:29 | **16** ●<br>శు చతుర్దశి 6:18<br>ఆరుద్ర 21:13<br>వ 6:40 to 8:10 | **23**<br>బ షష్ఠి 20:40<br>ఉత్తరాభద్ర 17:40<br>వ 1:37 to 3:24 | **30**<br>బ త్రయోదశి 19:15<br>ఆరుద్ర 21:13<br>వ 6:40 to 8:10 |
| **WED**<br>R - 12:00 to 13:30 | **3** ఆషాఢం<br>బ అమావాస్య 5:15<br>ఆరుద్ర 11:05<br>వ 22:08 to 23:36 | **10**<br>శు అష్టమి7:54<br>చిత్ర 20:50<br>వ 5:27 to 6:59 | **17**<br>శు పూర్ణిమ 7:33<br>పూర్వాషాఢ 1:11<br>వ 9:55 to 11:40 | **24**<br>బ సప్తమి 22:26<br>రేవతి 20:06<br>వ 6:53 to 8:39 | **31**<br>బ చతుర్దశి 16:21<br>పునర్వసు 19:12<br>వ 8:13 to 9:41 |
| **THU**<br>R - 13:30 to 15:00 | **4**<br>శు పాడ్యమి 2:30<br>శు విదియ 23:38<br>పునర్వసు 9:11<br>వ 16:27 to 17:55 | **11**<br>శు నవమి 6:30<br>స్వాతి 20:21<br>వ 2:19 to 3:53 | **18**<br>బ పాడ్యమి 9:14<br>ఉత్తరాషాఢ 3:24<br>వ 7:51 to 9:38 | **25**<br>బ అష్టమి 23:42<br>అశ్వని22:08<br>వ 17:48 to 19:32 | **Sydney**<br>**Sun Rise Set**<br>1 7:01 16:56<br>8 7:01 16:59<br>15 6:58 17:03<br>22 6:55 17:07<br>29 6:50 17:12 |
| **FRI**<br>R - 10:30 to 12:00 | **5**<br>శు తదియ 20:35<br>పుష్యమి 7:00<br>వ 18:36 to 20:03 | **12**<br>శు దశమి 5:25<br>విశాఖ 20:27<br>వ 1:59 to 3:35 | **19**<br>బ విదియ 11:22<br>శ్రవణం 6:05<br>వ 10:34 to 12:21 | **26**<br>బ నవమి పూర్తి<br>భరణి 23:24<br>వ 8:15 to 9:56 | **Melbourne**<br>**Sun Rise Set**<br>1 7:37 17:10<br>8 7:36 17:14<br>15 7:33 17:18<br>22 7:29 17:24<br>29 7:24 17:29 |
| **SAT**<br>R - 09:00 to 10:30 | **6**<br>శు చవితి 17:33<br>ఆశ్లేష 4:45<br>వ 15:43 to 17:11 | **13**<br>శు ఏకాదశి 4:54<br>అనూరాధ 20:55<br>వ 0:32 to 2:10 | **20**<br>బ తదియ 13:42<br>ధనిష్ఠ 8:54<br>వ 16:59 to 18:47 | **27**<br>బ నవమి 0:21<br>కృత్తిక 23:56<br>వ 11:40 to 13:18 | పండుగలు/శలవలు<br>17– చంద్ర గ్రహణం<br>*Start 6:01 am*<br>16 – గురు పూర్ణిమ |

Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)

ARA VAULTS

SAFE DEPOSIT BOXES

SECURE YOUR VALUABLES

BULLION JEWELLERY DOCUMENTS DATA CURRENCY

WESTERN SYDNEY'S

MOST SECURE SAFE DEPOSIT BOXES

OWNED & OPERATED BY INDUSTRY EXPERTS

Our private, state-of-the-art vault is equipped with multiple layers of advanced electronic security, providing our members with both world-class security and peace of mind. Visit ARA Vaults today to learn how we can provide the most secure storage for your valuables.



PH: 02 8326 7907

aravaults.com.au


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE
Initial
Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

WESTMEAD
DOCTORS



**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

**GENERAL PRACTICE**

Telugu and Hindi speaking
Female GPs
Male GPs

**ALLIED HEALTH**

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

**SPECIALISTS**

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

**ONSITE PATHOLOGY**

# BRAND NEW MELBOURNE CBD & SOUTHBANK APARTMENTS

**1, 2 & 3 beds from $489,000* (Off-the-plan)**




Walk to Melbourne city centre, Arts Precinct, shopping, cafes, restaurants, parks, transport & more.

Easy Access to RMIT & Melbourne University.

Exclusive resident facilities: Indoor pool, gym, terrace courtyard, BBQ, concierge & more.

✔ **Low Owners Corporation Fees (Strata Fees)**

BUY DIRECT *from* AUSTRALIAN OWNED DEVELOPER

**INSPECT IN SYDNEY OFFICE BY APPOINTMENT:**

**299 Elizabeth Street, Sydney**

**1800 44 55 20**

Multilingual staff available, many Indian languages spoken

**centralequity.com.au**

CENTRAL EQUITY 30TH YEAR CELEBRATION

AWARD WINNING MELBOURNE DEVELOPER

*OVER 75 PROJECTS DELIVERED AS PROMISED*

*Price as at 28/6/2018 until sold.